లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్
డబ్బులు ఎవరికీ ఊరికే రావు!
కడప • వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయనగరం • గాజువాక
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తుని
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

లలితా జ్యువెల్లరి
మార్ట్ లిమిటెడ్
డబ్బులు ఎవరికీ ఊరికే రావు!
కడప • వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయనగరం • గాజువాక
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ • తిరుపతి • అనంతపురం
గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు • నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి
సూళ్లూరుపేట • గూడూరు • నెల్లూరు • కర్నూలు • అమలాపురం • తుని
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి |
చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-2-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 364 పేజీలు: 12 వెల: 6.50




నానాటికి బంగారం, వజ్రం, వెండి ధరలు పెరుగుతున్న ఈ తరుణంలో..
మీ సంతోషాన్ని దృష్టిలో ఉంచుకొని నా వంతుగా చేస్తున్న సహాయం ఇది.

అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా
తగ్గింపు 1%

అన్ని వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ.5000 తగ్గింపు
1 Carat = 200 Milligrams

వెండి వస్తువులకు ప్రత్యేక తగ్గింపు.

త్వరపడండి, పరిమితకాల ఆఫర్ !





ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యువెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
బంగారం • వజ్రం • వెండి
ఆంధ్రప్రదేశ్ • తెలంగాణ • తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక
లక్షలాది డిజైన్లు! | Customer Care: 90 99 999 916 | BIS 916 హాల్‌మార్క్
www.lalithaajewellery.com


మీ లలితా జ్యూవెల్లరిలో.. మార్కెట్ లోనే అధిక ఆదాయం అందించే
2 నగల కొనుగోలు పథకాలు
FREE & FLEXI
11 నెలల
'నగలు కొనుగోలు పథకం'!
బంగారం ధర
పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం
100%
తరుగు లేదు
అన్ని బంగారు నగలు, అన్‌కట్ వజ్రాభరణాలు
మరియు వెండి వస్తువులకు వర్తిస్తుంది.
బంగారం ధర పెరిగినా మీకే లాభం,
తగ్గినా మీకే లాభం
వజ్రాభరణాలకు ప్రత్యేక ఆఫర్ కలదు!
చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000
రూ.10000 / రూ.15000 / రూ.20000 / రూ.25000
Lalithaa EXCHANGE UTSAV
అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్
ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి,
కొత్త నగలు తీసుకోవచ్చు!
100%
తరుగు లేదు
5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి,
తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.
11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ,
తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్,
ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
పాత నగలతో మాత్రమే కాదు,
నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!
అన్ని బంగారు నగలపై
మార్కెట్ కంటే మా తక్కువ తరుగులో ఇంకా 1% తగ్గింపు
వజ్రాభరణాలు
క్యారెట్‌కు రూ.5000 తగ్గింపు
1 Carat = 200 Milligrams
ఇతర షోరూం మాదిరిగా తరుగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | కలర్ & క్లారిటి | ఎక్స్ఛేంజ్ పాలసి
వెండి వస్తువులకు
ప్రత్యేక తగ్గింపు.
Lalithaa®
www.lalithaajewellery.com
లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్
Customer Care
90 99 999 916
BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!
విజయవాడ: పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133. వైజాగ్: ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. గోపాలపట్నం: బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550.
విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 0892-256123. అనకాపల్లి: ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79. గాజువాక: మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 0891-2534789 / 0891-2553456.
శ్రీకాకుళం: గొల్లవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799. కాకినాడ: బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
అమలాపురం: ఏజీ రోడ్, సినిమా రోడ్. ఫోన్: 08856-297304. రాజమహేంద్రవరం: కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123.
ఒంగోలు: కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224404 / 05 /06. నరసారావుపేట: రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123. అనంతపురం: సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
కర్నూలు: మేడం కాంపౌండ్, పార్కు రోడ్, జెడ్.పి. మెయిన్ రోడ్. ఫోన్: 08518-224474. కడప: కడప కేఫ్, కోటిరెడ్డి సర్కిల్, రైల్వే స్టేషన్ రోడ్. ఫోన్: 08562-240035 / 25. సూళ్లూరుపేట: జీఎన్‌టీ రోడ్. ఫోన్: 0862-3243244.
గూడూరు: హాస్పిటల్ రోడ్. ఫోన్: 0862-4229 599 / 699. నెల్లూరు: మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 0861-2314233. చిత్తూరు: చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 08572-227799, 233799.
తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888. తుని: మార్కెట్ మెయిన్‌రోడ్, వార్డు నెం.9 ఫోన్: 89259 90415 / 16.
హైదరాబాద్ (సోమాజిగూడ | దిల్‌సుఖ్‌నగర్ | కూకట్‌పల్లి | చందానగర్ | సుచిత్రా సర్కిల్) • నిజామాబాద్ • వరంగల్ • మిర్యాలగూడ • ఖమ్మం
తమిళనాడు • పుదుచ్చేరి • కర్ణాటక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-2-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 364 పేజీలు: 12 వెల: 6.50

## డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ

సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

11



## 6.8% ఆర్థిక వృద్ధి అంచనా

### లోక్‌సభలో ఆర్థిక సర్వే సమర్పించిన మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత్ ఆర్థికవృద్ధి 6.3శాతంనుంచి 6.8శాతంగా ఉంటుందని, ద్రవ్యోల్బణం స్థిరంగానే నియంత్రణలో ఉంటుందని ఆర్థికసర్వేలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రధాన ఆర్థికసలహాదారు అనంత నాగేశ్వరన్ ఆధ్వర్యంలోరూపొందించిన కొత్తసంవత్సర ఆర్థికసర్వే నివేదికను మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దేశీయంగా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని, నిరుద్యోగిత రేటు తగ్గుతోందని, ద్రవ్యోల్బణం స్థిరంగా ఉంటూనే మరికొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టాలని >>11



## ప్రపంచంలో 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతున్న భారత్ : రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జనవరి 31:** ఎన్డీయే ప్రభుత్వం గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడురెట్లు వేగంగా పనిచేస్తోందని త్వరలో ప్రపంచంలోమూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనున్నదని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ ఇన్నొవేషన్ పవర్‌హౌస్‌గా భారత్ మారిపోతోందని రాష్ట్రపతి అన్నారు. వక్ఫ్ చట్టాలకు సవరణలు, ఒకే దేశం ఒకే ఎన్నిక వంటి అంశాలపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించిందని అన్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. సంస్కరణలు, పనితీరు, పరివర్తనం అన్న మూడు అంశాల ఆధారంగా మరింత పురోగతివైపు భారత్ పయనిస్తోందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ కొత్తపాలన నమూనాకు పర్యాయపదంగా మారాయని ఆమె అన్నారు. జి20, బ్రిక్స్ >>11

## రిజిస్ట్రేషన్ విలువలు నేటి నుంచి పెంపు

### రాష్ట్రమంతా కిటకిటలాడిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు


**విజయవాడ, జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కొత్త మార్కెట్ విలువలు శనివారం నుంచి అమల్లోకి రాబోతున్నాయి. సీఆర్డీ పరిధిలో మినహాయించి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద రద్దీ వాతావరణం ఉంది. రిజిస్ట్రేషన్లు అధికంగా ఉండటంతో సర్వర్‌పై ఒత్తిడి పెరిగింది. దీనివల్ల రిజిస్ట్రేషన్ల నిర్వహణకు అధిక సమయం పట్టింది. చలానాల చెల్లింపులకూ నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో క్రయ, విక్రయదారులు అవస్థలు పడ్డారు. సాయంత్రం నుంచి క్రమంగా సర్వర్‌పై ఒత్తిడి తగ్గడంతో రిజిస్ట్రేషన్లు ఊపందుకున్నాయి. కొన్ని కార్యాలయాల్లో రాత్రి పొద్దుపోయే వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగాయి. నివాస భవనాల విభాగంలో అపార్టుమెంట్ ప్లాట్‌కు రూ.1490, రూ.1270, రూ.900 చొప్పున ఖరారు చేశారు. ఇదేవిధంగా మూడో అంతస్తు ఆపైన వాటికి అదనంగా రూ.30, రూ.25, రూ.20గా నిర్ణయించారు. వాణిజ్యభవనాల విభాగంలో గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.1800, రూ.1540, రూ.1060 చొప్పున నిర్ణయించారు. మొదటి అంతస్తుకు రూ.1700, రూ.1480, రూ.1010, రెండో అంతస్తు, ఆ పైన ప్రతి ఫ్లోర్‌కు రూ.1590, రూ.1380, రూ.950 చొప్పున చెల్లించాలి. సినిమా హాళ్ల కర్మాగారాలకు చదరపు అడుగుకు రూ.950, రూ.880, రూ.690 చొప్పున ఖరారు చేశారు. పెంకుటిల్లు రేకులషెడ్లు, ఇతర వాటికి రూ.740, రూ.590,రూ.420 చవిటి మిద్దెలకు రూ.420, రూ.320, రూ.240 చొప్పున ఖరారు చేశారు. వీటితోపాటు మరికొన్ని నిర్మాణాలు విలువలు కూడా పెరిగాయి. భూముల రిజిస్ట్రేషన్ల కోసం ఆయా ప్రాంతాల అభివృద్ధి ప్రతిపాదికన 10% నుంచి 20% వరకు ఇవి పెరిగాయి. కొన్నిచోట్ల పెంపు కాస్త ఎక్కువగానే ఉంది. కొత్త మార్కెట్ విలువల అమలుకు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖను ఆదేశించింది. భూములతోపాటు నిర్మాణాల విలువలపెంపు కూడా ఫిబ్రవరి 1నుంచే అమల్లోకి రానుంది. ఇందుకు సంబంధించిన వివరాలనూ రిజిస్ట్రేషన్లశాఖ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు పంపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న నిర్మాణాల >>11

## గాడిన పడుతున్న రాష్ట్రం

### ప్రతి ఎన్నిక ఫలితం సుస్థిరపాలనపై నమ్మకం కలిగించేలా ఉండాలి

### ఎప్పుడు ఎన్నికలొచ్చినా గెలుపు ప్రణాళికలు పకడ్బందీగా రూపొందించాలి

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే ప్రజలల్లో మనం ఎంత విశ్వసనీయత ఉందో స్పష్టమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సుస్థిర పాలనపై నమ్మకానికి గుర్తుగా ఉంటుందన్నారు. ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా , గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుందన్నారు. అదే నెల 27న ఎన్నికలు, మార్చి 3న ఓట్లు లెక్కింపు జరుగుతాయని తెలిపారు. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలన్నారు.. చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని చెప్పారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచించారు. అతి విశ్వసనీయత వలన మన నుంచి ప్రజలు ఏం కోరుకుంటున్నారో గుర్తించలేమన్నారు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని వెల్లడించారు. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతోపాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఈ ఎన్నికలు ఏక పక్షంగా జరగాలన్నారు. ప్రజల్లో మన పట్ల మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 7నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నామని, ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదని గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని.. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు యువతకు వస్తాయని అన్నారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు. ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలని సూచనలు చేశారు. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమికి యూటీఎఫ్ మినహా >>11

## 'ఆప్'కు ఏడుగురు ఎమ్మెల్యేలు గుడ్‌బై

### తాజా ఎన్నికలకు పార్టీ టిక్కెట్లు రాకపోవడమే కారణం

### 5న ఢిల్లీ పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 31:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీపార్టీకి భారీ షాక్ తగిలింది. ఒకేసారి ఏడుగురు ఎమ్మెల్యేలు శుక్రవారం రాజీనామాచేసారు. అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పార్టీపైనా తమకు నమ్మకం పోయిందని వారంతా తమతమ రాజీనామా లేఖల్లో ప్రకటించారు. పార్టీలో ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యేలు భావనాగౌర్, మదన్ లాల్‌లు కేజ్రీవాల్ పైనా, పార్టీపైనా తమకు నమ్మకం లేదని అన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు వేరువేరుగా లేఖలు పంపించారు. మీపట్ల పార్టీపట్ల విశ్వాసం లేదని అందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నా దయచేసి నా రాజీ నామాను ఆమోదించాలని భావనాగౌర్ తన లేఖలో వివరించారు. ఎమ్మెల్యేలు మెహ్రౌలి నుంచి నరేష్ యాదవ్, త్రిలోక్‌పురి రోహిత్ కుమార్, జనక్‌పురి రాజేష్ >>11

## నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి సిఎం

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి1న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పక్షాన ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరఫున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి శుక్రవారం ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఇక ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు.?ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

## గత ప్రభుత్వ వైఫల్యాలు విస్తృతంగా ప్రజల్లోకి



శుక్రవారం టిడిపి పొలిబ్యూరో సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

### వైఎస్సార్సీ హయాంలో తప్పులు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక ట్రిబ్యునల్

### టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశంలో పలుకీలక నిర్ణయాలు

### లోకేష్‌కు డి.సిఎంపైనా ప్రస్తావన

### 3విడతల్లో అన్నదాత సుఖీభవ చెల్లింపు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, గత ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని ఏపీ చంద్రబాబు అన్నారు. పార్టీని పటిష్టం చేసేందుకు ప్రతి క్రియాశీలక కార్యకర్త ఇచ్చే సలహాను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. వైఎస్సార్సీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్ పునరుద్ధరించేలా చట్టపరమైన అంశాలు పరిశీలించాలని నేతలకు సూచించారు. చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించారు. నాలుగున్నర గంటల పాటు ఈ సమా వేశం జరిగింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని నిర్ణయించారు. తెలుగుదేశం పార్టీ పరంగా అత్యున్నత నిర్ణాయక వేదిక పొలిట్ బ్యూరో ఉంది, ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో పలువురు సీనియర్ నేతలు ఉన్నారు. వారంతా కేబినేట్‌లో మాదిరిగానే పొలిట్ బ్యూరోలో కూడా సీనియర్లు, జూనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వారు ఈ అంశంలో కొంత చర్చ జరగాలన్నారు. అప్పుడే బ్యాలెన్స్ కుదురుతుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆయన సమావేశంలో ప్రస్తావించారు. అందుకే ప్రస్తుతం పొలిట్ బ్యూరోలో రాజకీయంగా క్రియశీలంగా నలుగురైదుగురి స్థానే నూతన ఆలోచన విధానంతో ఉన్నవారికి అవకాశం కల్పించాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేశ్ నూతన ప్రతిపాదనలు చేసారు. పొలిట్‌బ్యూరో సహా ఇతర సంస్థాగత వ్యవస్థలో కీలక బాధ్యతలను మూడు పర్యాయాల పనిచేసిన వారికి >>11

## టీచర్ల బదలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్‌ఫర్ యాక్ట్

### విద్యామంత్రి లోకేష్



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్థిర కార్చచరణ తీసుకుంటుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి నారా లోకేశ్ మీడియాతో ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు. విద్యాశాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం టీచర్ల సమస్యలు వింటున్నారని వివరించారు. ఆ దిశలో చర్యలు తీసుకున్నామన్నారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని తేల్చి చెప్పారు. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80శాతానికిపైగా టీచర్ల నియా >>11

## లిక్కర్ స్కాం నిందితుడు వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగింపు

### ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కీలక నిందితుడు, ఐఆర్ టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. రాష్ట్రంలో ఆయన డిప్యుటేషన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. మద్యంకేసు విచారణ జరుగుతున్నందున ఆయన్ని రాష్ట్రం నుంచి రిలీవ్ చేయకుండా, డిప్యుటేషన్‌పై కొనసాగిస్తున్నారు. మద్యం సీసాలపై ముద్రించే సెక్యూరిటీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా విషయంలో వాసుదేవరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని చెన్నైకి చెందిన సీనియర్ పాత్రికేయుడు వి.శివరామన్ గతేడాది నవంబరు 23వ తేదీన ఫిర్యాదు చేశారు. తద్వారా కుంభత్ హాలోగ్రాఫిక్స్ సంస్థ, హోలిస్టిక్ ఇండియా, అల్పాలేజర్ టెక్ సంస్థలను టెండర్ ప్రక్రియలో పాల్గొనేందుకు నాటి ఏపీఎస్ బీసీఎల్ ఎండీ వాసుదేవరెడ్డి అవకాశమిచ్చారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. వి.శివరామన్ ఫిర్యాదు ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వాసుదేవరెడ్డి ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఐఆర్ టీఎస్ అధికారిగా ఉన్న డి.వాసుదేవరెడ్డిపై జరుగుతున్న విచారణ దృష్ట్యా డిప్యుటేషన్‌పై ఏపీలోకొనసాగించేందుకు అను మతిస్తూ రైల్వేశాఖ ఏపీ ప్రభుత్వానికి >>11

## ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు

### మార్చి 23 నుంచి దేశవ్యాప్త ఉద్యమం: సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డి.రాజా

**విశాఖపట్నం, జనవరి 31, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని దీనికోసం వామపక్ష, లౌకికపార్టీలతో కలిసి పనిచేస్తాయని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా వెల్లడించారు. విశాఖలో గురు, శుక్రవారాల్లో జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాల అనంతరం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రజావ్యతిరేక పాలనపై భగత్ సింగ్ వర్ధంతి మార్చి 23వ తేదీ నుంచి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు దేశవ్యాప్తంగా రాజకీయ ప్రచార ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. దేశంలో ప్రజల మధ్య ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే బిజెపిని అధికారం నుంచి దించాలని అన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలో డిసెంబర్ 24, 25 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తామని, దీనికి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఉన్న కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులను ఆహ్వానిస్తామని తెలిపారు. డిసెంబర్ 25న శతవార్షికోత్సవాల ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. దేశంలో ప్రస్తుతం సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, విదేశీ అప్పు 700 బిలియన్ డాలర్లకు చేరుకుందని, రూపాయి విలువ భారీగా పడిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరిగి యువతలో నిస్పృహ అలుముకుంటోందని, ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని బిజెపి చెపుతున్న వికసిత భారత్ ఎక్కడా కనిపించడం లేదని రాజా విమర్శించారు. రైతు ప్రయోజనాలకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందని, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని తెలిపారు. బిజెపి పాలనలో రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు మంచి ఉందని, దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై >>11

వార్త

ప్రతి కష్టంలోనూ అవకాశాన్ని చూస్తాడు ఆశావాది,
ప్రతి అవకాశంలోనూ కష్టాన్నే చూస్తాడు నిరాశావాది.

-షేక్స్పియర్

# లెక్కలు తేల్చేస్తాయి

నీతి ఆయోగ్ నివేదికల్లో తెలుగు రాష్ట్రాల్లో కాస్తంత వెనుకబడి ఉన్నట్లు ర్యాంకుల్లో తేలిపోయింది. దేశంలోని అన్ని రాష్ట్రాల నివేదికలలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు స్థాయిలో ఉండగా తెలంగాణ కాస్త బెటర్. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఎపి డెబిట్ సస్టైన్‌బిలిటీలో జీరో స్థాయిలోఉంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలోనూ వెనుకబడి ఉన్నట్లు పాలకులు, పాలితుల మధ్య చర్చ నడుస్తోంది. గత పాలన లోటుపాట్లు ఎత్తి చెప్పడంలోనూ ఆర్థిక వెనుకబాటుతనం, ఆర్థిక ఖాతాల నిర్వహణ, అభివృద్ధిలో లోటుపాట్లను దిద్దడానికి నీతిఆయోగ్, కాగ్, ఫిస్కల్ ఇండెక్స్‌లు ఎత్తి చూపుతుంటాయి. తాజాగా నీతి ఆయోగ్ నివేదికలో ఆంధ్రప్రదేశ్ 17వ స్థానానికి, తెలంగాణ 8వ స్థానంలోనూ ఉన్నాయి. 2022-23లో రాష్ట్రంలో ఆర్థిక వనరులు బాగా దెబ్బతిన్నాయని ఈ అంకెలు చెబుతున్నాయి. అసలు మూలధనవ్యయమేదీ కనపడడం లేదు. అంటే విద్య, వైద్యం వంటి సామాజిక అంశాలలోనూ మూలధన వ్యయమేదీ లేదు. ఐతే 2023లో అప్పులు మాత్రం 62 వేల కోట్లు. ఇదే సందర్భంలో స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ నివేదికపై కూడా చర్చ జరుగుతోంది. రాష్ట్రాభివృద్ధి పేరిట 16.5 శాతం రుణాలు పెరగగా 9.8 శాతం ఆదాయం తగ్గింది. వడ్డీ మొత్తాలు 15 శాతం మేరకు పెరిగాయి. ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకురావడం, మూలధనవ్యయం అసలే లేకపోవడం, పన్నుల పెంపు వంటి కారణాల వల్లనే ఆంధ్రప్రదేశ్ అప్పుల సూచికలో కూరుకుపోయిందనే ఆరోపణలున్నాయి. నీతిఆయోగ్ నివేదికలో ఈ అంశాలపై వ్యాఖ్యానాలు రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గత పాలన తప్పిదాలను ప్రత్యేకించి ఏకరువు పెట్టారు. నిజానికి ఈ నివేదికలు తాజా ప్రభుత్వాలకు పాలనా మార్గదర్శకత్వం చేస్తాయి. ఇలాంటి సమీక్షలతో పాలనా క్రమంలో 'చేయదగినవి, చేయకూడనివి, చేయాల్సినవి' దృష్టిలో ఉంచుకునేందుకు సూచికలుగా పని చేస్తాయి. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వ పాలన చేయగా, 2019-2024 వరకు రాష్ట్రంలో వైసిపి పాలనలో ఉంది. మళ్లీ తెలుగుదేశం నేతృత్వంలోని ఎన్డీఎ కూటమి పాలనా పగ్గాలు చేపట్టడంతో ముందుగతిని నిర్దేశించే అవసరమొచ్చింది. తాజాగా గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన 7 శ్వేత పత్రాల్లో ఉన్న అంశాలనే నీతి ఆయోగ్ ధృవీకరించినట్లయింది. దీని నేపథ్యంలోనే భవిష్యత్ ఆలోచనలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై పడింది. దేశవ్యాప్తంగా 18 పెద్ద రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను సైతం నీతిఆయోగ్ నివేదిక విశ్లేషించింది. 2023-23 నాటికి ఉన్న ఆర్థిక పరిస్థితులను క్రోడీకరించి, కొన్ని ఆర్థిక ప్రమాణాలను ఐదు కీలకాంశాల ఆధారంగా ఈ ఆర్థిక సూచి 2025లో ర్యాంకులు కూడా కేటాయించింది. 5 ప్రధాన సూచికలు 9 మైనర్ సబ్ ఇండికేటర్‌లు ఆధారంగా నీతి ఆయోగ్ సర్వే చేసింది. వీటిలో ఉత్పాదక వ్యయం రెవెన్యూ లోటు, వడ్డీ చెల్లింపులు ప్రస్తుత రుణాలు, రుణ సామర్థ్యం, జిఎస్టీ వృద్ధి తదితర అంశాలను ప్రామాణికంగా ఈ నివేదిక రూపొందించారు. ఆర్థిక ఆరోగ్యసూచీ- 2025లో ఒడిశా 67.8 స్కోలర్‌తో మొదటి స్థానంలో కంటే ప్రప్రథమ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 20.9 స్థానంతో అట్టడుగున ఉంది. గతంలో వెనుకబాటు తనంలో బీహార్‌ను ఒక సంకేతంగా భావిస్తారు. తాజా పరిస్థితులను బట్టి ఆంధ్రప్రదేశ్ దాని తర్వాతనే ఉండడం ఆలోచించదగిన విషయం. ఒక దానితోనొకటి పోటీపడుతూ అభివృద్ధి చెందాల్సిన తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సూచీలు పెద్దగా ఆశించినట్లు లేవు. నీతి ఆయోగ్ 2022-23 ఆర్థిక ఆరోగ్య డేటా పరిశీలిస్తే ఆర్థిక సంవత్సరంలో పలు పారామీటర్‌ల ప్రకారం 17వ స్థానంలో నిలిచిందంటే బాగా వెనకబడినట్లే. ఆ ఏడాది ఆర్థిక ఆరోగ్యంలో ఒడిశా అద్భుతంగా ఉండగా, తర్వాత స్థానంలో ఛత్తీస్‌గఢ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ కంటే పంజాబ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య స్థితి బావుందని నివేదికలో నీతి ఆయోగ్ పొందుపరిచింది. నీతి ఆయోగ్ నివేదికను 16వ ఆర్థికసంఘం చైర్మన్ అరవింద్ పనగడియా విడుదలచేసి పలుసూచనలు కూడా చేసారు. వాటి ఆధారంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణాకు తమ ఆర్థిక ప్రణాళికలను రూపొందించుకోవాల్సి ఉంటుంది. 2014-19లో పోల్చి చూసినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి మూల ధనవ్యయం 60శాతం నుంచి గత పాలనలో 15 శాతానికి తగ్గిపోయింది. అభివృద్ధికి నిధులు కేటాయించలేనప్పుడు జరిగే అభివృద్ధి శూన్యమే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పుడు ప్రజలమీద పన్నులు వేయడంతప్ప గత్యంతరం ఉండదు. నిన్న మొన్నటి ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి వాటిని పూర్తిగా అమలులోకి తేకుండానే రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై సిఎం చంద్రబాబు నాయుడు పెదవి విరవడంతో విపక్షాలు, 'సూపర్ సిక్స్ అట్టర్‌ప్లాప్' అని ఎద్దేవా చేసే పరిస్థితి తలెత్తింది. ఆర్థిక పరిస్థితి ఎలాఉన్నా ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి అభివృద్ధి ప్రణాళికలకు రూపుదిద్దడంతో మరింత అభివృద్ధికి పునాదులు పడుతున్నాయని జనం ఆశపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో గత ప్రభుత్వ హయాంలో చెప్పుకోదగిన తప్పులేమీ జరగలేదంటూ తాజా అప్పుల మోతపై ఆనాటి ప్రభుత్వ అనుయాయులు విమర్శలు గుప్పిస్తూ సమర్థించుకుంటున్నారు. ఇలాంటి బేరీజులు, దిశానిర్దేశం చేసే విషయంలో నీతిఆయోగ్,కాగ్ నివేదికలు మార్గదర్శకమే అవుతాయి. ఆసరాగా చేసుకుని పాలకులు దిశానిర్దేశం చేసుకోగలిగితే ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధిలో మూడు పువ్వులు - ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి.కాల్టన్

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.



డావిన్సి

## ప్రజావాక్కు



### పథకాల దుర్వినియోగం సరికాదు

ఒక పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంటే చాలా గొప్పవిషయం. ఏదేశమైనా ఆర్థికాభివృద్ధి సాధించడానికి పరిపూర్ణ ఆరోగ్యం సమకూర్చుకోవడం ముఖ్యం. అయితే 2014ముందు 39శాతం ఉన్న స్వచ్ఛత 2014 తరవాత ప్రజా భాగస్వామ్యం పౌరుల బాధ్యతాయుత వైఖరి మూలంగానే ఇవ్వాళ 93 శాతం మంది మహిళలు డిగ్నిటీ ఆఫ్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. నేడు భారత దేశంలో ఈ పది సంవత్సరాలలో 11.5 కోట్ల సౌచాలయాలు నిర్మాణం చేసి ఇవ్వాళ ఓడీఫ్ నుండి ఓడీఫ్ ప్లేస్ వరకుప్రయాణంసాగుతోంది. ఈ ప్రయాణంలో సుస్థిరాభివృద్ధిలక్ష్యాలలో మూడో లక్ష్యమైన అందరికి ఆరోగ్యం, ఐదవ లక్ష్యం అయిన జెండర్ సమానత్వంను సాధించే వైపుగా ప్రయాణం చేస్తున్నది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో ఆరోవ లక్ష్యంలో శుభ్రత కూడా చేకూరుతుంది అయితే దీనివల్లభారతఆర్థికవ్యవస్థకు 6శాతంవృద్ధి చేకూరుతుంది.

-భారత అవినాష్, జనగామ

### వలంటీర్ల పరిస్థితి ఏమిటి?

**రాష్ట్రంలో** గత వై.సీ.పీహయాంలో వలంటీర్ వ్యవస్థ మొదలైంది. సంక్షేమ పథకాలవిషయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ వ్యవస్థను ప్రారంభించారు. గత ప్రభుత్వం వాలంటీర్లకు నెలకు 5 వేల రూపాయలు మాత్రమేఇచ్చి బండచాకిరీ చేయించుకుంది.డిగ్రీలు, పీజీలు, బీటెక్ చేసిన యువత ప్రభుత్వ సర్వీస్ అవుతుందనే ఆశతో తక్కువ వేతనానికేపనిచేసారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వలంటీర్లకు న్యాయం చేసేలా ప్రస్తుత ప్రభుత్వం మానవతా దృక్పథంతో తగిన చర్యలు తీసుకోవాలి.

- ఆర్. కృష్ణ , గోపంపల్లి

### ఉపాధ్యాయుల కొరత

**తెలంగాణ** ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. విద్యార్థులకు ఒక్కవ్యాయామ ఉపాధ్యాయుడు కూడా లేదు. గంటల తరపున ఉపాధ్యాయులను వలంటీర్లుగా నియమించుకుని అరకొర జీతాలతో నెట్టుకుస్తుంది ప్రభుత్వం. ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తుంది. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఇకనైనా ఉపాధ్యాయులను నియమించాలి.

-గూరుడు ప్రశాంత్, గోధుర్, జగిత్యాల జిల్లా

### తీగల కింద చెట్లు నాటొద్దు

పచ్చదనం కోసంరోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం చేస్తుంటారు. రోడ్ల వెంబడి విద్యుత్తు లైను నడపబడి ఉన్నా అవేవీ పట్టించుకోకుండా మొక్కలునాటేస్తున్నారు.అవి పెరిగి పెద్దయ్యాక విద్యుత్ తీగలకు అడ్డు వస్తుండడంతో వాటి కొమ్మలు కొట్టి వేసి మోడుగా మిగిలిస్తున్నారు. మొక్కలను నాటి వాటికి నీరుపోసి,జంతువులనుండి కాపాడేందుకు ఫెన్సింగ్‌వేసి వాటిని చెట్లుగా మార్చడం చాలా వ్యయ ప్రయాసతో కూడిన పని. ఇంత చేశాక విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మొక్కలను ఎదగనీయకుండా కొమ్మలునరకడం తరచుగా చూస్తున్నాం. తద్వారా ప్రయాణికులకు నీడ,మంచిగాలి దూరమవుతున్నాయి. విద్యుత్తు తీగలకింద మొక్కలు నాటకుండా చూడాలి. విద్యుత్ తీగలు లేని వైపు మాత్రమే మొక్కలను నాటాలి.

-డి. వెంకటరెడ్డి, నెల్లూరుజిల్లా

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

శబ్ద కాలుష్యం ఆరోగ్యాన్ని, ప్రవర్తనను రెండింటినీ ప్రభావితం చేస్తుంది. అవాంఛిత ధ్వని(మోత)శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.శబ్దకాలుష్యానికి అనేక ఆరోగ్యపరిస్థితులకూ సంబంధం ఉంది. వీటిలో హృదయ సంబంధ రుగ్మతలు,రక్తపోటు, అధిక ఒత్తిడి స్థాయిలు, టిన్నిటస్, వినికిడి లోపం, నిద్రలేమి, ఇతర హానికారక, కలతపెట్టే ప్రభావాలు ఉన్నాయి. 55 డెసిబెల్స్ కు పైబడి ఉండే మోతలు మానవ ఆరోగ్యానికి హానికరం.

-సింగు. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి

### ఉపాధి కల్పనే పెద్ద సవాల్

**యువతకు** ఉద్యోగ,ఉపాధిఅవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతి పెద్దసవాల్ అనిఇటీవలి రాయిటస్ సంస్థ అధ్యయనం తెలియజేస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం, ఆరు శాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుగు శాతంమంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగా సదరు అధ్యయనం పేర్కొంది.2023 అక్టోబర్‌నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 2024 ఏళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి పెరిగిందని,, మార్చి 2021 నాటికి దేశ వ్యాప్తంగా 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం నివేదిక తెలియజేస్తోంది.ఇందులో ఒక్కరైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ఇవికాక,వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

**చట్టం అయితే చేశారు కానీ దాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. అంతా అయోమయ పరిస్థితి. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. లక్షలాది మంది రైతులు మరెందరో కూలీలు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయో జనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధి ఉండే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తు లను,అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి ఒక పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ ఆచరణ సాధ్యంకానీ అమలు చేయలేని చట్టాలు చేస్తే పాలకులు నవ్వులపాలౌతారు.**

దామెర్ల సాయిబాబ

మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాలను పారద్రోలే విషయంలో ఆరాటమే కానీ, త్రికరణ శుద్ధిగా పోరాటం చేయడంలేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలతో మాదకద్రవ్యాలు తోడు కావడంతో దేశంలో కోట్లాది కుటుంబాలు చితికిపోతున్నాయని, లక్షలాది మంది మంచానికే పరిమితమై కృంగికృశించి మరణిస్తున్నారనే విషయం పాలకులకు తెలియంది కాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు మాత్రం ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు. అందరిని కొంత కాలం మోసం చేయవచ్చు. అందరిని ఎల్లకాలం మోసం చేద్దామనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసిన వారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు, రాజులు, మరెందరో నేతలు చరిత్రహీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజా అవసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చి ఆదరాభిమానాలు పొంది వారి హృదయాల్లో చోటు సంపాదించుకున్నవారు చిరస్థాయిగా మిగిలిపోతారు. మాదకద్రవ్యాల విషయంలో అటు కేంద్ర,రాష్ట్ర పాలకులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఎంత మంది అధికారులను నియమిస్తున్నా నిందితులను పట్టుకొని జైళ్లల్లో పెడుతున్నా అది ఏమాత్రం ఆగడం లేదు. అంతకంతకు పెరుగుతున్నది. యేటా దేశ వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయల మత్తుపదార్థాలు పట్టుబడుతూనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఏమాత్రం తక్కువ లేదు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, గౌరప్రదమైన ఉద్యోగాలు చేస్తున్న కొందర సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ మత్తుకు అలవాటు పడడమే కాదు అందులో కొందరు ఆ వ్యాపారంలో భాగస్వాములవుతున్నారు.తాజాగా బెంగుళూరులో ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ శని, ఆదివారాల్లో అక్కడ నుండి హైదరా బాద్‌కు మత్తు మందులు తెచ్చి అమ్ముకుంటున్న విషయం నిన్న సోమవారం బయటపడింది. ఆయనే కాదు ఎందరో యువకులు ఈ మత్తు వ్యాపారంలో మునిగితేలుతున్నారు.మద్యం విషయంలో పాలకులు పైకి ఏమి చెప్తున్నా ఆదాయం కోసం ప్రోత్సహిస్తున్నారనేది కాదనలేని వాస్తవం. గతంలో దశలవారీగా తగ్గిస్తామని చెప్పుకున్న పెద్దలే అంచెలంచెలుగా పెంచుతున్నారు. ఒకనాడు కేవలం వందకోట్ల ఆదాయంతో ప్రారంభమైన మద్యం వ్యాపారం నేడు రెండు రాష్ట్రాల్లో కలిసి యాభై, అరవైవేల కోట్లకుపైగా చేరుకుంటున్నది. ఈ యేడాది తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం వస్తున్న ఇరవైఐదు వేల కోట్లకు అదనంగా ఐదువేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయాన్ని పెంచుకోనున్నట్లు మొన్నటి బడ్జెట్ అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదాయమే మహాప్రసాదంగా పరిణమించింది. ఇక మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏ మాత్రం అమలవుతున్నది? మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండొచ్చు.కానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్నది. ఈ అక్రమ సారాను నియంత్రించేందుకు పాలకులే చీప్ లిక్కర్‌ను ప్రవేశపెట్టారు. ప్రజారోగ్యానికి అత్యంత హానిచేస్తున్నది ఈ చీప్‌లిక్కరే. ముఖ్యంగా పేదల జీవితాలు ఈ చీప్‌లిక్కర్‌తో చితికిపోతున్నాయి. లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. మద్య నిషేధం గురించి ఒకసారి గతంలోకి వెళ్లితే మద్యానికి బానిసై అనారోగ్యంపాలై కుటుంబాలకు కుటుంబాలే బజారున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగానే

## ఒక్క మాట

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యాన్ని నిషేధించింది. అందులోభాగంగానే ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మద్యనిషేధాన్ని విజయంతంగా అమలుచేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించడంలో, మరొక పక్క అక్రమ మద్యాన్ని తయారుచేసే వారిపై ఉక్కు పాదం మోపడంలో ఆనాటి పాలకులు ఎంతో సమర్థవంతంగా వ్యవహరించారు.1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్యనిషేధం అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధంవల్ల రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయం కోల్పోతుందనే వాదనను లేవనెత్తి దశలవారీగా మద్యం వ్యాపారాన్ని విస్తరించారు. మధ్యలో ఒకటి, రెండు సందర్భాల్లో సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టినా అది ఎక్కువ రోజులు నిలవలేదు. మద్యపానాన్ని ఆదాయం దృష్ట్యా నియంత్రించ లేకపోతున్నారనేది అందరికి తెలిసిందే. ధూమపానాన్ని నియంత్రించే విషయంలో కూడా పాలకులు విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండె జబ్బులు, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందు వని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికంగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆతర్వాత అలవాటుగా మారుతున్నది. కేవలం ధూమపానం వల్లనే దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది అనేక రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విష వాయువులు ఉన్నాయని, ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం వివేకం అనిపించుకోదు. కానీ పాలకపెద్దలు ఈవిషయాన్ని దృష్టిలోఉంచుకోకుండా పొగాకు ఉత్పత్తులను నిషేధించేందుకు ప్రయత్నాలకు దాదాపు మూడు దశాబ్దాలక్రితంనుంచే శ్రీకారంచుట్టారు. దీంతో బీడి కార్మికులు, కాంట్రాక్టర్లు, అందరూ ఏకమై ఎదురుతిరగడం, ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. మళ్లీ బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించారు.పొగాకు పండించే రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేందుకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కిందచర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తున్నారు. మరొకపక్క పొగాకు ఎగుమతులు పెరుగుతున్నట్టు కేంద్రం చెప్పుకుంటున్నది. గతయేడాది దాదాపు పన్నెండు వేల కోట్ల రూపాయలకు పైగా పొగాకు ద్వారా ఆదాయం వచ్చినట్లు చెప్పుకుంటున్నారు. కామన్‌వెల్త్ దేశాలన్నింటిలో నూ భారత్‌లోనే పొగాకు ఉత్పత్తి అధికంగా అవుతున్నది. అలాగే కేన్సర్ వ్యాధికి మూలకారణాల్లో పొగాకు ఒకటి. నోటి, ఊపిరితిత్తులు రకరకాల కేన్సర్లు భారత్‌లో ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తున్నట్లు అధ్యయనాలే వెల్లడిస్తున్నాయి. యేటా దాదాపు ఇండియాలో పద్నాలుగున్నర లక్షల మందికిపైగా పొగాకుతో ప్రాణాలు కోల్పోతున్నట్టు అధికారలెక్కలే వెల్లడిస్తున్నాయి. ఈయేడాది అది పదిహేడు లక్షల డెబ్బైవేలకు చేరవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. పొగాకు పదమూడేళ్ల ప్రాయం నుండే ప్రారంభించి ఇరవైయేళ్లు వచ్చేసరికి దానికి బానిసలుగా మారిపోతున్నారు. చట్టం అయితే చేశారు కానీ దాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు, యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. అంతా అయోమయం, గందరగోళం. ఇంకొకపక్క దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. లక్షలాది మంది రైతులు మరెందరో కూలీలు పొగాకు సాగుపైఆధారపడిఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న ఈ ధూమపానానికి కచ్చితంగా ఫుల్‌స్టాప్ పెట్టించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు.అలాగే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను,అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి ఒకపరిష్కారం లభిస్తుంది. అంతేకానీ ఆచరణసాధ్యం కాని అమలుచేయలేని చట్టాలుచేస్తే పాలకులు నవ్వులపాలౌతారు. ఈ మారణహోమం కొనసాగుతూనే ఉంటుంది. ●

# నిరుద్యోగుల పట్ల ఇంత నిర్లక్ష్యమా?

ఎం. చిరంజీవి

ఉద్యోగులకు పదవి విరమణ వయసు పెంచడం పట్ల నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే, పెద్ద ప్రభుత్వ ఇచ్చినటువంటి ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేమే ఇచ్చామని చెప్పుకుంటున్నటువంటి విషయాన్ని గమనిస్తున్న నిరుద్యోగులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైనా కూడా ఏ డిపార్ట్మెంట్లో ఎన్ని వేకెన్సీలు ఉన్నాయనే అటువంటి విషయాన్ని కూడా ఇప్పటివరకు బహిరంగపరచలేదనేటువంటి విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వం తెలపడం లేదని, ఎటువంటి నోటిఫికేషన్లు వేయడం లేదనే టువంటి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగం వస్తే తప్ప మా బతుకులు బాగుపడవని గమనించినటువంటి యువత ఉద్యోగం కోసం కొన్ని ఏళ్లనుండి కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కానీ వారి ఆశ నెరవేరడం లేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక నోటిఫికేషన్లు జారీచేసి, ఎక్కువ మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 63 సంవత్సరాలకు పెంచడం రాష్ట్ర ప్రభుత్వానికి శ్రేయస్కరం కాదు. దీనివల్ల ప్రభుత్వానికితీరని నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. ఉద్యోగ విరమణ వయసును పెంచడమంటే లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టినట్టడమే. ప్రభుత్వానికి ఎంత ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ, ఎన్ని డిమాండ్లు వచ్చినప్పటికీ ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని నిరుద్యోగ యువత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. గత ప్రభుత్వం చేసిన తప్పును ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని అంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో నిరుద్యోగులే కీలకపాత్ర పోషించారు. జాబ్ క్యాలెండర్‌కోసం వారు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లకుండా వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నారు. నోటిఫికేషన్లు విడుదల కాకపోవడంతో ఇప్పటికే ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు చేసుకుంటున్నారని, ఇప్పటికైనా ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువరించకపోతే రాష్ట్రంలోని నిరుద్యోగులు ఏకమై మరొక ఉద్యమానికి సిద్ధపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 5వ వేతన సవరణ సంఘం,58 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు పెంచాలని సిఫార్సుచేసింది. కానీ, గరిష్ట వయస్సు 60ఏళ్లకు మించరాదని,వయస్సుకు మించిన సర్వీసు పొడిగింపులపై పూర్తిగా నిషేధం విధించాలని పేర్కొంది. అంతేకాదు 7వ పీఆర్సీ సైతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచాలని ఎలాంటి సిఫార్సులు చేయలేదు. అయితే, ఏపీ,తెలంగాణ వంటి కొన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచిన విషయం తెలిసిందే. దీనివల్ల నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారనే విమర్శలు ఉన్నాయి. రిటైర్మెంట్ వయసు పెంచడంతో ఉద్యోగాలసంఖ్యతగ్గిపోయి, కొత్త నోటిఫికేషన్ల రావడం ఆలస్యం అవుతుంది. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసు 58 ఏళ్లుగా ఉండేది. కానీ, కేంద్రంతోపాటు పలు రాష్ట్రాలు 60 ఏళ్లకు, ఏపీ, తెలంగాణలోనూ 62ఏళ్లకు పెంచారు. దీనిపై తీవ్రవిమర్శలు కూడా వస్తున్నాయి. నిరుద్యోగులకు అన్యాయం చేయడమేమిటని మండిపడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు డిఎలు,టిఎలు, పిఆర్సి వంటివి ఇవ్వనవసరం లేకుండా వయస్సు పెంచడం ద్వారా వీటన్నింటి ద్వారా లబ్ధిపొందవచ్చని ప్రభుత్వం యోచిస్తుంది. ●

# ఆర్థిక అవసరాలే ఆసరాగా అవయవమార్పిడి!

మహమ్మద్ ఆరిఫ్

హైదరాబాద్ లోని సరూర్ నగర్‌లో గల ఒక ఆస్పత్రిలో ఇటీవల 'కిడ్నీరాకెట్' వెలుగు చూడడం రాష్ట్రంలో కలకలం రేపింది. ఇంకెన్ని ఆస్పత్రుల్లో ఇలాంటి దందా నడుస్తున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. అనుమతి లేకుండా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఆస్పత్రిపై కఠినంగానే వ్యవహరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆస్పత్రిని సీజ్ చేసింది. కిడ్నీ మార్పిడి చేసుకున్న ఇద్దరు, కిడ్నీ దానం చేసిన ఇద్దరిని గాంధీకి తరలించి వైద్యం చేయిస్తున్నది. ఆర్థిక ఇబ్బందులతోనే తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు వితంతువులు కిడ్నీ ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఇంకా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై ప్రభుత్వం విచారణ జరుపుతున్నది. మరోవైపు అవసరమైతే వైద్యుల లైసెన్సులను శాశ్వతంగా తొలగిస్తామని మెడికల్ కౌన్సిల్ ప్రకటనచేసింది. అనేకసార్లు ఇలా అవయవమార్పిడి ఘటనలు బయటపడుతున్నా.. ఈ దందాకు అడ్డుకట్ట పడడం లేదు. అయితే ఈ దందాలో పేదలే సమిధలు అవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో డబ్బుల ఆశకు కిడ్నీలు ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. అయితే పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని ముఠాలు ఈ దందాను కొనసాగిస్తున్నాయి. అంతేకాకుండా కిడ్నీ తీసుకున్నాక.. వారిని మోసం చేస్తున్నాయి. డబ్బులు చెల్లించకపోవడంతోనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతోనే అనేక అవయవ మార్పిడి ఘటనలు వెలుగుచూశాయి.ఇంకా వెలుగులోకి రానిఘటనలు వేలల్లోనే ఉంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రంలో ఇలాంటి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. అనేకసార్లు ముఠాలు పట్టుబడుతున్నాయి. అంతేకాకుండా కిడ్నీ మార్పిళ్ల కోసం పలువురిని విదేశాలకు పంపిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. అవయవాలు అవసరమున్న వారు,దానం చేయాలనుకునే వారు ముందుగా జీవన్ దాన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అవసరమైనవారు ఎక్కువ, దాతలు తక్కువగా ఉంటున్నారు. అవయవాలకు డిమాండ్ పెరగడంతో డబ్బుల చూపి అక్రమ మార్గంలో వాటిని పొందేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో కొందరు ముఠాలుగా ఏర్పడి పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని వారికి డబ్బుల ఆశచూపి అవయవదానానికి ఒప్పిస్తున్నారు. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తుడు కుటుంబ సభ్యులు, లేదా సమీప బంధువుల నుంచి కిడ్నీని పొందొచ్చు. అయితే



ముఠాలు ఎలాంటి బంధుత్వం లేకున్నా వారిని బంధువులుగా చూపించేలా ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి కిడ్నీ మార్పిడీ సర్జరీలు చేయిస్తున్నాయి. గతంలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం నకిలీ పత్రాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుండగా విజయవాడలోని భవానీపురం తహశీల్దార్ గుర్తించి ఆ దరఖాస్తును తిరస్కరించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫేక్ డాక్యుమెంట్స్‌తో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ లో కిడ్నీ మార్పిడి సర్జరీలు చేయిస్తున్న ముఠాను గతంలో ఢిల్లీ క్రైంబ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే అవయవ మార్పిడిల్లో కిడ్నీ సర్జరీలే ఎక్కువగా ఉండడం గమనార్హం. సోషల్ మీడియా ద్వారానూ కొన్ని ముఠాలు అక్రమ అవయవ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తున్నది. మానవ అవయవాలను విక్రయించేందుకు ఓ ప్రముఖ ఆస్పత్రి వెబ్‌సైట్‌ను పోలి ఉన్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను కొందరు రూపొందించినట్లు 2023లో అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు ఆఫ్రికన్ పౌరులతో సహా ఐదుగురిని చెన్నై పోలీసులు బెంగళూరులో అరెస్టు చేశారు. ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి మానవ అవయవాలను మార్పిడి చేయడానికి ఈ ముఠా రూ.5 కోట్ల వరకు ధర చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు. అవయవదానం పేరుతో ఫేస్‌బుక్ అడ్డాగా దందా సాగిస్తున్న గ్యాంగ్‌ను గతంలో రాచకొండ పోలీసులు అరెస్ట్‌చేశారు. అవయవ మార్పిడి కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు. ఇందులో కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వారే సుమారు పది లక్షల వరకు ఉంటారని అంచనా. అయితే ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయితే వారి బంధువుల అనుమతితో అవయవదానం చేయవచ్చు. రెండు కిడ్నీలు, రెండు కళ్లు, రెండు ఊపిరితిత్తులు, కాలేయం, గుండె ఇలా ఒక మనిషి అవయవదానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణం పోయవచ్చు. దేశంలో వివిధ ప్రమాదాల్లో రెండు లక్షల నుంచి మూడు లక్షల మంది వరకు మరణిస్తున్నారు.అయితే అవయవదానంపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రమాదాల్లో మరణించినవారు, బ్రెయిన్‌డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడంలేదు. దీంతో వారి శరీరంలోని అవయవాలు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కిడ్నీ ఇచ్చిన వారు, అమర్చుకున్న వారు, సర్జరీ చేసిన వైద్యుడు, అవకాశమిచ్చిన ఆస్పత్రి, మధ్యవర్తులు ఇలా ప్రతి ఒక్కరూ నేరం చేసినట్టేనని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే విచారణ, నేర నిరూపణలో అధికారులు, పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అందుకే మధ్యవర్తుల ముఠాలు పెరిగిపోతున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వాలు పట్టుబడిన ఆస్పత్రులను సీజ్ చేసి తమ పని అయిపోయినట్టుగా భావించకుండా మధ్యవర్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటేనే ఈ దందాకు అడ్డుకట్ట పడే అవకాశముంటుంది. అంతేకాకుండా ఆయా సర్జరీలు చేసిన వైద్యుల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయడమే కాకుండా నిరంతరంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీలు చేపడితే ఇలాంటి సర్జరీలు జరగకుండా నిరోధించవచ్చు. ●

# శ్రీవాసవి మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**తెనాలి, జనవరి 31 (ప్రభాతవార్త) :** ఆర్యవైశ్యుల ఇలవేలుల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేళ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక



బోసురోడ్డులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ, ఆధ్యాత్మిక వేడుకలను భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టు వస్త్రాలను సమర్పించారు. మంత్రి మనోహర్ ఆలయం వద్దకు చేరుకోగానే, ఆలయ పాలక మండలి ఛైర్మన్ నూకల వెంకట వేణుగోపాలరావు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సాధర స్వాగతం పలికారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘీయ మహిళలు విశేషంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. 102గోత్రాలకు చెందిన ఆర్యవైశ్య కన్నెలు, తలపై కలశం పెట్టుకుని జై వాసవి అంటూ నినదిస్తూ ఆలయంలో చేపట్టిన ప్రదర్శన ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. పట్టణంలోని ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం పట్ల, ఆర్యవైశ్య సంఘీయులు ఆనందం వ్యక్తం చేశారు. తొలుత మంత్రి నాదెండ్ల మనోహర్ సంప్రదాయ రీతిన తలపాగ కట్టుకుని పట్టు వస్త్రాలు తలపై పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో భక్తులు విశేషంగా జై వాసవి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య కన్యల కలశ ఉత్సవ శోభయాత్ర ప్రారంభించారు. ఆలయం నుండి బయలుదేరిన



కలసోత్సవ శోభాయాత్ర పట్టణంలోని వివిధ కూడళ్ళ మీదుగా ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించే ఆర్యవైశ్యులు, స్వలాభంతో పాటు, సమాజ శ్రేయస్సు కోరుతూ తమ వంతు సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించే విధానాన్ని అమలులోకి తేవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ సత్రం కమిటీ ఛైర్మన్ నూకల వేణుగోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తీరుగానే, ఆలయంలో హుండీ ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించేలా చూడాలన్నారు. విశేషంగా కొనసాగిన ఈ కార్యక్రమంలో అశేష సంఖ్యలో ఆర్యవైశ్య సంఘీయులు పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

# ఆత్మగౌరవం కాపాడుకోవటానికి ఆత్మార్పణ చేసుకున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి : మంత్రి అనగాని

**రేపల్లె(నిజాంపట్నం), జనవరి 31, ప్రభాతవార్తః** మహిళల, ఆడపిల్లల, స్త్రీల ఆత్మగౌరవం, వంశ గౌరవం కోసం ఆత్మార్పణ చేసుకున్న శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి



ఆదర్శనీయురాలు అని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం శ్రీవాసవీకన్య కాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీవాసవీకన్య కాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజుల కాలంలో శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరిని బలవంతంగా వివాహం చేసుకునేందుకు సన్నాహాలు చేస్తుండగా రాజును వివాహం చేసుకునేందుకు ఇష్టంలేని వాసవీ కన్యకాపరమేశ్వరి అగ్నిలో ప్రవేశించి ఆత్మార్పణ చేసుకున్నదని ఆయన తెలియజేశారు. నేటి



తరానికి ఎంతో ఆదర్శనీయురాలైన వాసవీకన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండటం మహిళలకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి సూచికమన్నారు. మహిళల రక్షణకు, ఆత్మగౌరవం కాపాడేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ఎదుగుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల పై అవగాహన

**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 31 ప్రభాతవార్త :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు రవాణాశాఖ, గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సంయుక్తంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై రోడ్డు సేఫ్టీపై కరపత్రాలను పంపిణీ చేశారు. డాక్టర్ రాధికరాణి మాట్లాడుతూ యువత వాహనాలు నడిపే సమయంలో అతివేగం



వద్దన్నారు. ఎంవిఐ మల్లేశ్వరి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదమన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, ఎంవిఐలు పాల్గొన్నారు.

# అంబేడ్కర్స్ విజన్‌పై జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 31,ప్రభాతవార్త :** వర్సిటీలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ ఛైర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21,22తేదీల్లో "అంబేడ్కర్స్ విజన ఆన్ ఇంటర్ ప్లే ఆఫ్ సోషియో పొలిటికల్ ఎకనామిక్స్ ఫాక్టర్స్ ఇన్ ఇండియా" అనే అంశంపై 2రోజుల జాతీయ సదస్సు



నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్,ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం విసి ఆచార్య కె.గంగాధరరావు,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంలు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సదస్సు ఫలవంతంగా జరగాలని ఆకాంక్షించారు.ఆచార్య అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ జాతీయ సదస్సుకు పరిశోధన పత్రాలు పంపాలని సూచించారు.ఫిబ్రవరి 15వ తేదీలోగా పరిశోధకులు,అధ్యాపకులు,మేధావులు తమ పరిశోధన పత్రాలను పంపాలని కోరారు.ఈ సందర్భంలో సదస్సు కోశాధికారి డాక్టర్ కె.అబ్రహాం లింకన్,దూరవిద్యాకేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు,విభాగం పరిశోధకులు,సిబ్బంది డాక్టర్ వి.శ్రీనివాస్, అబ్రహాం,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పట్టువస్త్రాలను సమర్పించి



ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నాకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# గుంటూరు వార్త

# ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా : కమిషనరు

**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 31 ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన త్రాగునీటి సరఫరా అందిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం తెలియజేశారు. కోయంబత్తురులో జరుగుతున్న రీజనల్ వర్క్‌షాప్ క్షేత్రస్థాయి పరిశీలనలో వారు పాల్గొన్నారు. అమృత్ 2.0 డైరెక్టర్ ఇషాకాలియా ట్యాప్ నుండి త్రాగునీటిని తీసుకోవడంపై అవగాహన కల్పించారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అడ్వైజర్ డాక్టర్ రమాకాంత్ త్రాగునీటి గైడ్‌లైన్స్‌ను తెలిపారు. కర్ణాటకలో 24 గంటలు త్రాగునీటి సరఫరాపై కె.పి.జయరాం తెలియజేశారు. అదే విధంగా గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సాంకేతిక పద్ధతులను వివరించారు.



# ఏసి కళాశాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టరు

**గుంటూరు కలక్టరేట్,జనవరి 31,ప్రభాతవార్త :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికలకు సంబంధించి స్థానిక ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో బ్యాలెట్ బాక్సులు భద్రపరిచే గదులు,రిసెప్షన్ సెంటర్లు,డిస్ట్రిబ్యూషన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ తో కలసి పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల నుంచి ఏసి కళాశాలకు వచ్చే వాహనాలు,తిరిగి వెళ్ళే వాహనాలతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు.రిసెప్షన్ కౌంటర్లవద్ద బ్యాలెట్ బాక్సుల స్వీకరణ,వాటిని సంబంధిత గదులకు తరలించే మార్గాల్లో బారికేడింగ్‌ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాలని,సీసి కెమెరాల



ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని,పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి షేక్ ఖాజావలి,ఆర్డీఓ



కె.శ్రీనివాసరావు,జిఎంసి అదనపు కమీషనర్ ఓబులేశు,గుంటూరు తూర్పు మండల తహసీల్దార్ నగేష్,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 31 ప్రభాతవార్త :** కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల కోసం గుంటూరు తూర్పు (94), పశ్చిమ నియోజకవర్గం (95) ల్లో 1000 మంది దాటిన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయ సేకరణను శుక్రవారం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం ఏఆర్ఓ, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ వెయ్యి మంది దాటిన ఓటర్ల పోలింగ్ కేంద్రం ఉంటే అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. సమావేశంలో ఏఈఆర్ఓలు డి.శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాస్, సూరజ కుమార్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పద్మనాభరావు, డి.టి.నాగమల్లేశ్వరరావు, టిడిపి, బిజెపి, బిఎస్‌పి, కాంగ్రెస్, సిపిఎం, ఆమ్‌ఆద్మీపార్టీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## కిటకిటలాడిన సత్తెనపల్లి

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- ఫిబ్రవరి 1 నుండి 20 శాతం పెరగనున్న రిజిస్ట్రేషన్ రుసుం
- దీంతో బారులు తీరిన కొనుగోలు, అమ్మకందారులు
- ఇదే అదునుగా ఫీజు టు ఫీజు వసూలు చేసినట్లుగా తెలుస్తోంది
- ఒక్క రోజులోనే రూ.లక్షల్లో అదనంగా వసూళ్ళు చేసిన వైనం

సత్తెనపల్లి, జనవరి 31 ప్రభాతవార్త : రెండు రోజుల్లో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ 20 శాతం పెరగనుండటంతో పల్నాడు జిల్లా సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం గురువారం అమ్మకం, కొనుగోలుదారులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే కార్యాలయం పరిధిలోని పలు మండలాలు, గ్రామాల నుంచి అధిక సంఖ్యలో చేరుకున్నారు. తమ భూములను త్వరగా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు క్యూ కట్టారు. ఇదే అదునుగా డాక్యుమెంట్ రైటర్లు తమకు అనుకూలమైన ప్రైవేట్ వ్యక్తుల చేత రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కొందరు మధ్యవర్తులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజుతో పాటు కార్యాలయ సిబ్బంది కూడా ఫీజు టు ఫీజు వసూలు చేసినట్లుగా తెలుస్తోంది. సాధారణంగా కార్యాలయంలో ప్రతి రోజు 50 కి పైబడి రిజిస్ట్రేషన్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు సిబ్బంది ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఫీజు తో ఫీజ్ వసూలు చేస్తూ సొమ్ము



జరుగుతాయని తెలుస్తుంది. అయితే ఈ రోజు రిజిస్ట్రేషన్ ఫీజు పెంచుతారని సమాచారంతో సుమారుగా 100 కు పైగా రిజిస్ట్రేషన్ జరిగినట్లుగా పట్టణంలో చర్చించుకుంటున్నారు. కార్యాలయాల్లో ఇంత అవినీతి జరుగుతున్నప్పటికీ అవినీతి నిరోధకశాఖ, రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. కాగా స్థానిక చేసుకుంటున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కలుగజేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సర్వర్లో జాప్యం దీనికి తోడు భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచుతారని సమాచారంతో కొనుగోలు, అమ్మకందారులు వచ్చారని సబ్ రిజిస్ట్రార్ అశోక్ 'ప్రభాతవార్త ప్రతినిధి'కి తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## -ఏపిజిఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా

**గుంటూరు కలక్టరేట్,జనవరి 31,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా నాయకులు,జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ని కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.గిరిజన సంక్షేమ శాఖలో సుమారు 5సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉండి పనిచేస్తున్న గ్రేడ్-2వసతి గృహ సంక్షేమ అధికారులకు గ్రేడ్-1



అధికారులుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.కరోనా సమయంలో సుమారు 4సంవత్సరాల క్రితం చనిపోయిన ఉపాధ్యాయుల పిల్లలకు వెంటనే కారుణ్య నియామకలు చేపట్టాడానికి సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి నియమాకాలు చేపట్టాలని,ఆ విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు.సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు .కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌భాష,వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామిరెడ్డి,నగరశాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,శరత్‌కుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి కోటా సాహెబ్,మహిళా విభాగం నాయకురాలు మల్లేశ్వరీ,రోజా,పెన్షన్ సంఘ నాయకులు రాజు,రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారికి కుంకుమార్చన

**సత్తెనపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి దేవాలయంలో



శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు కొండలు, కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందించారు.

# వైసిపి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,జనవరి 31,ప్రభాతవార్త :** రాష్ట్రంలో 2019నుంచి 2024కాలం ఒక నియంత జగన్‌రెడ్డి చేతిలో విధ్వంస యుగమని,తప్పుడు నిర్ణయాలు,దోపిడి,జల్సాల దెబ్బకి ఆంధ్రప్రదేశ్ కుదేలై పోయిందని, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తంచేశారు.క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి,సూపర్ సిక్స్



పథకాలు అమలు చేయడం లేదని చే.స్తున్న తప్పుడుప్రచారాన్ని తిప్పికొట్టాలని పేర్కొంటూ,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.నవరత్నాల పేరుతో మోసగాడు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి,రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోనికి నెట్టేశాడని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు.జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పేదలకు అవసరమైన 123పథకాలను నిలిపివేసి,నవరత్నాల పేరుతో కేవలం కొన్ని పధాకలను మాత్రమే ప్రజలకు అందించి ప్రజల జీవితాలను ఛిద్రం చేశాడన్నారు.జగన్‌ముఖ్యమంత్రి అయింది 2019మే 30న అని,రైతు భరోసా ను అమలుచేసింది 2019అక్టోబర్ లో అని అమ్మఒడి అమలుచేసింది 2020జనవరిలో అని చేదోడు అమలుచేసింది 2022ఫిబ్రవరిలో అని జగనన్న తోడు ఎన్నికలమ ముందు అమలు చేశారని ఇవన్నీ వైసీపీ నేతలు గుర్తుపెట్టుకొని మా సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడితే బాగుంటుందని లేకపోతే ఈసారి 11సీట్లు కూడా రావని ఎమ్మెల్యే హెచ్చరించారు.అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు.

# ఏఎన్‌యు దూరవిద్య బిఎల్ఐఎస్సీ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 31,ప్రభాతవార్త : వర్సిటీ దూరవిద్యాకేంద్రం గత అక్టోబర్/నవంబర్ నెలలో నిర్వహించిన బిఎల్ఐ ఎస్‌సి కోర్సు మొదటి,రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శుక్రవారం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వేంకటేశ్వర్లు,పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్‌లు విడుదల చేశారు.ఈ ఫలితాలను దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏఎన్‌యుసిడిఈ.ఇన్‌ఫో నుంచి పొందవచ్చని తెలి పారు.ఈ సందర్భంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ వేణి, కోదండ పాణి, ఉద్యో గులు టంకశాల వేంకటేశ్వ ర్లు, ఎల్.ఎస్. రాంబాబు, కంప్యూటర్ సెక్షన్ నిర్వా హకులు వలి, పాల్గొన్నారు.

**ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు జారిపోయినవి**

అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు మాధవరావు తండ్రి/కోటేశ్వరరావు 24-1-2025న శుక్రవారం ఉదయం 11 సమయంలో లింగాపురం నుంచి అమరావతికి బైకుపై వస్తుండగా లింక్ డాక్యుమెంట్లు జారిపోయినవని తెలిపారు. డాక్యుమెంట్ నెంబర్ 2882011 సంబంధిత డాక్యుమెంట్ దొరికినచో 9553273779 కి తెలియపరచగలరు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు & హామీదారులు : 1. మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 7(బి), బి-బ్లాక్, ఎపిఐఐ, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం - 530012. 2. మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్.శ్రీహరి రావు, డి.నెం. 50-50-29, బాలయ్య శాస్త్రి లే అవుట్, విశాఖపట్నం - 530013. 3. మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 4. శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 5. శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్. శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. హామీదారు : 6. డా॥ మండవ రాజశ్రీ రావు, వేరొక పేరు రాజశ్రీ, భర్త : శ్రీ కృష్ణ, డి.నెం. 8-6-5, ఎమ్ఆర్ఓ ఆఫీస్ వెనుక, గోళ్ళమూడి వారి వీధి, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా - 522403.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి తేది.31-10-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.19-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + తేది.20.10.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.17.01.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.21-01-2024న వార్త : గుంటూరు ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.31-10-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**తనఖాలో గల స్థిరాస్తుల వివరములు**

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, నరసన్నపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి టౌన్, మున్సిపల్ పరిధిలో, సత్తెనపల్లి, డి.నెం.218/బి2-ఎ.3.06, 2వ వార్డు, డి.నెం.2-1-44 దగ్గర, ఫ్లాట్ నెం.9 లోని 484 చ॥గ॥లు లేదా 406.56 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు అస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2391/2001, తేది.16.07.2001 ప్రకారం డా॥ మండవ రాజశ్రీ, భర్త: శ్రీకృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: పరిటాల లక్ష్మయ్య మొ॥ వారి స్థలం - 88 అ॥లు, దక్షిణం: మున్సిపల్ బజారు - 49.6 అ॥లు, పడమర: తుమ్మల గురునాధం మొ॥ వారి స్థలం - 88 అ॥లు, ఉత్తరం: రైల్వే రోడ్ లంక - 49.6 అ॥లు.,

ఐటమ్ నెం.2: సత్తెనపల్లి, డి.నెం.195/IAIAI - Ac.13.78, పాత డి.నెం.160, 1వ వార్డు, అసెస్మెంట్ నెం.1027000407, కొత్త డి.నెం. 8-7-71, 72 లోని 226.33 చ॥గ॥లు లేదా 189.25 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం మరియు ఎసిసి షీట్ ఇల్లు యావత్తు అస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.542/1975, తేది.25.03.1975 ప్రకారం మండవ వెంకటేశ్వర్లు గారి పేరున కలదు తదనంతరం సత్తెనపల్లి ఎస్ఆర్ఓ.,BK-III/140 యొక్క రిజిష్టర్డు విల్ 41, తేది.18.06.2014 ప్రకారం అస్తి హోల్డర్ అయిన డా॥ మండవ రాజశ్రీ, భర్త : శ్రీకృష్ణ వాటాకు పడిపోయినది. హద్దులు: తూర్పు: గుండా కృష్ణ మూర్తి మొ॥ వారి వైపు గల ఈ ఐటమ్ యొక్క సొంత గోడ - 48.6 అ॥లు, దక్షిణం: మండవ రమాదేవి గారి సొంత గోడ - 42 అ॥లు, పడమర: సొంటినేని వెంకట శివ శంకర కుమార్ మొ॥ వారి స్థలం - 48.6 అ॥లు, ఉత్తరం: మున్సిపల్ బజారు - 42 అ॥లు.,

తేది: 29-01-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని ప్రముఖ



శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద శివరాత్రి పర్వదినాన జరిగే త్రికోటేశ్వరస్వామి విశేషాలను వారికి వివరించారు. రాష్ట్ర పండుగ హోదా కలిగిన తిరునాళ్ళకు వేగంగా నిధులు మంజూరు చేయాలన్నారు. జాతర కార్యక్రమానికి 20 లక్షల మంది భక్తులు హాజరౌతారన్నారు. వారికి అవసరమైన రోడ్డు మార్గాలు, క్యూలైన్లు, మంచినీరు, భద్రతా ఏర్పాట్లు, ఇతర మౌళిక వసతుల కల్పనకు నిధులు అత్యవసరమని తెలియజేశారు. మరికొద్ది రోజులు మాత్రమే జాతరకు సమయం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధుల కొరకు అధికారులు ఎదురు చూస్తున్నట్లు తెలియజేశారు. కోటప్పకొండకు రావాల్సిందిగా మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆహ్వానించారు.

## రైతులకు వ్యవసాయంతో పాటు పశుపోషణ ప్రత్యామ్నాయం

**యడ్లపాడు, జనవరి 31, ప్రభాతవార్త :** రైతు సోదరులు వ్యవసాయంతో పాటు ప్రత్యామ్మాయంగా పశుపోషణ జీనాధారంగా చేసుకొంటే మరింత అర్ధికంగా అభివృద్ధి చెందాటానికి అవకాశం ఉంటుందని యడ్లపాడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వై రాధాకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఈ నెల 20వ తేది నుండి 31వ తేది వరకు నిర్వహిస్తున్న పశు అరోగ్య శిబిరాలలో భాగంగా చివరిరోజు శుక్రవారం జగ్గాపురం గ్రామంలో నిర్వహించిన పశు అరోగ్య శిబిరంలో అయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం పశుపోషకుల అభివృద్ధి లోభాగంగా అనేక సంక్షేమ పధకాలను ప్రవేశపెట్టిందని, కావున వాటిని



పశుపోషకులు సద్వినియోగ పర్చుకొని తమ అదాయ వనరులను పెంపొందించుకోవల్సిందిగా కోరారు. జగ్గాపురం వైద్యశాల వైద్యులు పి కిరణ్మయి అధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 196దూడలకు నట్టల నివారణ మందులు, 32పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, 42 పశువులకు చూడు పరీక్షలు, 18సాధారణ చికిత్సలు నిర్వహించి, 12కృత్రిమ గర్భదారణ ఇంజక్షన్లు ఇవ్వటం జరిగిందని, వీటితోపాటు 156 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సాయి గోపికృష్ణ, లిఖిత, గోపాలమిత్ర వరప్రసాద్, చక్రవర్తి పాల్గొన్నారు.

## రైతాంగ అభివృద్ధే లక్ష్యంగా కృషిచేసిన సోమేపల్లి : ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధికి, రైతాంగ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషిచేసిన వ్యక్తి దివంగత సోమేపల్లి సాంబయ్య



అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య 25వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడారు. రాజశేఖర్ స్వగృహం నుండి పెద్దఎత్తున ర్యాలీగా బయలుదేరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఉన్న సోమేపల్లి సాంబయ్య విగ్రహనికి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ రాజకీయాలను క్రమశిక్షణతో నడిపిన వ్యక్తి సోమేపల్లి సాంబయ్య అని అన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులవల్ల పేద ప్రజల గుండెలలో చిరస్థాయిగా స్ధానం సంపాదించుకున్నారని అన్నారు. సోమేపల్లి సాంబయ్య చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలోని ఏ ప్రాంతానికి వెళ్లినా కళ్లకు కట్టినట్లు కనపడ తాయని అన్నారు. రాజకీయ నాయకులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భావించే వ్యక్తి సోమేపల్లి సాంబయ్య అని కొనియాడారు. అనంతరం పట్టణంలోని సాంబశివనగర్, మండలంలోని తాతపూడి గ్రామంలోని సోమేపల్లి సాంబయ్య విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య, బేతంచర్ల రామకోటేశ్వరరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, గేరా లింకన్, బైరా వెంకటకోటి, ఎవియం సుభాని, మాజేటి నరేంద్ర, కరిముల్లా, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, సోమేపల్లి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త:** పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో వేంచేసియున్న వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్ధానంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా దేవస్ధానంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించగా దంపతులు ఈ హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజశేఖర్‌ను నిర్వాహకులు సన్మానించి



తీర్ధప్రసాదాలు అందచేశారు. అనంతరం పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై నగరోత్సవం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసంఘం గౌరవాధ్యక్షుడు గుర్రం సాంబశివరావు, అధ్యక్షుడు పసుమర్తి సూర్యం, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు, కార్యదర్శి రాచుమల్లు సూర్యారావు, కళ్యాణమండపం అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ ఎవి సురేష్‌కుమార్, చేవూరి కృష్ణమూర్తి, మాజేటి నరేంద్ర, గాంధిక్లబ్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు, కొత్తమాసు శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్యసంఘం, వాసవి సంఘాల నాయకులు తవ్వా నాగమల్లేశ్వరరావు, పొట్టి రత్నబాబు, అరవపల్లి సత్యనారాయణ, దామిశెట్టి నాగేంద్రం, వెల్లంపల్లి రవిశంకర్, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## చిప్స్ ఫార్మసీ కళాశాల్లో ఫార్మనెస్ట్ అంతర్జాతీయ సదస్సు

**గుంటూరు విద్య,జనవరి 31,ప్రభాతవార్త :** నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ పార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు కృత్రిమ మేధస్సు ద్వారా ఔషధ రూపకల్పన,అభివృద్ధి అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర పత్రికా ముఖంగా తెలియజేశారు.సదస్సు కళాశల ఆధ్వర్యంలో ఒప్పొరెంట్ ఫార్మా ఫెడరేషన్ మరియు ఐపిఏ ఏపి స్టేట్ బ్రాంచ్ సహకారలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం రెండు రోజులపాటు జరగనున్న సంగతి చెప్పారు.మొదటి రోజు జనవరి 30న వివిధ ప్లీనరీ సెషన్లతో ప్రారంభమై విద్యార్థిని,విదార్థుల యొక్క పోస్టర్ మరియు ఓరల్ ప్రజెంటేషన్ స్ జరుగుతాయన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటు కుమార్ ఏమ్,పాటిల్,ప్రత్యేకాతిథిగా డాక్టర్ టివి నారాయణ ప్రెసిడెంట్ ఏపి ప్రవేట్ ఫార్మసీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మరియు గౌరవాతిథిగా డాక్టర్ ఎం.వెంకట రమణ ఈసీ మెంబర్ ఫార్మసీ కౌన్సిల్ ఇండియా హాజరయ్యారు.డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కొత్తకొత్త టెక్నాలజీని తొందరగా అలవర్చుకోవాలని వాటి ద్వారా ఉన్నత స్థానాలను చేరుకోవాలని తెలియజేశారు.అంతేకాకుండా ఈ కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా ఏపి స్టేట్ బ్రాంచ్ వాళ్ళు ముఖ్యఅతిధులును,అతిధులను,కొత్తగా నియమితులైన పిసీఐ మెంబర్లను కూడా సన్మానించారు.

## శివరాత్రి ఏర్పాట్లపై సమావేశం

**గురజాల, జనవరి 31 ప్రభాతవార్త:** ఈనెల 26వ తేదీన మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని దైద అమరలింగేశ్వరస్వామి ఆలయంలో చేపట్టనున్న పనులపై శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అధికారులు సమావేశమయ్యారు. అటవీ, పంచాయతీ, ఆర్టీసీ, పోలీసు,



ఎక్సైజ్, దేవాదాయ శాఖ అధికారులు సమావేశమై పలు ఏర్పాట్లపై చర్చించారు. క్యూలైన్లు, స్నానాల ఘాట్ పరిశుభ్రత, పారిశుధ్యం, గజ ఈతగాళ్ల ఏర్పాట్లను చర్చించారు. ఈనెల రెండో వారంలో మరోమారు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ఈవో పూర్ణచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ, ఆర్డీవో మురళి, తహసీల్దార్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దుర్గి, జనవరి 31, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.రామయ్య, ఎఈ శ్రీశైలం తెలిపారు. దుర్గి, ధర్మవరం, ముటుకూరు, కోలగొట్ల 33/11 కెవి సబ్‌స్టేషన్ల పరిధిలో కొత్త లైన్లు వేయటం జరుగుతుందని అందుకుగాను ఆ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఆ పీడర్స్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌సంస్థకు సహకరించాలని వారు కోరారు.

## వేగవంతమైన రైల్వే ప్రయాణం కోసమే ఆధునీకరణ

### -తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** రైల్వే లైన్ల విస్తరణ, వేగవంతమైన, సుఖవంతమైన ప్రయాణం కోసం రైల్వే శాఖ రైల్వే లైన్ల విస్తరణతోపాటు రైల్వే గేట్ల స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ చెప్పారు.



మండల పరిధిలోని చింతలపూడి, నిడుబ్రోలు, ఆలూరు తాళ్ళపాలెం, ఆరెమండ రైల్వే గేట్ల స్థానంలో రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి, మాచవరం రైల్వే గేటు స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు గురువారం సబ్‌కలెక్టర్ ఈ గేట్లను పరిశీలించారు. అక్కడి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఒక్క ఆరెమండ గేటు వద్ద మాత్రమే రైతులు కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణాకి కేవలం 2.5మీటర్లు ఎత్తు మాత్రమే ఇవ్వడంతో తాము పొలాల్లో నుంచి తాము పండించిన ఉత్పత్తులు తీసుకొచ్చేందుకు ఇబ్బందిగా ఉంటుందని, అదీగాక పక్కనే కాలువ ఉండడంతో సాగునీరు సరఫరా కూడా ఇబ్బందిగా మారుతుందేమోననే అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్నట్లుగా ఉన్నప్పటికీ తమకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అయితే రైతులు సూచించిన విషయాలను ఉన్నతాధికారులు, ఇంజనీర్స్ దృష్టికి తీసుకెళ్ళి నిర్ణయం తీసుకొంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద నూతనంగా పెట్రోలు బంక్ ఏర్పాటుకు కూడా ఎన్‌ఓసి నిమిత్తం స్థలాన్ని పరిశీలించారు. మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, గ్రామ సర్వేయర్ అన్నవరపు లక్ష్మి పెట్రోలు బంక్ ఏర్పాటుకు సంబంధించిన స్థలానికి చెందిన వివరాలను సబ్‌కలెక్టర్‌కు వివరించారు. సబ్‌కలెక్టర్ వెంట తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగదాటి శ్రీనివాస్ తదితరులున్నారు.

## పండుగలా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**గురజాల, జనవరి 31 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం



అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడంపై ఆర్యవైశ్య సంఘ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ కమిటి సభ్యులు అమ్మవారి జెండాను ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘ నేతలు, కూటమి నేతలు అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించారు. గణపతిపూజ, కుంకుమ పూజతోపాటు ప్రత్యేక హోమాలు జరిపారు. ఆర్యవైశ్య మహిళలు భజనా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటి సభ్యులు పర్యవేక్షించారు. ముఖ్య అతిధిగా హాజరైన టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించారన్నారు. దీంతో రాష్ట్రమంతటా పండుగలా జరుపుకుంటున్నారన్నారు. ప్రతి ఆర్యవైశ్యునిగా అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు మాట్లాడుతూ అమ్మవారికి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరినీ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్ బొల్లయ్య, శరమాల హనుమంతురావు, నవులూరి పుల్లయ్య, ఆకుల పిచ్చయ్యగుప్త, చిన్ని శ్రీనివాసరావు, పెరుమాళ్ల ప్రభాకరరావు, ఆలయ పాలక మండలి అధ్యక్షుడు మూర్తి శ్రీనివాసరావు, కార్మదర్శి ఆత్మకూరు పుల్లారావు, కామిశెట్టి నాగేశ్వరరావు, గజవల్లి పెద కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**దుర్గి, జనవరి 31, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదాలతో ఆలయ చైర్మన్ యాగంటి వెంకటేశ్వర్లు, సిబ్బంది స్వాగతం పలికి అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ద్వారకా తిరుమల రావుకు ఘన సన్మానం

**మంగళగిరి,జనవరి 31,ప్రభాతవార్త :** ప్రజలందరితో స్నేహశీలిగా ఉంటూ అందరూ మెచ్చుకునేలా అందరి వాడిలా మెలిగి,శనివారం పదవి విరమణ చేయబోతున్న డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమలరావుకు,ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డిజిపి కార్యాలయంలో ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలసి,పుష్పగుచ్ఛాలు ఇచ్చి,దుశ్శాలువా కప్పి,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.కూటమి ప్రభుత్వం పోలీసు శాఖాధిపతిగ తిరుమలరావు ను నియమించిన తర్వాత గంజాయి డ్రగ్స్ వాడకందార్లపై గట్టినిఘా పెట్టారని,నేరాల సంఖ్యను గణనీయంగా తగ్గించారన్నారు.తను ఏ సంస్థకు అధిపతిగా ఉన్నప్పటికీ ఆ సంస్థలోని అవకతవకలన్నీంటిని ప్రక్షాళన చేసి,ఖచ్చితమై అభివృద్ధిని చూపించడం వారి నైజం అన్నారు.వారి సేవలలోని సమర్థత,నైపుణ్యతలను గుర్తించిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తిరిగి ఎపిఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి)గా నియమించాలను కోవడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.ద్వారకా తిరుమలరావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,రాష్ట్రానికి మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని శంకరరావు ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో వాసవీ కన్యపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** జై వాసవీ....జైజై వాసవీ....జై కన్యకా....జైజై కన్యకా అనే భక్తుల నినాదంతో స్వర్ణపురి పట్టణం మార్మోగిపోయింది. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో కన్నుల



విందుగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యజ్ఞవేదిక వద్ద శాంతి హోమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొని అగ్నిదేవునికి హోమ ద్రవ్యాలను అర్పించారు. లోకం అంతా సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో తులతూగాలనే సదుద్దేశంతో అర్చకస్వాములు వేదాశీర్వచనం చేశారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకొన్నారు. వాసవిక్లబ్ ఆధ్వర్యంలో దైవభక్తి గీతాలతో పట్టణంలోని పలు పురవీధుల్లో వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి పల్లకీ సేవ అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పల్లకీసేవలో వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్తూరి వంశీకృష్ణ, కార్యదర్శి పోలిశెట్టి విజయ్, కోశాధికారి గణేష్, వాసవిక్లబ్ జోన్ చైర్మన్ ఆకి కిషోర్, కొత్తూరి శ్రీనివాసరావు, తాటికొండ రామకృష్ణ, గోద్రేజ్ శివ, పద్మజ, భావనారాయణ, భక్తిపారాయణ సంఘం వారు పాల్గొన్నారు.దేవాలయం వద్ద భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

**నకరికల్లు, జనవరి 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఎంపిడిఓ జి.కాశయ్య, ఈవోపిఆర్‌డి కె.శివప్రసాద్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.20 లక్షల నిధులతో జరుగుతున్న పనులు నాణ్యతగా చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి సినిమాహాల్ బజారులో సిమెంట్ సైడ్ కాలువలు నిర్మించాలని నివాసితులు కోరుతున్నారని పేర్కొన్నారు. పల్లె పండుగ



కార్యక్రమంలో సి.సి.రోడ్ల పనులను పూర్తి చేస్తామన్నారు. కాగా స్థానికులు పనుల సందర్భంగా మంచినీటి పైపులైన్లు పగిలిపోయాయని, బంగ్లాగడ్డ ప్రజలకు మంచినీరు అందడం లేదని తెలిపరు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపిడిఓ ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి కె.శివప్రసాద్, ఏఈ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసింది శూన్యం : టిఎన్ఎస్ఎఫ్

**నరసరావుపేట టౌన్, జనవరి 31 ప్రభాతవార్త :** విద్యార్థుల కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని, వారికి ఫీజు పోరు చేసే అర్హత లేదని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు అన్నారు. జిల్లా తెలుగుదేశంపార్టీ



కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గడిచిన ఐదేళ్ళలో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. విద్యాదీవెన అంటూ తల్లిదండ్రుల చేత అప్పులు చేయించారని విమర్శించారు. ప్రచార ఆర్భాటం మినహా విద్యార్థులకు ఒరిగింది ఏమి లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు తెలియజేశారు. సమావేశంలో నాయకులు భార్గవ్‌సాయి, ఎం.వీరయ్య, చిన్నబాబు, అబ్దుల్లా పాల్గొన్నారు.

## ఘనంగా కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట

**వినుకొండ,జనవరి31,ప్రభాతవార్త:** మండలంలోని ఏనుగుపాలెం గ్రామం నందు శ్రీ కోదండరామస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటి సభ్యులు, వేదపండితులు మక్కెనకు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాతో సత్కరించి సన్మానించారు.



## పది విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**వినుకొండ,జనవరి31,ప్రభాతవార్త:** పట్టణంలోని విశ్వసాయి జూనియర్ కాలేజి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మహిళా ఉన్నత పాఠశాల నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో విశ్వసాయి కాలేజి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ యడవల్లి



శ్రీనివాస్‌శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లి, రిటైర్డ్ హెడ్మాస్టర్ అప్పరాజు నాగేశ్వరరావు, భాగవతుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉండి ప్రణాళికాబద్దంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని చెప్పారు.

## ఎమ్మెల్సీ పోలింగ్‌స్టేషన్ల పరిశీలన

**వినుకొండ,జనవరి31,ప్రభాతవార్త:** కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి నందు 4 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమీషనర్, సహాయ ఎన్నికల అధికారి సుభాష్‌చంద్రబోస్ శుక్రవారం వాటిని పరిశీలించారు.



## పట్టణంలో మోడ్రన్ పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు

**వినుకొండ,జనవరి31,ప్రభాతవార్త:** పట్టణంలోని సురేష్‌మహల్ రోడ్డు నందు నూతనంగా మోడరన్ పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సౌకర్యార్ధం పబ్లిక్ టాయిలెట్స్‌ను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




## శ్యాంసన్ కుటుంబ సభ్యులకు సిఎంఆర్ఎఫ్ నిధులు అందజేత

**అమృతలూరు జనవరి 31, ప్రభాతవార్త:** ఇంటూరు గ్రామానికి చెందిన గుమ్మడి శ్యాంసన్‌కు



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1,00,391లు మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆయన కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. శ్యాంసన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు, సర్జరీకి వైద్య ఖర్చుల నిమిత్తం అవసరమైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌ఓపి) చికిత్స కోసం బిల్‌ని ఎమ్మెల్యే ఆనందబాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించగా అక్కడ నుండి ఎల్ఓసి రూపంలో మంజూరైన మొత్తాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యాక్రమంలో టిడిపి నాయకులు సుబ్బయ్య ఉన్నారు.

## పెన్షన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహించరాదు

**నిజాంపట్నం, జనవరి 31, ప్రభాతవార్త:** వృద్ధాప్య, వికలాంగ, వితంతు తదితర పింఛన్ల పంపిణీని ఉదయం 5.30గంటలకల్లా ప్రారంభించాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పింఛన్ల పంపిణీపై జరిగిన రివ్యూ సమావేశంలో ఆమె మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో అలసత్వం వహించరాదన్నారు.



నూరుశాతం పంపిణీ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి రవిశంకర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**నిజాంపట్నం, జనవరి 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఎంఇఓ శోభాచంద్ అన్నారు. శుక్రవారం మండలంలోని మునిరేడుపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఓ 2 శేషుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థుల తెలివితేటలను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాబోధన పట్ల శ్రద్ధ వహించి, నూతన బోధనలు



తెలుసుకుని అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలు బోధిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. పెద్దూరులో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగవిరమణ చేసిన లక్ష్మీపార్వతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడిపశువుల పెంపకంలో మెళకువలు తెలుసుకోవాలి

**నిజాంపట్నం, జనవరి 31, ప్రభాతవార్త:** పశుపోషకులు, రైతులు పాడిపశువుల పెంపకంలో మెళకువలు తెలుసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఎడి కె నాంచారయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అడవులదీవిలో బాపట్ల జిల్లా శ్రీసత్యసాయి సేవా సంస్థల గ్రామ సేవావిభాగం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్యశిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దైనా అనుమానం ఉంటే వెంటనే తమ పాడిపశువులను



డాక్టర్‌కు చూపించి వైద్యం చేయించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు 100 జామ మొక్కలు, 100 నిమ్మ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమప్రియ,తుమ్మల శ్రీనివాసరావు, గోవర్ధనరావు, సాయిబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నాయకుని మృతికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి నివాళి

**నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన వినాయకాల కోటేశ్వరరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తి చేసి ధైర్యంగా ఉండాలని తెలిపారు. కోటేశ్వరరెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే



వారని తెలిపారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి అండగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి ఉన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పారిశ్రామిక సందర్శన

రొంపిచర్ల, జనవరి 31 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో పారిశ్రామిక సందర్శనను బిటెక్ విద్యార్థులకు శుక్రవారం నిర్వహించారు. జోసిల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను వారు సందర్శించారు. బిటెక్, డిప్లమో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జోసిల్ సంస్థ ఇంజనీర్లు సతీష్, పవన్‌లు విద్యార్థులతో మాట్లాడారు. బయోగ్యాస్ పవర్ ప్లాంట్ పని చేసే విధానం, సబ్బుల తయారీ గురించి తెలియజేశారు. పారిశ్రామిక క్షేత్ర సందర్శన వలన విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉంటుందని కార్యదర్శి షేక్.కరీమ్ మొహిద్దీన్ తెలిపారు. డైరెక్టర్ షరీఫ్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుండే విద్యార్థులకు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి సోమేపల్లి సాంబయ్య : కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త:** బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయడంతో దివంగత సోమేపల్లి సాంబయ్య బడుగు, బలహీన వర్గాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు.



శుక్రవారం దివంగత సోమేపల్లి సాంబయ్య 25వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమేపల్లి సాంబయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయరంగం వెన్నుముక అని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి సోమేపల్లి సాంబయ్య అని, దీనికోసం ఎంతో శ్రమించారని గుర్తుచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదురుగా ఉన్న దివంగత నాయకులు సోమేపల్లి సాంబయ్య, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద శంకరశ్రీనివాసన్, అద్దంకి అనిల్‌కుమార్, షేక్ మహ్మద్, షేక్ బుడే, శ్యాంబాబు, పిరాజు, కె పుల్లయ్య, కత్తిరాజు, పి పరదేశి, పి రవి, డి మరియదాసు, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, షేక్ నసిరుద్దిన్, షేక్ లాలూ సలాం, షేక్ ఖాజీబుడే, సాగి నరసింహరావు, సుంకర హరిబాబు,మిర్యాల వెంకటరత్నం, అంజిరెడ్డి, పోతుల శ్రీనివాసులు, కె సాంబశివనాయక్, అల్లం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని నిర్మాణానికి కేంద్ర నిధులివ్వాలి

### -సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బూరూగా వెంకటేశ్వర్లు

పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త: విభజనకు గురైన ఆంధ్రప్రదేశ్‌కు ప్రజోపయోగ రాజధాని నిర్మాణం జరగాలని, అందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బూరూగా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో జరిగిన జీపు జాతా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజోపయోగ రాజధాని కావాలని, అప్పుల రాజధాని కాదని పేర్కొన్నారు.



సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో ఈ నెల 1,2,3తేదీలలో జరుగుతున్న సందర్భంగా అమరావతి రాజధాని, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాజధానిని కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వం రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా మూడు రాజధానులతో ప్రజలను మోసం చేసిందన్నారు. భవిష్యత్తులో రాజధాని నిర్మాణ అంశంపై అనిశ్చితి తలెత్తకుండా సమగ్ర చట్టం తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలో ఉందని, టిడిపిపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నప్పటికీ కేంద్రంలోని మోడి ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి గ్రాంట్‌గా నిధులు కేటాయించలేదని విమర్శించారు. 30వేల కోట్ల రూపాయల అప్పులతో రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పూనుకొందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మకూరి రమేష్‌బాబు, సీపీఎం పార్టీ నాయకులు వై.నేతాజి, డి.లక్ష్మీనారాయణ, ప్రభుదాసు, రాంబ్రహ్మాచారి, షేక్ బాజి, ప్రజా నాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధూళిపాళ్ల శ్రీకృష్ణమూర్తి చిరస్మరణీయుడు : జక్కంపూడి సీతారామారావు

నాదెండ్ల,జనవరి31,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గ ప్రాంతంలో తొలి ఫోటోగ్రాఫర్‌గా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, నటుడిగా, సంగీత కళాకారుడిగా, వివిధ రంగాలలో విశేషంగా రాణించిన వ్యక్తి ధూళిపాళ్ల శ్రీకృష్ణమూర్తి అని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జక్కంపూడి సీతారామారావు అన్నారు.



మండలంలోని గణపవరం గ్రామంలో ధూళిపాళ్ల శ్రీకృష్ణమూర్తి శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం శ్రీకృష్ణమూర్తితో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు మాట్లాడుతూ శ్రీకృష్ణమూర్తి తొలితరం నాటికలు, నాటకాలలో వేషాలు వేసి నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి అని అన్నారు. శ్రీనివాస విజయలక్ష్మీ ప్రసాద్, వెంకటేశ్వరరావు, లక్ష్మీకాంతారావు, అనుమంచి సుజాత, ఎన్ చంద్రశేఖరరావులు శ్రీకృష్ణమూర్తితో తమకు ఉన్నటువంటి జ్ఞాపకాలను పంచుకున్నారు. సభను ఎవి శివయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జక్కంపూడిని కృష్ణమూర్తి కుటుంబసభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ముందుగా ధూళిపాళ్ల శ్రీకృష్ణమూర్తి, వెంకటసుబ్బమ్మ దంపతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మద్ది వెంకటేశ్వరరావు, ధనలక్ష్మీ సంస్థల డైరెక్టర్ పేర్ని వీరనారాయణ, సాదినేని హనుమంతురావు, గంగా శ్రీనివాసరావు, వలేటి లక్ష్మీనారాయణ, వలేటి హిమవంతరావు, శ్రీకృష్ణమూర్తి అభిమానులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై తహశీల్దారు కార్యాలయంలో సమీక్ష

మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త: కృష్ణా, గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం జరిగింది. రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.



కార్యక్రమంలో తహశీల్దారు కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ఎంపీడీఓ ఫణి కుమార్‌నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు. మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో ఫిబ్రవరి నెలకు సంబంధించి నిత్యావసర సరుకుల పంపిణీ గురించి మండల పరిధిలోని డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం జరిగింది. రేషన్ పంపిణీపై పలు సూచనలు చేశారు.

## వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వాసవిక్లబ్ సభ్యులు

**చిలకలూరిపేట, జనవరి31, ప్రభాతవార్త:** పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో వేంచేసియున్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ నిర్వాహకులు శుక్రవారం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.




ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఐతా ప్రసాద్, కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, కొత్తమాసు పూర్ణచంద్రరావు, శనగపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.86వేలు నగదు చోరి

**చిలకలూరిపేటటౌన్, జనవరి31,ప్రభాతవార్త:** ఫిబ్రవరి 1వతేదినుంచి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతుందన్న సందర్భంగా శుక్రవారం పాత మార్కెట్ విలువ చివరి రోజు కావడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్ల కోసం కొనుగోలుదారులతో నిండిపోయింది. ఇదే సమయంలో దొంగలు కూడా తమ చేతులకు పనిచెప్పారు. పల్నాడుజిల్లా నకరికల్లుకు చెందిన రైస్‌మిల్ వ్యాపారి చందోలు ప్రకాశరావు రిజిస్ట్రేషన్ కోసం వచ్చి కార్యాలయం ఎదుట కారులో రిజిస్ట్రేషన్ కోసం తెచ్చిన రూ86వేలు ఉంచి కార్యాలయం లోపలికి వెళ్లి వచ్చేసరికి దొంగలు కారు అద్దం పగులగొట్టి కారులో బ్యాగ్‌లోఉన్న రూ 86వేలు దొంగిలించారు. కారు అద్దం పగిలిఉండటంతో ప్రకాశరావు నిర్ఘాంతపోయి కారులోపల చూడగా బ్యాగ్ అదేవిధంగా ఉంది, దానిలో ఉన్న రూ86వేలు నగదు దోపిడికి గురిఅయినట్లు గుర్తించాడు. వెంటనే పట్టణ పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తహశీల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్‌కు సత్కారం

**చిలకలూరిపేట, జనవరి31, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న చిలకలూరిపేట తహసిల్దార్ షేక్ మహ్మద్ హుస్సేన్‌ను శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ మైనారిటి నాయకులు డాక్టర్ షేక్ హనీఫ్ తహసిల్దార్ కార్యాలయంలో కలిసి సత్కరించి అభినందించారు.



పేట నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరిగే అభివృద్ధిలో అధికారులందరూ భాగస్వాములు కావాలని డాక్టర్ హనీఫ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, టిడిపి నాయకులు షేక్ మొహిద్దిన్, షేక్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

**రెంటచింతల, జనవరి 31 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ కన్యకా పరమేశ్వరి భౌతిక దేహాన్ని విడిచి భగవంతునితో ఐక్యమైన రోజును పురస్కరించుకుని మండల కేంద్రమైన రెంటచింతలలో వాసవీ మాత ఆత్మార్పణ దదినోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక ఊజలు నిర్వహించారు. పల్లకీలో అమ్మవారి ఊరేగింపు జరిపారు. కార్యక్రమంలో కమిటీ ఛైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, ఆర్యవైశ్య మహిళలు తదితరులుపాల్గొన్నారు.



## వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పట్టు వస్త్రాలను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరి అమ్మవారు గుండ ప్రవేశం రోజున ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. నరసరావుపేటలో అమ్మవారి ఆలయానికి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఆర్యవైశ్య సోదరులతో పాటు ప్రతి రోజూ వందలాది మంది భక్తులు పూజాధి కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం గుండ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుందన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్ర పండుగగా ఈ రోజును ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## గురు-శిష్య సంబంధం దృఢంగా ఉండేందుకు కృషి చేయాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి అనేక మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత మల్లంపాటి వెంకటేశ్వర్లుకే దక్కుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీవిరమణ చేస్తున్న వెంకటేశ్వర్లు వీడ్కోలు సభలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడారు. ఉద్యోగులకు పదవీవిరమణలు సాధారణమేనన్నారు. ఉద్యోగ విరమణ చేసినవారు సమాజానికి అవసరమైన మేరకు ఉపయోగపడేవిధంగా కార్యక్రమాలను రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయుడిగా వెంకటేశ్వర్లు ఎన్నో ఎత్తు పల్లాలను చూసి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేశారన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ వద్ద విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేవిధంగా చూడాలన్నారు. ఏరంగలోనైన వారినైనా తయారు చేయాలంటే గురువుది ప్రధాన పాత్ర అన్నారు. శిష్యులు కూడా గురువులకు తగిన ప్రధాన్యత ఇవ్వాలని, తద్వారా గురు-శిష్య సంబంధాన్ని ధృఢంగా ఉండేవిధంగా చూడాల్సిన అవసరం సమాజంపై ఉందన్నారు. నేటి ఆధునిక యుగంలో గురుశిష్య సంబంధం అనేది ప్రధానమైనదన్నారు. అనంతరం వెంకటేశ్వర్లును దుశ్శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

**మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం ఫిబ్రవరి 2న నిర్వహించనున్నట్లు వైద్యులు గుర్రం రాజశేఖరరెడ్డి గురువారం తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే వైద్యశిబిరంలో ఈఎన్‌టీ పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. నరసరావుపేట కొండవీటి హాస్పిటల్ సహకారంతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాజశేఖరరెడ్డి తెలిపారు. మాచర్ల పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 7995521715, 9542007886 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.



## తాళాలు పగులగొట్టి చోరీ చేసే దొంగ అరెస్టు

**మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** మాచర్లపట్టణంలోని రోప్‌లైన్ కాలనీలో ఇళ్లతాళాలు పగులగొట్టి వస్తువులు చోరీ చేసిన నిందితుడురామ్‌నాయక్‌ను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ ప్రభాకరరావు తెలిపారు. నిందితుడు గత కొద్దిరోజులుగా పలు ప్రాంతాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లలోకి చొరబడి వెండి వస్తువులు, గ్యాస్‌సిలిండర్లు చోరీ చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితుడినిఅరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.

## జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మాచర్ల యువకుడి ప్రతిభ

**మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ వెయిట్ లిఫ్టింగ్‌పోటీల్లో మాచర్ల యువకుడు నీలంరాజు బంగారు పతకాన్ని సాధించాడు. పట్టణానికి చెందిన హనుమాన్ వ్యాయామశాలలో శిక్షణ పొందిన నీలంరాజు జాతీయస్థాయిలో అనేక పతకాలు సాధించి స్పోర్ట్స్ కోటాలో రైల్వేలో ఉద్యోగం పొందాడు.



నీలంరాజు గుంటూరు రైల్వేస్టేషన్లో క్లర్క్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖులు, వ్యాయామశాల సిబ్బంది నీలంరాజును అభినందించారు.

## ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

**కారంపూడి, జనవరి 31 ప్రభాతవార్త:** వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ నరసింహారావు, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరాలను రైతులు వినియోగించుకోవాలి

**కారంపూడి, జనవరి 31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చినగార్లపాడు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలని పశువైద్యాధికారి డా॥ డి.దిలీప్ అన్నారు. పశువులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు పోషకులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రీసర్వేకు రైతులు సహకరించాలి

**కారంపూడి, జనవరి 31 ప్రభాతవార్త:** మండలంలోని చినకొదమగుండ్ల గ్రామం నుంచి ప్రారంభించనున్న రీసర్వేకు రైతులు సర్వే అధికారులకు సహకరించాలని తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ శుక్రవారం తెలిపారు. జిల్లాలో 26 గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాగా చినకొదమగుండ్ల గ్రామం ఎంపికైందన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సర్వే సిబ్బంది గ్రామంలో రైతుల భూముల భూములకు హద్దులు చూపించాలని, శాశ్వత భూహక్కు కల్పించడం జరుగుందని తెలిపారు. గ్రామంలో రీసర్వే ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఫ్లెక్సీలో రీసర్వే ఉపయోగాలు వివరించడం జరిగిందని అన్నారు.



## దొంగిలించిన బంగారం కేసు విచారణ వేగవంతం

**నరసరావుపేట క్రైం, జనవరి 31 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో రెండు రోజుల క్రితం జరిగిన చోరీ సంఘటనపై విచారణ వేగవంతం చేశామని వన్‌టౌన్ ఎస్.ఐ. వంశీకృష్ణ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడంతో పాటు అవసరమైన సాక్ష్యాలు సేకరిస్తున్నామన్నారు. బస్టాండ్‌లో బాధితురాలు బస్సు ఎక్కుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆమె వద్ద ఉన్న పరుసును చోరీ చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో చోరీకి గురైన బంగారం విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందని ఎస్.ఐ. వంశీకృష్ణ తెలియజేశారు.

## ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ

**మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒకటో తేదీనేపంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో 105 మంది సిబ్బందితో 6382 మందికి సుమారు రూ.2 కోట్ల 80 లక్షల 27 వేలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 1వ తేదీన పింఛన్లు తీసుకోని వారు 3వ తేదీన ఇళ్ల దగ్గరకు వచ్చి పింఛన్లు పంపిణీచేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇంటి దగ్గర ఉండి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వాసవీ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాకుండా అభివృద్ధిలోనూ ముందుండేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో శ్రమిస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, కజ్జం సైదయ్య,



కంభంపాటి అనిల్, మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షుడు కొమెర దుర్గారావు, ఆలయకమిటీ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అధికారులు

మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ బూత్‌లను అధికారులు పరిశీలించారు. మాచర్ల పట్టణంలోని సెయింటాన్స్ బాలికోన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ 316, 317, 318, 319 కేంద్రాలతోపాటు,



విజయపురిసౌత్‌లోని 320వ పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఆర్ఈవీ ఫణికుమార్, ఎస్సై సంధ్యారాణి, వెంకటరమణ, వై.రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి కేంద్రీయ విద్యాలయానికి స్థల పరిశీలన

**మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** తాళ్లపల్లిలో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయానికి కేంద్ర అధికారులు, స్థానిక అధికారులతో కలిసి గురువారం స్థల పరిశీలన చేశారు. కేంద్ర బృందంలో న్యూఢిల్లీ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అడిషనల్ కమిషనర్ జీవీఆర్ నాథ్. హైదరాబాదు రీజనల్ అధికారి కేవీఎస్, మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ కేఎస్ఎన్ ప్రసాద్‌లు ఉన్నారు.



విద్యాలయానికి 12 సెంట్ల స్థలం కేటాయించినట్లు పేర్కొన్నారు. భౌగోళిక పరిస్థితులు, దూరం, విద్యుత్తు, నీరు వంటి మౌలిక వసతుల సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. తాత్కాలికంగా విద్యాలయం ఏర్పాటుకు మాచర్లలోని బాలుర ఉన్నత పాఠశాలనడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డి.గబ్బునాయక్, మాచర్ల తహశీల్దారు బి.కిరణ్‌కుమార్, ఫణికుమార్ నాయక్, విభీషణరావు, వైరఘుపతి, కేవై రాజు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే యరపతినేని ప్రత్యేక పూజలు

పిడుగురాళ్ల, జనవరి 31 ప్రభాతవార్త: పట్టణంలోని జానపాడు రోడ్డులో గల శ్రీవాసవీ



కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీ మేరకు కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నారన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులందరికీ సముచిత స్థానం కల్పిస్తూ వారికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నేతలు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి దేవాలయంలో వేలంపాటలు

**నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం వేలంపాటలు జరిగాయి. ఆలయ ఈవో నలబోతు మాధవిదేవి, పర్యవేక్షణ అధికారి బండి శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏడాది కాలానికి బహిరంగ వేలంపాటలో కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కును రూ.22,080లకు వెంకటరమణ గత ఏడాది కంటే రూ.89 వేలు అధికంగా పాడి కైవసం చేసుకున్నారు. కొబ్బరిచిప్పలకు సంబంధించి శ్యామ్‌ప్రసాద్ రూ.4,45000లకు పాడారు. అమ్మవారి చీరలు, జాకెట్ ముక్కల సేకరణకు రూ.ఒక లక్షా 45 వేలు వెంకటరమణ కైవసం చేసుకున్నారు. షేక్.మస్తాన్‌వలి పూలదండలు, విడిపూలు సరఫరా చేసేందుకు అనుమతి పొందారు.

## డిగ్రీ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థులకు మంచి మార్కులు

**నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త :** డిగ్రీ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థులకు మంచి మార్కులు



లభించాయని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శుక్రవారం తెలియజేశారు. ఏఎన్‌యూ ప్రకటించిన సెకండ్ బిఎస్సీ, సెకండ్ బికాం, థర్డ్ సెమ్ ఫలితాల్లో యూనివర్శిటీ స్థాయి మార్కులను తమ విద్యార్థులు సాధించారని వివరించారు. ఎస్.వి.కవిత 96.7 శాతం, అలేఖ్య 95 శాతం, వెంకట నాగలక్ష్మి 94 శాతం, నాగనిఖిల 94.3 శాతం, షేక్.మీరా 93 శాతం, వెంకట నాగమల్లేశ్వరి 93 శాతం, శివ హెప్సిబా 92.8శాతం, రాజేశ్వరి 91 శాతం, కరీష్మాబేగం 93.3 శాతం మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు అధ్యాపకులు సతీష్, యోగేశ్వరరావు, కోటేశ్వరరావులు విద్యార్థులను అభినందించారు.

## కార్యాలయం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

**నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త :** అమరావతి రజక ఐక్యవేదిక కార్యాలయాన్ని ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలని నాయకులు సత్యనారాయణ, ఉదయ్‌గిరి వెంకటస్వామిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రులు సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా వారు వినతిపత్రం అందజేశారు.



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో తమ సామాజికవర్గానికి చెందిన కొందరు కార్యాలయానికి వచ్చి దౌర్జన్యం చేశారన్నారు. ఫర్నీచర్‌ను పగులకొట్టడం జరిగిందన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయాలని రజక ఐక్యవేదిక తరపున కోరుతున్నామన్నారు. మంత్రులు సానుకూలంగా స్పందించి పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చారని నాయకులు ఉదయ్‌గిరి వెంకటస్వామి, సత్యనారాయణలు తెలియజేశారు.

## ఎంఎఎం కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**రొంపిచర్ల, జనవరి 31 ప్రభాతవార్త :** ఎంఏఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలను శుక్రవారం నిర్వహించారు. కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్ విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజర య్యారు. బెంగుళూరుకు చెందిన విస్టాండ్‌ఫర్ యు సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. విద్యార్థులకు వ్రాతపరీక్ష,



పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎనిమిది మంది ని ఉద్యోగాలకు ఎంపికి చేశారని కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలిపారు. వారికి వార్షిక వేతనం రూ.4 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, అధ్యాపకులు రవిశంకర్, రాధిక, ఫణిబాబు, సితార, నవీన్ పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన కమిషనర్, టిపిఓలకు ఘన సన్మానం

**సత్తెనపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :** పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న షమ్మీ గ్రేడ్-3 నుండి గ్రేడ్-2 స్థాయిగా పదోన్నతి పొందారు. ఇటీవలే రాష్ట్ర మున్సిపల్ ప్రధానశాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి. మున్సిపల్ కార్యాలయంలో



ప్రస్తుతం టిపిఎస్‌గా రిజ్వాన విధులు నిర్వహిస్తున్నారు. గురువారం కంట్రీ అండ్ ప్లానింగ్ కార్యాలయం నుండి రిజ్వానాను టిపిఎస్ నుండి టిపిఓగా పదోన్నతి పొందుతూ ఉత్తర్వులు అందాయి. విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ టిపిఓగా ఆమె వెళ్ళనున్నారు. మున్సిపల్ కమిషనర్ షమ్మీను, టిపిఓ రిజ్వానాను గురువారం కౌన్సిల్‌హాల్లో సచివాలయాల సెక్రటరీలు, అన్నిశాఖల అధికారులు, మున్సిపల్ ఉద్యోగులు పూలమాలలతో, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పడలి ఫణి నారాయణకు పద్మశ్రీ , ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కార ప్రధానం

**గుంటూరు కల్చరల్,జనవరి 31,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని అన్నమయ్య కళావేదిక మీద రామరాజు ఫౌండేషన్,రామరాజు ఇన్ఫా డెవలపర్ల నిర్వహణలో నిర్వహిస్తున్న వీణా ఝరీ కార్యక్రమంలో ఫిబ్రవరి 2వ తేది ఉదయం 8గంటల నుండి 9మంది వీణా విద్వాంసులు ఆర్.లక్ష్మీశ్రీనివాస్,అంపెరాయిని భారతీ దేవి,బి.వంశీకృష్ణ,అయ్యగారి సత్య ప్రసాద్ దంపతులు,శశిధర్, హేమలక్ష్మీ,కె.ఎస్.గోవిందరాజన్,బి.మధురిమల వీణా కచేరీలు జరుగుతాయని వీరికి మృదంగంపై సురేష్‌బాబు,బి.శ్రీరామ్ కె.అరవింద్,ఎం.హరిబాబు,కె.అనిల్‌కుమార్,ఆర్ బాల దినకర్ వాయిద్య సహకారం అందిస్తున్నారని సంస్థ అధ్యక్షులు రామరాజు శ్రీనివాస్ ఆలయ ప్రాంగణలో జరిగిన సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రి పద్మశ్రీ డాక్టర్ ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కార సభలో ప్రముఖ వీణా విద్వాంసులు పడలి ఫణి నారాయణకు ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కారంతో సన్మానం తర్వాత ఫణి నారాయణ వీణా కచేరీ జరుగుతాయని తెలిపారు.సమావేశంలో రామరాజు లక్ష్మీ శ్రీనివాస్ పాల్గొన్నారు.కార్యక్రమంలో అనేక మంది పుర ప్రముఖులు పాల్గొంటారని సంగీతాభిమానులు,కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## అమరావతి శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**అమరావతి, జనవరి 31 ప్రభాతవార్త :** పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం, ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకములు జరిపారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం 11 గంటలకు వాసవి మహాయజ్ఞం జరుగును తదనంతరం సాయంత్రం 6 గంటలకు ఆర్యవైశ్య మహిళా మండలి వారిచే సామూహిక కుంకుమార్చన లలితా సహస్రనామ పారాయణం జరుగును. ఈ కార్యక్రమాన్ని ఇంట్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపతో పాత్రులుకాగలరని కోరారు.



## అవసరం గుర్తించి స్పందించే సేవాభిలాషి తహశీల్దార్ గోపాలకృష్ణ

**తెనాలి, జనవరి 31 (ప్రభాతవార్త) :** విధి నిర్వహణలో ఉన్న అధికారులు కేవలం తాము నిర్వహించే విధులకే పరిమితం కాకుండా సమాజం పట్ల సేవాభావం, అవసరానికి అనుగుణంగా సాయం చేసే గుణం కొందరికే ఉంటుందని ఆ కొందరిలో మండల తహశీల్దార్ కేవీ గోపాలకృష్ణ తమ ఉనికిని చాటుకుంటున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా శుక్రవారం తనకు కొత్తపేటలోని మున్సిపల్ ఉన్నత బాలికల పాఠశాలకు వెళ్ళారు. ఆ సమయంలో విద్యార్థినులు, సామూహికంగా ఆరుబయట నేలపై కూర్చుని చదువుకుంటున్నారు. ఇది గమనించిన మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, బాలికల పాఠశాలలో విద్యార్థులు ఆ విధంగా నేలపై కూర్చోవడం పట్ల స్పందిస్తూ వెంటనే తమ సిబ్బంది చేత భారీ గ్రీన్ మ్యాట్ తెప్పించి, బాలికలు నేలపై కూర్చోకుండా గ్రీన్ మ్యాట్‌పై కూర్చునే అవకాశాన్ని కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు తహశీల్దార్ కె.వి.గోపాల కృష్ణ సేవా దృక్పథాన్ని ప్రశంశించారు. ఈ సందర్భగా తహశీల్దార్ కె.వి.గోపాల కృష్ణ మాట్లాడు తూ పాఠశాల విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించిన వారికి తన వంతుగా మెరిట్ బహుమతులు అందజేస్తామన్నారు. పాఠశాల బాలికలు తహశీల్దార్ గోపాలకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.



## రాజేష్ నాయుడుకు డాక్టరేట్

**కొల్లిపర,జనవరి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర సచివాలయంలో గ్రేడ్-6 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆరే రాజేష్‌నాయుడుకు కెఎల్ యూనివర్సిటీ విభాగం నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ విభాగంలో నోవెల్ అప్రోచెస్ ఫర్ డిటెక్షన్ ఆఫ్‌డిఎఫ్‌యు అండ్ బ్రెయిన్‌బ్యూమర్ త్రు ఇమేజ్ ఫ్యూజన్ అనే అంశంపై డాక్టరేట్ లభించింది.దీంతో శుక్రవారం రాజేష్‌నాయుడును డెమోక్రటిక్ అసోషియేషన్ ఆఫ్ గ్రామవార్డు సచివాలయం ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యనిర్వాహక అద్యక్షుడు బండి కళ్ళ సతీష్,పంచాయతీ కార్యదర్శులు దీనరాజు,రామ్మోహన్,రవిబాబు, ప్రదీప్,రాజేష్, మరియు సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసారు.



## ఉర్దూ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలి

**కొల్లిపర,జనవరి 31 ప్రభాతవార్త:** తమ మాతృభాష అయినటువంటి ఉర్దూ పాఠశాలను తెలుగు మీడియంలో విలీనం చేయటం ముస్లిం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని..తరతరాలుగా ఉర్దూ భాష ద్వారా విద్యను అందిస్తున్న ఉర్దూ పాఠశాల విలీనాన్ని వెంటనే రద్దు చేసి మా ఉర్దూ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలంటూ ముస్లిం నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేసారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర ముస్లింకాలనీలో ఆరు దశాబ్దాల నుంచి మాతృభాషయైన ఉర్దూ భాష ద్వారా విద్యనందిస్తున్న ఘన చరిత్ర కలిగినటువంటి ఉర్దూ పాఠశాలను రద్దు చేసి దానిని సమీపంలో ఉన్న తెలుగు మీడియం పాఠశాలలో విలీనం చేయటం పట్ల ముస్లిం నాయకులు,విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం ఆవేశాలు వ్యక్తం చేసారు.అనంతరం ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు సాల్మన్‌రాజు,ఝాన్సి లత,ఎంపీడీఓ పరిపాలనాధికారి ప్రతాపరెడ్డికి ముస్లిం నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని అందజేసారు.వినతి పత్రం అందించిన వారిలో షేక్ రఫీ,అహిజుల్లా,షేక్ అబ్దుల్లా,ఫఠాన్‌పిరోజ్‌ఖాన్, షేక్ మస్తాన్, షేక్ హేసాన్, షేక్ రహీమ్, షేక్ మౌళీభాషా,తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయ్..కటౌట్‌లు..బ్యానర్లు ఉండకూడదు

### -తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్ధ

**కొల్లిపర,జనవరి 31 ప్రభాతవార్త:** గ్రామాల్లో ఎక్కడా కూడా ఫ్లెక్సీలు,,కటౌట్‌లు..బ్యానర్లు ఉండటానికి వీల్లేదని తహశీల్ధార్ గుమ్మడి సిద్దార్ధ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయంలో మండల స్ధాయి అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పట్ట భద్రుల ఎన్నికలపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిద్దార్ధ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ,డిప్యూటి తహశీల్ధార్ ఉనప్పాల రాజేష్,ఈవోపిఆర్‌డి భార్గవ్,ఎఎస్‌ఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొల్లిపరలో ఘనంగా శ్రీవాసవీ అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం

**కొల్లిపర,జనవరి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపరలో శ్రీఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సంఘ అద్యక్షుడు అన్నవరపు రమేష్ ఆద్వర్యంలో శ్రీవాసవీ అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేసారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం

**గుంటూరు విద్య,జనవరి 31,ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించిన లైన్ క్లబ్ వారి సేవలు ఎంతో అభినందనీయమని ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి,ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి.ఖాశీం అన్నారు.చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లో గత 5రోజుల నుంచి రూ.5వేల వ్యయంతో 10వ తరగతి విద్యార్థులకు గుంటూరు లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వీరప్రకాష్ సహకారంతో అల్పాహారం అందించడం ఎంతో హర్షణీయమని,సేవా సంస్థల సహకారం ప్రభుత్వ పాఠశాలకు అందించడం ఎంతో అభినందనీయమన్నారు.గుంటూరు లయన్స్ క్లబ్ పట్టాభిపురం అధ్యక్షులు డాక్టర్ రాజేష్ రోషన్ మాట్లాడుతూ సేవా సంస్థలు పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అందులో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు.గుంటూరు లయన్స్ క్లబ్ పిఆర్వో వెంకట నరేష్ మాట్లాడుతూ 2013లో ఈ పాఠశాలకు అర్చి నిర్మించడం జరిగిందని,ఈ ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందన్నారు.దాతలకు ప్రధానోపాధ్యాయులు ఎం.డి.ఖాశీం కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉల్లాసంగా,ఉత్సాహంగా,ఆరోగ్యంగా ఉండాలి

### -విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** విద్యార్థులు ఎల్లప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద



ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. విజ్ఞాన్ బాల మహోత్సవ్- 2025లో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర లావు రత్తయ్య మాట్లాడుతూ చిన్నారులు మొబైల్ ఫోన్‌ను సాధ్యమైనంత తక్కువగా వినియోగించాలన్నారు. అదేవిధంగా జంక్‌ఫుడ్ తినకుండా సంప్రదాయ వంటలను మాత్రమే తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రౌండ్‌లో ఆటలు ఆడుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ చదువులో బాగా ఫోకస్ చేయాలన్నారు. విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్గఆ ఉన్నట్లయితే మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారని తెలిపారు. ఇలాంటి బాల మహోత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలనే విషయాలు తెలుస్తా యన్నారు. ఎవరైతే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారో వారే అందరికంటే ముందుగా జీవితంలో స్థిరపడతారన్నారు.

**కృషి చేసినవారే ఉన్నత స్థానాలకు:** జీవితంలో కష్టపడి పనిచేయడంతోపాటు బాగా కృషి చేసినవారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. మీ కలల సాకారానికి అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మీలో ఉన్నాయన్నారు. క్రీడలు శారీరక ఉల్లాసానికి కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయన్నారు. శారీరక, మానసిక దృఢత్వంతోపాటు స్నేహ సంబంధాలు మెరుగుకు క్రీడలు దోహందం చేస్తాయన్నారు. చదువుతోపాటు క్రీడలు, సృజనాత్మకత అంశాలపై ప్రావీణ్యం సాధించినప్పుడే సంపూర్ణ విద్యార్థులు అవుతారని పేర్కొన్నారు.

**పోటాపోటీగా క్రీడలు:** రాష్ట్రస్థాయి విజ్ఞాన్ బాల మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో



విద్యార్థులు నువావ్వ నేనా అన్నట్లుగా పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్ లో భాగంగా 100మీటర్లు, 400మీటర్లు, 800మీటర్లు పరుగు పందేలాను నిర్వహించారు. వీటితోపాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో,పుట్‌బాల్, టేబుల్ టెన్నీస్, చెస్ పోటీలను నిర్వహించారు. విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీలన్నీ కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. శనివారం ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్ళపట్టాలు పంపిణీ చేయాలి

**గుంటూరు విద్య,జనవరి 31,ప్రభాతవార్త :** సొంతింటి కల నెరవేరబోతుందని,కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇళ్ళ పట్టాల పంపిణీ చాలా హర్షదాయకమన్నారు.స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ పట్టాల పంపిణీ చేశాయని పైపైన చేసి చేతులు దులుకున్నిరన్నారు.కొంతమందికి ఇళ్ళ పట్టాలు ఎక్కడ వచ్చాయో తెలియని పరిస్థితి,రవాణా సౌకర్యం కూడా లేదన్నారు.ఎన్టీఆర్‌నగర్,సీతానగర్‌లు అలానే ఉన్నాయని అసంపూర్తిగా మిగిలిపోయాయి అని అన్నారు.సమావేశంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాక్ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు ప్రభాకర్ మాదిగ,ఒన్ టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్‌మాదిగ,ఒన్‌టౌన్ అద్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ టూటౌన్ అధ్యక్షులు ఇనుబర్ల సురేష్ మాదిగ,మహిళా అధక్ష్మురాలు శివమ్మ,ఉపాధ్యక్షులు కమలమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మసీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ రాకతో పెనుమార్పులు

**గుంటూరు విద్య,జనవరి 31,ప్రభాతవార్త :** చిప్స్ కళాశాల్లో అంతర్జాతీయ సదస్సు ముగింపు వేడుకలు శుక్రవారం జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలియజేశారు. ఔషధ తయారీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ పాత్ర దాని ప్రాముఖ్యత,అభివృద్ధి అనే అంశంపై ఈ కాన్ఫరెన్స ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ వి.వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిందని,జాతీయ అంతర్జాతీయ విద్యార్థిని విద్యారుథులు పాల్గొన్నారన్నారు .ముగింపు వేడుకలకు డాక్టర్ కె.వెంకటరమణ ప్రెసిడెంట్ ఏపిటిఐ,ఏపిస్టేట్ బ్రాంచ్ ముఖ్యఅతిధిగా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై అంకమ్మ చౌదరి ఏపిటిఐ ఏపిస్టేట్ బ్రాంచ్ సెక్రటరీ డైరెక్టర్ నరేంద్ర ఏపి టిఐ ఏపీ స్టే బ్రాంచ్ మరియు డాక్టర్ ఎం.ప్రసాదరావు ప్రిన్సిపాల ఎంఎఎం కాలేజీ ఆఫ్ ఫార్మసి అతిధులుగా హాజరయ్యారన్నారు. డాక్టర్ విద్యాధర మాటాడుతూ కార్యక్రమానికి జాతీయ అంతర్జాతీయంగా ఎంతోమంది కాంపిటీషన్స్ పెట్టడం జరిగిందన్నారు.కళాశాల్లో అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల యాజమాన్యం ప్రెసిడెంట్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,సెక్రటరీ డాక్టర్ సిఎస్ శ్రీనివాస్,ట్రెజరర్ రాయపాటి గోపాలకృష్ణ,ఇతర సభ్యులు అభినందించారు.




## చిరస్మరణీయుడు జాతిపిత మహాత్మాగాంధీ

**గుంటూరు కల్చరల్,జనవరి 31,ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన నాయకుల్లో అగ్రగణ్యుడు మహాత్మాగాంధీ అని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు.జాతిపిత వర్ధంతి సందర్భంగా శాఖా గ్రంధాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటుచేయబబడిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడుతూ సత్యం,అహింస,గాంధీజీ నమ్మే సిద్ధాంత మూలాలని,సత్యగ్రహం,సహాయ నిరాకరణ అతని ఆయుధాలని పేర్కొన్నారు.విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్ మాట్లడుతూ కొల్లాయికట్టి,చేత కర్రబట్టి,నూలు వడికి,మురికి వాడలు శుభ్రం చేసి అన్ని కులాలు,అన్ని మతాలు ఒక్కటే అని చాటిచెప్పన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీ అని కొనియాడరు.కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి,విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్,గుగ్గిలం సాయిబాబు,శివ,మంజుల,వంశీ,ఆనందరావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ అంతర్జాతీయ కళా ప్రదర్శనలో ఏఎన్‌యు విద్యార్థుల ప్రతిభ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 31,ప్రభాతవార్త :** ఏఎన్‌యులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలోతమ కళాప్రదర్శనలను ఇచ్చి ప్రతిభను నిరూపించుకున్నారు.ఇటీవల జాతీయస్థాయిలో కెమిల్ ఫౌండేషన్,కర్ణాటక యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ విజువల్ ఆర్ట్స్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఆర్ట్ క్యాంపు అండ్ ఎగ్జిబిషన్ లో ఏఎన్‌యు విద్యారుథులు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుంచి ఎంపిక చేసిన 120మంది కళాకారులు 5రోజులు హార్ట్ క్యాంప్‌లో చిత్రించిన చిత్రాలను ఈనెల 20నుంచి 26వరకు ముంబైలోని సుప్రసిద్ధ ఆర్థిక గ్యాలరీలో ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలో యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ చివరి ఏడాది విద్యార్థి సాధు సోని దాస్‌కు ప్రతిభ పురస్కారం లభించింది.అలాగే ఇటీవల ఒరిస్సా ప్రభుత్వం ఒరిస్సాలోని కోణార్క్‌లో ఉన్న చంద్రబాగ్ బీచ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ శాండ్ ఆర్ట్ ఫెస్టివల్‌లో 11దేశాల నుంచి 150మంది విద్యార్థులు సైకత శిల్పాల పోటీల్లో పాల్గొన్నారు.ఇందులో ఏఎన్‌యు విద్యార్థి వాటుపల్లి గోపిచంద్ వేసిన వేంకటేశ్వరస్వామి సైకత శిల్పం విశేషంగా ఆకట్టుకుంది.ఈ చిత్రానికి ప్రతిభ పురస్కారం లభించింది.ఈ సందర్భంగా ప్రతిభను కనబరిచి వర్సిటీకి కీర్తిప్రతిష్టలను పెంచిన సోనిదాస్,గోపిచంద్‌లను విసి ఆచార్య కె.గంగాధరరావు అభినందించారు.చాలా తక్కువ మంది కళాకారులు ఉన్న ఈ శాండ్‌ఆర్ట్ లో వర్సిటి విద్యార్థి ఉండడం అభినందనీయమన్నారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు సాధించి విశ్వవిద్యాలయ గుర్తింపును రెట్టింపు చేసినందుకు వారిని అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను అధ్యాపకులు దేవకాంత్,జాన్ రత్నబాబుల సూచనలు,సలహాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ విద్యార్థులను అభినందిస్తూ అమరావతి రాజధాని చరిత్రను కళారూపాలుగా రూపొందించాలని కోరారు.దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వేంకటేశ్వర్లు బహుమతులు పొందిన విద్యార్థులను ఫైన్ ఆర్ట్స్ విభాగం కళాప్రతిభను ప్రశంసించారు.కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్ దేవకాంత్,అధ్యాపకులు జాన్ రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో అధికారులు పోలింగ్ స్టేషన్ల పనితీరును పరిశీలించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నిడుబ్రోలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శుక్రవారం అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీరు, గాలి, వెలుతురు, వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనువుగా ఉందా..?లేదా..? అనే విషయాలను పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అనువుగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు కల్పిస్తామని చెప్పారు. ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మదహ జియావుల్ హక్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, పొన్నూరు రూరల్ సిఐ యాదల కోటేశ్వరరావు తదితరులున్నారు.



## ఘనంగా అమ్మవారి వార్షికోత్సవం

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దేటి అమ్మవారి ద్వితీయ వార్షికోత్సవం అంత్యంత భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అర్చకస్వాములు అమ్మవారికి విశేషార్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపైకి వేంచేపుచేసి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారికి భక్తులు నీటిని వారగా పోసి నారికేళాలు సమర్పించి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలని సూచించారు. ప్రజలందరినీ చల్లగా కాపాడాలని, పాడిపంటలతో తులతూగేవిధంగా చూడాలని అమ్మవారిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లంకపోతు పిచ్చిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### -మండల న్యాయసేవాధికార సంస్థ పుల్ అడిషనల్ చార్జి ఛైర్మన్

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** జిల్లా న్యాయసేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల మేరకు ఈ నెల 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ పుల్ అడిషనల్ చార్జి ఛైర్మన్ పవన్‌కుమార్ ఏకా కోరారు. స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కోర్టులో శుక్రవారం పోలీసు, ఎక్సైజ్‌శాఖ, ఆర్టీసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై చర్చించారు. పోలీసులు అధికారులు ముద్దాయిలకు అవగాహన కలిగించి కేసులను సామరస్యపూర్వకంగా, రాజీ మార్గంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా న్యాయవాదులతో కూడా సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని న్యాయవాదులకు సూచించారు. జడ్జి పవన్‌కుమార్ ఏకా అధ్యక్షతన జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల జయరాజు, విజయ్‌కుమార్, యన్.శ్రీనివాసరావు, బొనిగల అంకమ్మరావు, మల్లెల ఈరేసు, ఎంపిఆర్ విఠల్ ప్రసాద్, సదానందరావు, బేతాళ ప్రకాశరావు, వి.రాంబాబు, ఆర్టీసి డిపో మేనేజర్ అజితకుమారి, కోర్టు సూపరింటెండెంట్ మల్లంపాటి హరీష్‌బాబు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఓలీవల ప్రార్థనా మందిరం వార్షికోత్సవం

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని గరువుపాలెం గ్రామంలోని ఓలీవల ప్రార్థన మందిరం 22వ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రార్థనా మందిర నిర్వాహకులు ఆధ్యాత్మిక చింతనతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమందికి చేయూనివ్వడం అభినందనీయమన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో తాను పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా మాట్లాడుతూ పేదలకు దుప్పట్లు పంపిణీ చేసేందుకు సంస్థ ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. పేదలను ఆదుకొనేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, మండల ప్రధానకార్యదర్శి అనంత లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిపి ఖాదర్‌బాషా, ఎంపిటీసి సభ్యులు సూరగాని గోవిందు, మేడికొండూరు నరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పొలిటికల్ పార్టీలతో సమావేశం

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మాట్లాడుతూ కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈ నెల మూడవ తేదీన నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మూడవ తేదీ నుంచి పదోతేదీ లోపు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్లను స్వీకరిస్తారని చెప్పారు. 11వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారన్నారు. 13వ తేదీ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చున్నారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి మూడవ తేదీన లెక్కింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. సమావేశాలు, సభలు నిర్వహించుకోవాలంటే ముందుకు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకులు గుర్తెరిగి ఉండాలన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ హసన్ అహమ్మద్, సిరాజ్, సయ్యద్‌లాల్, పార్టీలనాయకులు మాదల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలుగా డాక్టర్ రూత్‌రాణి

**పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పట్టణానికి చెందిన డాక్టర్ నల్లమోతు రూత్‌రాణిని నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. రూత్‌రాణి పొన్నూరు మునిసిపల్ ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు. తొలి నుంచి వైస్ రాజశేఖరరెడ్డి అభిమానులుగా ఉన్న ఈ కుటుంబం, వైఎస్సార్ తదనంతరం వైఎస్సార్ తనయుడు స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహించారు. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంలో కూడా ఈమెను బాపట్ల నియోజకవర్గ పరిశీలకురాలుగా పార్టీ నియమించింది. పార్టీ కార్యక్రమాలను తు.చ తప్పకుండా నిర్వహిస్తుండడంతో రూత్‌రాణి సేవలను పార్టీకి అవసరమని భావించి జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించింది. ఈ సందర్భంగా రూత్‌రాణి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, 2029లో జరిగే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తనకు పదవికి కృషి చేసిన పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. రూత్‌రాణికి పదవి రావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఉండడంతోపాటు ఆమెకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నారు.



## పర్యావరణ పరిరక్షణకు జూట్ వస్తువులు ఉత్తమం

**గుంటూరు విద్య,జనవరి 31,ప్రభాతవార్త :** ఉపాధి,పర్యావరణ రక్షణ కోసం అందరూ జ్యూట్‌తో తయారు చేసిన వస్తువులను వాడాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్త టి.వి.రావు కోరారు.స్థానిక చుట్టుగుంట లోని ల్యాంప్ సంస్థ కార్యాలయంలో జ్యూట్ బ్యాగుల తయారీ ఉచిత శిక్షణా కేంద్రం ప్రారంభించడం జరిగింది.కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన టివిరావు మాట్లాడుతూ ప్రతి మహిళా ఇలాంటి ఉచిత శిక్షణ ద్వారా ఉపాధి పొంది కుటుంబ అభివృద్ధిలో తోడ్పాటు అందించాలన్నారు.ఉచిత శిక్షణా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ల్యాంప్‌సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ మాట్లాడుతూ ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్త స్థాయికి ఎదగాలన్నారు.ఈ జ్యూట్ బ్యాగుల శిక్షణా కేంద్రం ఉదయం 10నుండి మధ్యాహ్నం 1గంటవరకు అనుభవజ్ఞులచే సుమారుగా 15రకాల తయారీలో ఉచిత శిక్షణ రెండు నెలలు ఇవ్వబడుతుందని,తర్వాత ఉపాధి కూడా చూపబడుతుందని,ప్రతి మహిళా సంపాదనలో ఉన్నతమైన స్థితిలో చూడటమే ల్యాంప్ సంస్థ లక్ష్యమని మరియు స్థానిక వాడకాన్ని తగ్గించి రాబోయే తరాలకు ఉపయోగకరంగా ఉండే ప్రకృతిని తయారుచేయాలన్నారు.ల్యాంప్ సంస్థ ప్రతినిధి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక మహిళలు ఈ ఉచిత జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ పొంది ఉపాధి రంగంలో ముందుండాలన్నారు.నల్లపాడు మాజీ సర్పంచ్ విప్పర్ల విజయభాస్కర్ మాట్లాడుతూ చిన్నచిన్న వ్యాపారాల రంగంలో మహిళలు ముందు వరుసలో ఉండి కుటుంబ అవసరాలు తీర్చుకోవాలని అన్నారు.ఈ ఉచిత బ్యాగుల శిక్షణ ప్రతి బ్యాచ్ రెండు నెలలు కొనసాగుతుందని పాల్గొనదలచిన వారు బాజి 9912402364 మొబైల్ నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్ దాసరి ఆమని,ల్యాంప్ సంస్థ ప్రతినిధులు షేక్ బాజీ,మంగయ్య,శ్రీవల్లి,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

01-02Pg5exHMNWJQET.qxd:01-02Pg5exHMNWJQET.qxd 01/01/01 9:19 AM Page 1



# ఒకరోజు వాహనసేవలకు సిద్ధం !



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న మంగళవారం రథసప్తమి పర్వదినం సందర్భంగా ఒకేరోజు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఏడువాహనాలపై ఊరేగనున్నారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు జరిగే ఈ వేడుకలకు 2లక్షలమందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనావేసి తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లపై శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. టిటిడి బోర్డుసభ్యులు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ మణికంఠచందోలు,టిటిడి సిపిఆర్‌ఒ డాక్టర్ తలారిరవి తదితర అధికారులతో గంటన్నరకుగాపై సమీక్షించారు. అనంతరం ఛైర్మన్ నాయుడు వివరాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఫిబ్రవరి 4వతేదీ రానున్న మంగళవారం సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని మలయప్పస్వామి ఉత్సవమూర్తి ఉదయం 5.30గంటలకు తోలివాహనసేవగా సూర్యప్రభపై ఆలయమాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఆ రోజు ఉదయం 6.44గంటలకు సూర్యోదయం కానున్నందున సూర్యకిరణాలు స్వామివారిపై ప్రసరిస్తాయన్నారు. అనంతరం ఉదయం 9గంటలకు చిన్నశేషవాహనం ఇలా రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలు ఉంటాయన్నారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్‌పిఎఫ్, ఆక్టోపస్, విజిలెన్స్ బలగాలు భద్రతాపరంగా, సేవలకు సిద్ధంగా ఉంటారన్నారు. దాదాపు 3లక్షలమంది లోపు భక్తులు రావచ్చని అంచనాతో అన్ని ఏర్పాట్లు తీసుకున్నామన్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులనునియవిస్తున్నా మన్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని, అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నారు. భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన చర్యలు తీసుకున్నారు. 8లక్షల లడ్డూలు అదనంగా నిల్వఉంచడం జరుగుతుందన్నారు.

**- సీనియర్ అధికారులతో మాడవీధుల్లో పర్యవేక్షణ**
**- సమన్వయంతో మెరుగైన భద్రతా ఏర్పాట్లు**
**- అత్యవసర సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**

**- 4న అన్ని దర్శనాలు రద్దు:** 4వతేదీ మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశామని ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 3వతేదీ నుండి 5వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు. తిరుమలలో ఎల్‌ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేసి వాహనసేవలను ప్రత్యక్షప్రసారం చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారం అందించేందుకు పబ్లిక్ అడ్రసింగ్ విధానం కూడా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

**- ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** 4వతేదీ ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవ చివరగా ముగుస్తుంది.

**- పుష్కరిణిలో పటిష్ట భద్రత:** ఏడువాహనసేవల్లో భాగంగా 4వతేదీ మధ్యాహ్నం చక్రస్నానం జరుగుతుంది. పుష్కరిణిలో భక్తులు పెద్దసంఖ్యలో పవిత్ర స్నానాలాచరించే అవకాశం ఉడంటంతో ఎన్‌డిఆర్‌ఎఫ్, గజ ఈత గాళ్ళను సిద్ధంగా ఉంచడం జరుగుతుందని ఇఒ శ్యామలరావు తెలిపారు.



## డా.ప్రభావతికి సుప్రీంలో ఊరట

### డి.స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు

**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్, ఎంపీగా ఉన్న సమయంలో రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. హైకోర్టు తీర్పుపై సుప్రీం ధర్మాసనం స్టే విధించింది. అయితే విచారణకు సహకరించాలని ప్రభావతిని ఆదేశించింది. ఈ కేసులో నిందితురాలిగా ఉన్న ప్రభావతికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. కేసు విచాణ దశలో ఉన్నందున ఆమె దాఖలు చేసిన యాంటిసిపేటరీ బెయిల్‌ను మంజూరు చేయడానికి హైకోర్టు తిరస్కరించింది. అంతకు ముందు గుంటూరు జిల్లా కోర్టుకు ఆమె ముందుస్తు బెయిల్ పిటిషన్ తోసిపుచ్చింది.ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో ఆమె సవాల్ చేశారు. ప్రభావతి పిటిషన్ ను జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారించింది.రఘురామ ఈ కేసులో కెవియట్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో తన వాదనలు వినాలను ఆయన తన న్యాయవాది ద్వారా కోర్టును అభ్యర్థించారు.వీటిని పరిశీలించిన ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఆ తర్వాత 2 వారాల్లో రిజాయిండర్ దాఖలు చేయాలని పిటిషనర్‌ను ఆదేశించింది. విచారణకు డాక్టర్ ప్రభావతి హాజరుకావాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. తదుపరి ఉత్తర్వుల వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చిన ధర్మాసనం, 4 వారాలకు విచారణను వాయిదా వేసింది. రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఏ5గా ప్రభావతి ఉన్నారు.

## క్షతగాత్రులకు సాయం అందించేవారికి.. నగదు బహుమతులు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**తిరుపతి హెల్త్, జనవరి 31 ప్రభాతవార్త :** క్షతగాత్రులకు సాయం అందించే వారికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్విమ్స్ సర్కిల్‌లో జిల్లా రవాణాశాఖాధికారి కొర్రపాటి మురళీ మోహన్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికానాజ్, రహదారి భద్రతా విభాగ వైద్యురాలు డాక్టర్ పూజవాణి ఉపాధ్యాయ గుడ్ సమారిటన్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రహదారి ప్రమాదాలు జరిగినపుడు క్షతగాత్రులని తక్షణమే వైద్యశాలకు తరలించే ప్రక్రియలో సహాయ పడే ఒక మంచి సమారిటన్‌ను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా బహుమతి రూపంలో రూ. 5వేలు నగదులో పాటు ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి తెలియజేశారు. అంతే కాకుండా వారికి పోలీస్, న్యాయం సాయం అందిస్తామని మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ అన్నారు. వైద్యురాలు పూజా వాణి జయరాం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన మొదట గంట అంటే గోల్డ్ అవర్‌లోపు బాధితులకి సరైన వైద్య చికిత్స అందితే ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. ఈ సందర్భంగా పాత మెటర్నిటీ ఆస్పత్రి నుంచి స్విమ్స్ ఆస్పత్రి వరకు జిల్లా ప్రధాన వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ సిబ్బందితో ప్రచార ర్యాలీని నిర్వహించారు.

## 'న భూతో నభవిష్యత్' అన్నట్లుగా శివరాత్రి ఉత్సవాలు

### ముగ్గురు మంత్రులతో సమీక్ష - దక్షిణ భారత్ సిఎంలకు ఆహ్వానం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త** శ్రీకాళ హస్తీశ్వరుని శివరాత్రి బ్రహ్మోత్సవాలు - న భూతో నభ విష్యత్తు' అన్నట్లుగా నిర్వహించ నున్నామని ఎంఎల్‌ఏ వెల్లడించారు.ఇక్కడి పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ళ పాటు రహస్యంగా కొట్లు వెచ్చించి నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అవకతవకలు,అవినీతి చోటు చేసుకుందన్నారు.కానీ ఈ ఏడాది ఓ వైపు అభివృద్ధి మరో వైపు శివరాత్రిని జవాబుదారి తనం పారదర్శకతతో నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నామన్నారు. శనివారం జిల్లా ఇన్‌చార్జి, రెవెన్యూశాఖమంత్రి సత్యకుమార్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు విచ్చేస్తున్నారని అంతే కాకుండా శివరాత్రిపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. నలుగురు సిఎంలు అయిన నారాచంద్రబాబు నాయుడు, తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి, తమిళనాడు సిఎం స్టాలిన్, మహారాష్ట్ర సిఎంలను ప్రత్యేకంగా కలవడంతో పాటు కేంద్రంలో ప్రధాని మోడీ, అమిత్‌షా, ఇతర మంత్రులను ప్రత్యేకంగా కలసి శివరాత్రులకు ఆహ్వానించడంతో పాటు సినీనటుడు అమితా బచ్చన్, చిరంజీవి, నాగార్జున, వెంకటేష్‌లను ఆహ్వానిస్తామన్నారు. శివరాత్రికి రూ.500 టిక్కెట్టులను రూ.200లకు స్థానికులకు ఇస్తామన్నారు. రెండు రోజులు స్థానికులకు ఆధార్‌కార్డుతో ఉచిత దర్శనం కల్పించనున్నా మన్నారు. నారాలోకేష్ ఇచ్చిన మాట ప్రకారం వాట్సాప్ ఈగవర్నెన్ అందుబాటులోకి తెచ్చి ఇందులో 161 సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. శివరాత్రికి ఇప్పటికే ముంబాయి, డిల్లీనుంచి లైటింగ్‌లు తెప్పిం చామని హైదరాబాదు నుంచి పూలడెకరేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 1వ గేటు నుంచి రూ.200 టిక్కెట్లు పొందిన భక్తులు, 3వ గేటు నుంచి రూ.500 టిక్కెట్లు తీసుకున్న భక్తులు, 4వ గేటు నుంచి విఐపిలకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. విఐపిలతో పాటు నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. వృద్ధులు, చిన్నారుల తల్లిదండ్రులు రూ.200 టిక్కెట్టు తీసుకున్నా వారిని రూ.500లుతో పంపిస్తామన్నారు.

**వ్యవసాయానికి ప్రాధాన్యత:ప్రాజెక్టుల పూర్తికి చర్యలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే ఎస్ఎస్‌కెనాల్‌పూర్తి, మల్లెమడుగు, స్కిట్‌లు మూడు సంవత్సరాల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. బెల్ ప్రాజెక్టులు అమలు చేయడమే లక్ష్యం అన్నారు. గ్రామాల్లో స్మశానాలకు దారులు ఏర్పాటు చేసి అక్కడ బోరు, ప్రహరీగోడ అందబాటులోకి తెస్తామన్నారు. రూ.22లక్షలతో కళ్ళిపూడి వద్ద ఉన్న తెలుగుగంగ కాలువపై బ్రిడ్జి ఏర్పాటు చేస్తామన్నారు. మరో రెండు మూడు రోజుల్లో ఇందుకు టెండర్లు పిలుస్తామన్నారు. శివం టు శివం రోడ్డుకు త్వరలోనే టెంకాయకొడుతామన్నారు. చకచకా శివరాత్రి పనులు చేస్తున్నామన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన సివిల్ సప్లై కమిషనర్ సౌరభ్ గౌర్ ఐఎఎస్

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సౌరభ్ గౌర్ ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఈ సమావేశంలో సచివాలయంలోని రెండో బ్లాక్‌లో ఉన్న మంత్రి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పౌరసరఫరాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించడం నాణ్యమైన సేవలను ప్రజలకు చేరువ చేయడం వంటి అంశాలపై చర్చించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజలకు నాణ్యమైన మరియు పారదర్శక సేవలు అందించేందుకు పాలనలో సమర్థతను పెంచాలని సూచించారు. కమిషనర్ సౌరబ్ గౌర్ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సీమలో రైల్వే జిఎం విస్తృత తనిఖీలు

**గుంతకల్లు రైల్వే,జనవరి 31,ప్రభాత వార్త** దక్షిణ మద్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ గుంతకల్లు రైల్వే డివిజన్‌లో రాయలసీమ జిల్లాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. వార్షిక తనిఖీలలో భాగంగా ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం గుంతకల్లు డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తాతో పాటు జోన్,డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి ఆయన తిరుపతి,తిరుచానూరు,రాజంపేట,కడప రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. తిరుచానూరులో రైల్వే సిబ్బంది సౌకర్యార్థం నిర్మిస్తున్న రైల్వే కళ్యాణ్ మండపాన్ని ఆయన శంకుస్థాపన చేశారు. పలుచోట్ల రైలు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం గుంతకల్లు చేరుకొని సంబంధిత ఉన్నతాధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించి ఆర్థిక సంవత్సరం ముగింపుకు మరో రెండు మాసాలే ఉన్నందున నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. అదనపు డిఆర్‌ఎం సుధాకర్,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు శ్రీనివాస్, మనోజ్, శ్రావణ్‌కుమార్, మురళీకృష్ణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సీమలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే జీఎం జైన్

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు భారీ విరాళం



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దాత లు పలు పథకాలు, ట్రస్ట్‌లకు భారీమొత్తంలో విరాళాలను అందిస్తున్నారు. శుక్రవారం ఉదయం తమిళనాడు చెన్నైకి చెందిన క్యాపిటల్ కంపెనీ ఎండి,సిఇఒ వెంకటేశ్ కన్నప్పన్ టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఒకకోటి రూపాయలు విరాళాల డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## తొక్కిసలాట ఘటనలో గాయపడిన బాధితురాలికి పరిహారం అందజేత



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్త ప్రతినిధి:** పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చి తిరుపతిలో 8వతేదీ జరిగిన తొక్కిసలాటలో గాయపడి కోలుకున్న బాధితురాలికి టిటిడి ఆర్థిక పరిహారాన్ని అందజేసింది. కడపజిల్లా వీరనాయనపల్లి మండలం సర్వరాజుపేటకాలనీకి చెందిన జి.శైలజ 8వతేదీ జరిగిన తొక్కిసలాటలో గాయపడింది. వైద్యచికిత్సలనంతరం కోలుకుంది. ఆమెకు శుక్రవారం తిరుమలలో జరిగిన పాలకమండలి సమావేశానికి ముందు క్యాంపు కార్యాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,బోర్డుసభ్యులు జ్యోతులనెహ్రూ, శాంతారాం 2లక్షల రూపాయలు డిడిని ఆమెకు అందజేశారు.

## అసౌకర్యం లేకుండా సాఫీగా ప్రవేశనిష్క్రమణ మార్గాలు

### - భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు



**తిరుమల,జనవరి 31ప్రభాత వార్తప్రతి నిధి:** సూర్య జయంతి పర్వదినం ఫిబ్రవరి 4వతేదీ రానున్న మంగళ వారం రథసప్తమిన ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి భక్తులకు కటాక్షించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ మాఢవీధుల్లో ఏడువాహనాల వీక్షణకు 3లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున గ్యాలరీల్లోకి సాఫీగా ప్రవేశించేలా ,తిరిగి వెలుపలకు వెళ్ళేలా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగింది. మాఢవీధుల్లో అత్యాధునిక సౌకర్యాలతో జర్మన్‌షెడ్లు నిర్మించారు. అందులో అత్యవసర మరుగుదొడ్లు సదుపాయం, అగ్నిమాపక నివారణ పరికరాలు, పోలీసు,విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలతో భద్రతను పర్యవేక్షిస్తారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.25లక్షలమంది భక్తులు వేచివుండే అవకాశం ఉంది.

వీరందరినీ మంగళవారం వేకువజాము నుండే మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు ,అత్యవసరగేట్లను శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నర్సిరెడ్డి,పనబాకలక్ష్మి, జ్యోతులనెహ్రూ, ఆనంద్‌సాయి. ఎంఎస్‌రాజు, శాంతారామ్, నరేశ్, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ మణికంఠచందోలు, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, సిఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి తనిఖీ చేశారు. గత అనుభవాలను, అపశృతులు,విషాదఘటనలను దృష్టిలో ఉంచుకుని రథసప్తమికి పటిష్టంగా ఏర్పాట్లు చేయడంతోబాటు భక్తుల నియంత్రణపై సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. భక్తులు గ్యాలరీల్లోకి చేరుకున్న తరువాత నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,కాఫీ పంపిణీ, మరుగుదోడ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గ్యాలరీల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఛైర్మన్ నాయుడు అధికారులను ఆదేశించారు.

## అప్పులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి:

### వైఎస్సార్‌సి అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్



**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడు నెలల్లో చేసిన రూ.1.19 కోట్ల అప్పులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేసి, ఆ అప్పు ఎలా ఖర్చు చేశారో చెప్పాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కాకుమాను రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆ బాధ్యత కచ్చితంగా సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ఉందని ఆయన తేల్చి చెప్పారు. రాజకీయాల్లో తనంత అనుభవజ్ఞుడు లేడని చెప్పే చంద్రబాబు ఎన్నికల ముందు గొప్పగా ప్రచారం చేసిన సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకుండా సాకులు చెప్పడం సరికాదని స్పష్టం చేశారు. కరోనా సంక్షోభంలో ఎలాగైతే వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను కొనసాగించారో అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు పని చేయాలని సూచించారు. పథకాలు అమలు చేయబోమని చంద్రబాబు చెబుతున్నా పవన్‌కల్యాన్ తేలు కుట్టినా దొంగలా సైలెంట్‌గా ఉండటానికి కారణమేంటని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కాకుమాను రాజశేఖర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో చంద్రబాబు తన చేతగాని తనాన్ని కప్పి పూచ్చుకోవడానికి అభూత కల్పనలతో అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు.కేవలం ఏడు నెలల కాలంలో ప్రజలు చంద్రబాబు చేతిలో మరో సారి మోసపోయామనే ఆవేదనతో ఉన్నారన్నారు.ఇప్పటి ప్రభుత్వం అప్పులు భారీగా ఎందుకు చేస్తుందో కచ్చితంగా ప్రజలకు తెలియాల్సి ఉందన్నారు.

## విత్తు ఒక్కటే.. మొక్కలు మూడు!



**అంబాజీపేట,జనవరి 31, ప్రభాతవార్త:** భూమిలో పాతిన విత్తు ఒక్కటే.. కాని ఆ విత్తు నిండి మొలిచిన మొక్కలు మూడు.. సాధారణంగా ఒక కొబ్బరి కాయ నుండి ఒక మొక్క మాత్రమే మొలుస్తుంది.కొన్ని సందర్భాలలో రెండు మొక్కలు కూడా మొలుస్తుంటాయి. అదే కొబ్బరికాయకు మూడు మొక్కలు మొలిచి మరింత ఆశ్చర్యపర్చింది.అలాంటి ఆశ్చర్యానికి వేదికయ్యింది స్థానిక పశువుల సంత సమీపంలోని హడ్కో కాలనీ శివారులో ఉన్న సూదాబత్తుల శ్రీనివాసరావు వ్యవసాయ క్షేత్రం.శ్రీనివాసరావు తన కొబ్బరి తోటలో చెట్ల నుండి రాలి పడిన కొన్ని కొబ్బరికాయలను పాతిపెట్టారు. పాతిన మూడు నెలలకు చూడగా ఒక కొబ్బరికాయ నుండి మూడు మొక్కలు మొలిచినట్లు గుర్తించారు. స్థానికులు సమాచారంతో కొబ్బరి మొక్కలను ఆసక్తిగా తిలకించేందుకు రైతులు, స్థానికులు వస్తున్నారు.ఈ విషయంపై స్థానిక కొబ్బరి పరిశోధనా కేంద్ర అధిపతి డాక్టర్ ఎన్. బి.వి.చలపతిరావును వివరణ కోరగా జన్యుపర లోపం వల్ల మూడు మొక్కలు మొలుస్తాయన్నారు. మానవులలో ఒక్కక్క సారి ఇద్దరు కవల పిల్లలు, (ట్విన్స్)మరికొన్ని సందర్భాల్లో ముగ్గురు(ట్రిప్లేట్స్ )జన్మిస్తుం టారని, అలాగే మొక్కలలో కూడా జరుగుతుందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక కొబ్బరి కాయ నుండి మూడు మొక్కలు మొలవటం వింతైన విషయమని డాక్టర్ చలపతిరావు పేర్కొన్నారు.

## చుండూరు వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం



విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు పంపిణీ చేస్తున్న దృశ్యం


**ఇంద్రకీలాద్రి, జనవరి 31, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంకు ఉపసంస్థ అయిన సివిరెడ్డి చారిటీస్ సంస్థ కు చెందిన ధార్మిక రత్న చుండూరు వేంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు అన్నారు. శుక్రవారం సివి రెడ్డి చారిటీస్ ప్రాంగణంలో ధార్మిక రత్న చుండూరు వేంకటరెడ్డి 44వ సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి పేదవిద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, పేదలకు బట్టలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ ఆలయంలో ఇద్దరి పదవీవిరమణ:** దుర్గమ్మ ఆలయంలో డిప్యూటి ఇంజ నీర్ వేంకటేశ్వరరావు, పర్యవేక్షకుడు అమృతరావు సుమారు ముప్పై సంవత్సరాల సేవలందించి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా ఇఓ కె రామచంద్రమోహన్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిటైరైన ఉద్యోగులకు ఘనంగా డిప్యూటిఇఓ ఎం రత్నరాజు, ఇతర అధికారులు, సిబ్బంది సత్కరించారు. రిటైరైన వారు దుర్గమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్న అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను డిప్యూటి ఇఓ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఇతర అధికారులు, ఏఇఓలు, సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.



పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## 7వమైలు వద్ద ఇఒ ఆకస్మికతనిఖీలు



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమికి ముందే తిరుమల మొదటిఘాట్‌లో నడకదారిలో 7వమైలు సమీపంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు సాధారణభక్తుడిలా ఆకస్మిక తనిఖీలు చేశారు. శుక్రవారం రాత్రి ఆయన తిరుపతికి దిగే సమయంలో గాలిగోపురం, 7వమైలు ప్రాంతాల్లోని దుకాణాలను, వాటి లైసెన్స్‌లను, పారిశుధ్యం వాటిపై ఆకస్మికంగా తనిఖీ చేయడంతో దుకాణాదారులు ఒకింత ఆశ్చర్యచకితులయ్యారు. వెంట ఎవరినీ తీసు కెళ్ళకుండా ఈ తనిఖీలు చేయడం విశేషం.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైంస్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినతి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**విజయవాడ, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వోద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైంస్కేల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డా పోతుల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతిపత్రం శుక్రవారం అందించారు. వారికి ఎటువంటి ఉద్యోగ భద్రత లే క పో వ డం తో భవిష్యత్తుపై బెంగతో మానసిక రుగ్మతల బారిన పడుతున్నారని, అనేకమంది ప్రాణాలు కూడా కోల్పోయారని, ఈ తరుణంలో ఆయా ఉద్యోగులపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడి పలు ఇబ్బందులు పడుతున్నారని వారి బాధలను అర్థం చేసుకుని వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని కోరారు.

# వెంటాడుతున్న గత పొరబాట్లు

## 4న తిరుమలలో అంతా సవ్యంగా జరగాలన్న ప్రయత్నాలు



**తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ముందే తిరుపతిలో జరిగిన పెద్ద పొరబాట్లు, నిర్లక్ష్యం వెరసి ఆరుగురు భక్తుల ప్రాణాలు తీయడం, 51మందికిపైగా క్షతగాత్రులైన ఘటన టిటిడి చరిత్రలోనే తొలిసారిగా నమోదైంది. ఈ విషాద ఘటన టిటిడిలో ప్రతి ఒక్కరి బాధ్యతను, భద్రతను కొన్ని ఉత్సవాలు గుర్తుచేసేలా మారాయి. ఆఫ్‌లైన్‌లో వైకుంఠద్వారదర్శనాలకు టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకునేందుకు జనవరి 8న తిరుపతికి వచ్చిన పెద్దసంఖ్యలో వేలాదిమంది భక్తులను నియంత్రించడంలో పోలీసు, టిటిడి అధికారులు విఫలమయ్యారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఇప్పటికీ ఈ ఘటనపై న్యాయవిచారణ జరగనున్న తరుణంలో మాఘమాసంలో రానున్న 4వతేదీ మంగళవారం ఒకేరోజు మినీబ్రహ్మోత్సవం ఏడువాహనాలపై మలయప్ప ఊరేగనున్నారు. ఈ వేడుకలకు తమిళనాడు, కర్నాటక,తెలుగురాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం పరిపాటి. ఈ నేపధ్యంలో టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారులు మళ్ళీ పొరబాట్లు, తప్పిదాలు జరగకుండా ఎవరికివారే అప్రమత్తమవుతున్నారు. ఇందులో ఒకభాగంగా శుక్రవారం టిటిడి బోర్డు కూడా అత్యవసరంగా సమావేశమై 4వతేదీ భక్తుల భద్రత, ఏర్పాట్లు, సేవలందించడం,అధికారులతో సమన్వయంగా వ్యవహరించడం వంటివాటిపై సమీక్షించడం ప్రాధాన్యతగా మారింది. ఏకంగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు,బోర్డు సభ్యులు గతంలో జరిగిన పొరబాట్లు, తప్పులు మళ్ళీ జరగకుండా చూడాలనేది వారిలో ప్రస్పుటంగా కనిపించిన విషయం. ఉన్నపళంగా బోర్డు సభ్యులు ,అధికారులు బాధ్యతతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లు, అక్కడ సౌకర్యాలు, భద్రత పరంగా తీసుకోవాల్సి న మరింత జాగ్రత్తలు తదితర వాటిపై నిశితంగా పరిశీలించారు. భక్తులు ప్రశాంతంగా,సాఫీగా గ్యాలరీల్లోకి చేరుకునేలా,తిరిగి బయటకు వెళ్ళేలా చూడటంలో పోలీసులు, టిటిడి విజిలెన్స్, ఆక్టోపస్, ఎస్‌పిఎఫ్ బలగాలు అనుక్షణం అప్రమత్తంగా గేట్ల వద్ద కాపలా ఉండాలని ఆదేశించారు. 2లక్షలమంది భక్తులు వచ్చినా మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.25లక్షలమంది భక్తులు మాత్రమే ఉండే అవకాశంఉంది. అదనంగా భక్తులు తిరుమలలో వేచివుండేలా,వాళ్ళు వాహనసేవలు వీక్షించేలా పెద్దఎల్ఇడి స్క్రీన్లను ఏర్పాటుచేస్తున్నారు. అక్కడా కూడా భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, కాఫీ,టీ,పాలు అందించేలా అదనపు సిబ్బందిని సిద్దంచేస్తున్నారు. ఎక్కడా కూడా భక్తులు తోపులాటకు తావులేకుండా చూడాలని బోర్డు సభ్యులు సేవకుల్లా సేవలందించేందుకు కొందరు ముందుకురావడం కొసమెరుపు. సాధారణంగా తిరుమలలో ఏడాదిలో తొమ్మిదిరోజులు ఏడుకొండలస్వామికి బ్రహ్మోత్సవాలు జరిగితే ఉదయం,రాత్రి రెండు వాహనాలు ఊరేగుతాయి.

అలాంటిది 4వతేదీ ఒకేరోజు ఏడువాహనసేవలు జరగనుండటం, భక్తులు చక్రస్నాన సమయంలో పవిత్రస్నానాలకు పుష్కరిణిలోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున క్యాలైన్లు పటిష్టత, అనుమతించే విషయాలపై మరోసారి కీలకంగా పరిశీలించడం బాధ్యతను గుర్తుచేసినట్లవుతోంది. రథసప్తమిని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలనే విషయంపై పాలకమండలి, అధికారులు తలమునకలయ్యారు.

## సెక్రటేరియట్‌లో విజిటర్లపై ఇక నిరంతర నిఘా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 31:** తెలంగాణ సెక్రటేరియట్‌లో భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) ఆధ్వర్యంలో సెక్రటేరియట్ భద్రత మరింత పెంచ నున్నారు. భద్రత 24 గంటల పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. 300 సిసి కెమెరాలతో సెక్రటేరియట్ బయట లోపల నిరంతర నిఘా ఉంచనున్నారు. విజిటర్లు సెక్రటేరియట్‌లోకి ఎంట్రీ అయినప్పటి నుంచి ఎగ్జిట్ అయ్యే వరకు వారి కదలికలను పోలీసులు రికార్డు చేయనున్నారు. ఇటీవలే సెక్రటేయట్‌లో నకిలీ ఐడీ కార్డుతో అధికారిగా చెలామణి అయిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. దీంతో సెక్రటేరియట్‌లో ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎస్పీఎఫ్ నిర్ణయించింది. సెక్రటేరియట్‌లో రికార్డు అయిన మొత్తం డేటాను 5 నెలల పాటు అందుబాటులో ఉంచేలా సర్వర్లను ఏర్పాటు చేశారు. సచివాయంలో ప్రతిరోజు సిఎం సహా మంత్రులు ఐఎఎస్ అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. వీరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు

### వాక్‌థాన్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 31, ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో వాక్‌థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాక్‌థాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరివెంకట్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వికాసన రాజ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే దానం నాగేందర్, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి రవాణా శాఖ కమీషనర్ సురేంద్రమోహన్, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్లు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతోపాటు ఇతరుల ప్రాణాలను రక్షించాలని సూచించారు. రోజువారి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిని ఒక్కరినైనా కాపాడితే మన జీవితంలో మనకి తృప్తిని ఇచ్చేదిగా భావిస్తామన్నారు. 25సంవత్సరాలుగా రాజకీయంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నా మన్నారు. ఇది రవాణాశాఖ ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. కేంద్ర మంత్రి గడ్కరీ రోడ్డు బద్రతా వారోత్సవాలు నుంచి ప్రాధాన్యతను పెంచి రోడ్డు బద్రతా మాసోత్సవాలు చేసారన్నారు.

జనవరి 1న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెల్మెట్ ధరించి ప్రారంభించిన ఈ కార్యక్రమం దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు, ప్రజలను భాగస్వామ్యం చేసి 33 జిల్లాల్లో అనేక కార్యక్రమాలు చేసిన రవాణాశాఖ అధికారులకు అభినందనలు తెలియ జేసారు. రాష్ట్రంలో ఎక్కడైతే బ్లాక్ స్పాట్స్ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి తొలగించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చేస్తుందన్నారు. అవగాహన కల్పించిన తరువాత కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే ట్రాఫిక్ పోలీసు సహకారంతో కఠిన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి స్కూలులో ట్రాఫిక్ అవేర్ నెస్ పార్కు ఏర్పాటు చేస్తాం అన్నారు. అందరూ వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. రవాణాశాఖ కమీషనర్ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ 2025 జనవరి నెలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు గతంలో ఎన్నడూ లేని విధంగా 33 జిల్లాల్లో కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నా న్నారు. పండుగ లాగా రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ మంత్ జరిగిందన్నారు. దాదాపు 10లక్షల మంది భాగస్వామ్యం అయ్యారన్నారు. 2024సంవత్సరంలో దేశంలో 5లక్షల 70వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయ న్నారు. లక్షా 60వేల మంది మరణించా రన్నారు. తెలంగాణాలో 26వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. 5600మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సేఫ్ డ్రైవర్స్ కార్యక్రమాన్ని కూడా చేసింది.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## టెన్త్ స్పెషల్ క్లాసు విద్యార్థులకు స్నాక్స్

### నేటి నుంచే ప్రత్యేక క్లాసులు ప్రారంభం

### 38 రోజులపాటు కొనసాగింపు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్‌లో టెన్త్ క్లాసు విద్యార్థులకు నేటి(శనివారం) నుంచి స్పెషల్ క్లాసులు ప్రారంభం కానున్నాయి. స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల విద్య ప్రత్యేకంగా స్నాక్స్‌ను అందించనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా స్పెషల్ క్లాసులను పాఠశాల విద్య నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా నేటి నుంచి ప్రారంభించనున్న స్పెషల్ క్లాసులు 38 రోజులపాటు కొనసాగ నున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, మోడల్ స్కూళ్లలో 10వ తరగతి చదువుతూ ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్‌ను అల్పాహారంగా అందించనుంది. 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేం దుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దసరా తర్వాత చాలా చోట్ల మొదలయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు భోజనం తింటే.. ప్రత్యేక తరగతులు పూర్తయి ఇళ్లకు వెళ్లడానికి ఇతర గ్రామాల విద్యార్థులకు రాత్రి 7 గంటలవుతోంది. అప్పటి వరకు ఏమీ తినకపోవడంతో విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడుతున్నారు. గతంలో కలెక్టర్ల నిర్ణయం మేరకు కొన్ని జిల్లాల్లో సాయంత్రం పూట స్నాక్స్ అందించేవారు. 2023లోనూ విద్యాశాఖనే సమగ్ర శిక్ష ద్వారా స్నాక్స్‌ను అందించేలా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి 21వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు మొదలవుతున్నందున.. నేటి(ఫిబ్రవరి 1) నుంచి మార్చి 20 వరకు పాఠశాలలు నడిచే 38 రోజులపాటు అల్పాహారం(స్నాక్స్) అందించనున్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున మంజూరు చేశారు. రాష్ట్రంలో సుమారు 4,500 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 194 మోడల్ స్కూళ్లలో సుమారు 1.90 లక్షల మంది టెన్త్ చదివే విద్యార్థులున్నారు. వారికి 38 రోజులకు సుమారు రూ.11 కోట్ల బడ్జెట్ అవసరమని అధికారులు అంచనా వేశారు. స్పెషల్ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు ఉడకబెట్టిన పెసర్లు, పల్లీలు బెల్లం, చిరుధాన్యాలతో చేసిన మిల్లెట్ బిస్కెట్లు, ఉడకబెట్టిన బొబ్బర్లు, ఉల్లిపాయ పకోడి, ఉడకబెట్టిన శనగలు.. రోజుకొక రకం ఇవ్వనున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల మహిళల ద్వారానే స్పెషల్ క్లాసు విద్యార్థులకు స్నాక్స్‌ను అందించనున్నారు.

# 40 బిసి కులాలను కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాలి

### కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలి

### ప్రభుత్వానికి రాష్ట్ర బిసి కమిషన్ సిఫారసు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ కమిషన్ కోరింది. ఈ మేరకు కేంద్రానికి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ కమిషన్ ప్రతిపాదించింది. తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు శుక్రవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, మెంబర్ సెక్రటరీ బాలమాయాదేవి పాల్గొన్నారు. బీసీ కమిషన్ తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించింది. పర్యటన సందర్భంగా వచ్చిన విజ్ఞప్తుల మేరకు.. కొన్ని కులాల పేర్ల మార్పుకి అభ్యంతరాలను స్వీకరించారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అన్ని అంశాలను మంత్రితో చర్చించారు. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. సెంట్రల్ ఓబీసీ లిస్ట్‌లో లేని 40 బీసీ కులాలను .. సెంట్రల్ ఓబీసీ లిస్ట్‌లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మరోసారి ప్రతిపాదన పంపాలని నిర్ణయించినట్టు తెలిపారు. బీసీల అభ్యున్నతికి కీలక అంశాలతో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది.

## దేశవ్యాప్తంగా వెలుగుచూస్తున్న కవిత లిక్కర్ దందా

### నీచ రాజకీయాల గురించి కవిత మాట్లాడడం విడ్డూరం!

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి నాయకురాలు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ దందా దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఉన్నాయో రోజు వెలుగులోకి వస్తున్నాయని భువనగరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. న్యూఢిల్లీలో ఆయన విలేఖరులతో శుక్రవారం మాట్లాడుతూ నీచమైన రాజకీయాలు ఎవరు చేస్తున్నారో యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసు అని అన్నారు. మీ ఫ్యామిలీ డైవర్షన్ పాలిటిక్స్ అందరికీ తెలిసిపోయిందని, నీ లిక్కర్ సామ్రాజ్య కేసులు రోజుకోటి బయట పడుతున్నాయి ఇప్పటివరకు ఢిల్లీలోనే బయటపడిన నీ బాగోతం ఇప్పుడు కేరళలో కూడా నీ మూలాలు బయట పడుతున్నాయని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. లిక్కర్ స్కామ్ నుంచి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. నీళ్ల విషయంలో మీ అయ్య చేసినంత అన్యాయం తెలంగాణకు ఇంకెవరూ చేయలేదని అన్నారు. కృష్ణాలో పోతిరెడ్డిపాడు పొక్క పెద్దది కావడానికి కారణమే మీ అయ్యానే అని ఆయన అన్నారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 40 వేల క్యూసెక్కుల నుంచి 90 వేల క్యూసెక్కుల పెరిగింది మీహయాంలోనే అని గుర్తుచేశారు. అంతేకాదు రోజుకు రెండు టీఎంసీలు తీసుకెళ్లడం కోసం జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకం స్టార్ట్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించారని దుయ్యబట్టారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఏకంగా అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ నే వాయిదా వేసిన ఘనత మీ అయ్యది అని అన్నారు. రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తిని రాయలసీమను రతనాలసీమ చేస్తానని చెప్పింది నీ అయ్యా కాదా అని ప్రశ్నించారు. ఇలా ఏ విధంగా చూసినా కృష్ణా నీటిలో దక్షి ణ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసింది మీ అయ్యనే ఇక గోదావరి విషయంలో ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది గోదారి మీద కట్టిన కాలేశ్వరం మూడేళ్లకే మునిగిపోయింది లక్ష కోట్లు పెట్టి ఖర్చు చేసి గోదావరి నీటి పాలు చేశారు .ఇలా నీళ్ల విషయంలో తీవ్రంగా అన్యాయం చేసింది మీ అయ్యా కేసీఆరే అని ఆమెకు చామల సమాధానం ఇచ్చారు.

## హైదరాబాద్‌లో గులియన్ బారే సిండ్రోమ్ కేసు నమోదు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** నగరంలో ఓ మహిళకు గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసు నమోదైంది. సిద్దిపేట మండలానికి చెందిన మహిళకు జీబీఎస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధరించారు. బాధితురాలు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్స్‌పై చికిత్స పొందుతోంది. ఇప్పటికే మహారాష్ట్రలో వంద వరకు ఈ కేసులు నమోదైన విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలో గులియన్ బారే సిండ్రోమ్ కేసులు నమోదవడం ఆందోళనకు గురిచేస్తోంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది. ఆ రుగ్మత బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.

# పద్మభూషణ్‌ను తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నా

### తనకు జరిగిన సన్మానంలో నందమూరి బాలకృష్ణ

### స్వర్గీయ నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలి




పద్మభూషణ్ అవార్డు వరించిన సంస్థ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణను ఘనంగా సత్కరించిన బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి సిబ్బంది, యాజమాన్యం

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 31, ప్రభాతవార్త:** కేన్సర్ రోగులకు అత్యాధునిక వైద్య సేవలు అందు బాటైన ధరలలో అందించాలనే లక్ష్యంతో మొదటి నుంచి పనిచేస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ వారు నొప్పిలేని సర్జరీలకు దోహదపడే నాలుగో జనరేషన్ డావిన్సి రోబోటిక్ సర్జికల్ వ్యవస్థను అందు బాటులోనికి తీసుకొచ్చారు. దాదాపు రూ. 10 కోట్లకుపైగా ఖరీదైన ఈ సర్జికల్ వ్యవస్థ ద్వారా శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు నొప్పిలేని రీతిలో అత్యంత త్వరగా కోలు కోవడానికి వీలు కలుగుతుంది. ఈ ఆధునిక వ్యవస్థను శుక్రవారం ఉదయం హాస్పిటల్ ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, వసుంధరదేవి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఇటీవలే భారత ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్ అవార్డును గెలుచుకున్న నందమూరి బాలకృష్ణను బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వసుంధరదేవి, బాలకృష్ణ దంపతులను సిబ్బంది, వైద్యులు శాలువాలు కప్పి, పుష్పమాలలతో సత్కరించి రాధాకృష్ణుల విగ్రహాలను అందజేశారు.

అంతకుముందు కార్య క్రమంలో నందమూరి బాలకృష్ణ నటజీవితంపై హాస్పిటల్ సూపరిం టెండెంట్ డా. ఫణికోటేశ్వ రరావు మార్గదర్శకత్వంలో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ప్రద ర్శించారు. నందమూరి బాలకృష్ణకు అభినందనలు తెలియజేస్తూ మానవసేవే మాధవసేవగా ఎందరికో సహాయం అందిస్తు న్నారని ప్రశంసించారు. అనంతరం కార్యక్రమం లో జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ బాలకృష్ణ సినిమా, రాజకీయ రంగాలలో చేసిన పనికి ఎంతగానో గుర్తింపు, ప్రచారం కనిపిస్తోందని కానీ హాస్పిటల్ తో పాటూ ఇతరత్రా చేసే సేవా కార్యక్రమాలు అందరికీ తెలియవని అంటూ ఎందరో క్యాన్సర్ రోగులకు అండగా నిలిచిన ఘనత బాలకృష్ణదని అన్నారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తనకు అవార్డు ఆలస్యంగా వచ్చిందని కొంద రంటున్నారని కానీ అది సరికాదని అన్నారు. తన తండ్రి శత జయంతి జరుపుకొంటున్నవేళ, స్వర్గీయ యన్‌టిఆర్ నటజీవితానికి డెబ్బయి అయిదు సంవత్సరాలు పూర్తవుతున్న సంద ర్భంలో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ అందు కొంటున్నానని, ఇది సరైన సమయమని అన్నారు. అయితే తన తండ్రికి భారతరత్న అం దకపోవడం కొంత అసంతృప్తికరమైన అంశమని, త్వరలోనే దీనిని సాధిస్తామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. నాన్నగారి ఆశీర్వాదంతో పద్మభూషణ్ నన్ను వరించిందన్నారు. నాకొచ్చిన అవార్డు మనం దరికీ వచ్చినట్లేనని బాలకృష్ణ పేర్కొన్నారు. తాను ప్రారంభించిన అత్యాధునిక డావిన్సి రొబోటిక్ వ్యవస్థను రోగులకు అందుబాటులోకి తీసుకొని రావడం సంతోషంగా ఉందని మా అమ్మగారి ఆశ యాలకు అనుగుణంగా పేదప్రజలకు అందుబాటైన ధరలలో అత్యాధునిక కేన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంలో భాగంగానే అత్యంత ఖరీదైన ఈ వ్యవస్థను హాస్పిటల్‌లో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు.

## 3న ఎప్‌సెట్-2025 సమావేశం

### మధ్యాహ్నం ఐ సెట్ కమిటీ మీటింగ్

### ఆ తర్వాత సెట్స్ షెడ్యూల్ జారీకి అవకాశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు ఫార్మసీ, అగ్రిక్చలర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఇంజనీరింగ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 కమిటీ మొదటి సమావేశం ఈ నెల 3న(సోమవారం) నిర్వహించనున్నారు. ఎప్ సెట్-2025ను జేఎన్‌టీయూ నిర్వహిస్తున్నందున ఉదయం 10 గంటలకు కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ఎప్ సెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డితోపాటు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొననున్నారు. మొదటి సమావేశం అనంతరం ఎప్ సెట్-2025కి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఎప్‌సెట్‌లో భాగంగా ఏప్రిల్ 29, 30న అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలను నిర్వహించనుండగా.. మే 2 నుంచి 5 వరకు ఇంజనీరింగ్ విభాగం పరీక్షలను నిర్వహించడానికి ఇప్పటికే తేదిలను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇక అదే రోజు జేఎన్‌టీయూ క్యాంపస్‌లోనే పీజీ ఈసెట్-2025 కమిటీ సమావేశం కూడా నిర్వహించనున్నారు. పీజీ ఈసెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి. సమావేశం అనంతరం షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.

పీజీ ఈసెట్‌ను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించడానికి నిర్ణయించిన విషయం తెలిసిందే. అలాగే ఐ సెట్-2025కి సంబంధించిన కమిటీ మొదటి సమావేశంలో సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరగనుంది. ఐ సెట్-2025ను మహాత్మాగాంధీ యూనివర్సిటీ జూన్ 8, 9 తేదిల్లో నిర్వహించనుంది.

# కెసిఆర్ గర్జనలు, గంభీరాలు గమనిస్తున్నాం..

### ఫామ్‌హౌస్‌లోనే ఉండి మాట్లాడతారా.. అసెంబ్లీకి వస్తారా?

### మాజీ సిఎం వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 31:** 13 నెలల పాటు ఫామ్ హౌజ్‌కే పరిమితమై ఇంతకాలం మౌనంగా ఉన్నానని ఇప్పుడేదో అంటే సరిపోదు. ప్రతిపక్ష నాయకుడంటే ప్రజల్లో తిరగాలి. ప్రజా సమస్యలు ప్రస్తావించాలని రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శిం చలేదు. ఫామ్ హౌస్ దాటలేదని పేర్కొన్నారు. సీఆర్ సంచలన వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. అధికారంలో ఉన్ననాడు సచివాలయానికి రాలేదు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాలేదు. ప్రజల్లోకి రాలేదు అని పేర్కొన్నారు. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారని కేసీఆర్ వ్యాఖ్యలు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నా యన్నారు. ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్నారు. ప్రజలన్నా.. ప్రజాతీర్పు అన్నా కేసీఆర్‌కు ఏనాడూ గౌరవం లేదు. పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు ఓడిపోయిన తర్వాత ఈ రోజు వరకు కూడా కనీసం కృతజ్ఞత తెలపలేదన్నారు. ప్రజాతీర్పును శిరసావహిస్తు న్నామని కూడా ప్రకటించలేదు. ఈ ఏడాది కాలంలో నల్గొండ, కరీంనగర్ బీఆర్‌ఎస్ సభల్లో కూడా.. ఈరోజు మాదిరిగానే గంభీర ప్రకటనలే చేశారు. ఆ తర్వాత ఏమయ్యారో అందరికీ తెలిసిందే అని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ ముఖం చూడని వ్యక్తి తన ఉనికిని చాటుకోవడానికి, నేనున్నానని చెప్పుకోవడానికి తుపాకీ రాముడిలా, పిట్టల దొర మాదిరి మాట్లాడు తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఏదో నమ్మి ఓటేశారని అంటున్నావు. వాస్తవాలు గ్రహించి నీ గడీల పాలన వద్దనుకుని ప్రజలు నిన్ను నీ కుటుంబాన్ని ఛీత్కరించారని చెప్పారు. పథకాలు అమలు కాలేదని ఫామ్ హౌజ్ లో కూర్చొని మాట్లాడటం కాదు. ఇప్పటికైనా ప్రజల్లోకి రావాలనే మేమంటున్నాం. అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి పదే పదే ఆహ్వానించారని చెప్పారు. 80 వేల పుస్తకాలు చదివినారన్నారు. మీ అమూల్యమైన సూచనలు సలహాలు ఇవ్వాలని అసెంబ్లీకి రమ్మంటే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 2020 రెవెన్యూ చట్టం దేశానికే ఆదర్శమని ప్రకటించిన మీరు భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిననాడైన అసెంబ్లీకి వస్తారని ఆశించామన్నారు. 'నీ ఫామ్ హౌజ్ కు కరెంటు కోతలెక్కడివి. లెక్కలు తీద్దామా. ఏ రోజు ఎంత కరెంటు సరఫరా అయింది. ఎంత సరఫరా అవుతుందని చెప్పలేదన్నారు. నీ ఫామ్ హౌజ్‌కు నీళ్లెక్కడివి. రైతు భరోసా ఇచ్చిందే మేము.

రాష్ట్రంలో ఉచిత కరెంట్ తెచ్చిందే కాంగ్రెస్. చరిత్ర ప్రజలకు తెలియదా అని అన్నారు. నీవంటున్న గురుకులాలను సందర్శిద్దామా. మాతో వస్తారా. నీవెక్కడికంటే అక్కడికి రావడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అద్దె గదుల్లో పెట్టి విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేసిన మీరా మాట్లాడేదని పేర్కొన్నారు.

1-2pg7exHMNWJQE.qxd:1-2pg7exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1



# సిఎం చంద్రబాబును కలిసిన నూతన డిజిపి హరీష్ కుమార్



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. డీజీపీగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు, ప్రభుత్వానికి ధన్య వాదాలు.తెలిపారు, చంద్రబాబు 2047 లక్ష్యాన్ని ఆయనకు నిర్దేశించారు. అనంతరం డీజీపీ హరీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ గడిచిన 6నెలల్లో పోలీస్‌శాఖ ఎన్నో నిర్ణయాలు తీసుకుంది. టెక్నాలజీతో ప్రజలకు మంచి సేవలు అందిస్తాము. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సైబర్ నేరాల నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెడతాము. పోలీసులకు మోలిక వసతులు, సంక్షేమానికి కృషి చేస్తాము. 200 మంది సైబర్ కమాండర్లను సిద్ధం చేస్తున్నాము. పోలీసులకు మోలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టి సంక్షేమానికి కృషి చేస్తానని హరీష్ కుమార్ గుప్తా హామీ ఇచ్చారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటే మెరుగైన సేవలు అందించగలుగుతారని అన్నారు. సోషల్ మీడియాలో అసభ్యపోస్టులు పెట్టడం ఆర్గనైజ్డ్ క్రైమ్ గా మారిపోయిందని వాటిపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 200 మంది సైబర్ కమాండర్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెట్టనున్నట్లు డీజీపీ తెలిపారు. సీఎం 2047 లక్ష్యాన్ని నిర్దేశించారని అది విజయవంతంగా నెరవేరడంలో పోలీసు శాఖది కూడా ప్రధాన బాధ్యత అని నూతన డీజీపీ వెల్లడించారు. గడచిన 6 నెలల్లో పోలీసు శాఖ ఎన్నో నిర్ణయాలు తీసుకుందని అన్నారు. టెక్నాలజీ సాయంతో ప్రజలకు మంచి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్గనైజ్డ్ క్రైమ్ చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. సైబర్ నేరాల నియంత్రణపై స్పెషల్ ఫోకస్ పెడతామని వ్యాఖ్యానించారు.

# టీచర్ల బదలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్‌ఫర్‌యాక్ట్

>> మకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని చెప్పారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్ర దింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై వైఎస్సార్సీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉందని నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.. వాట్సప్ గవర్నెన్స్‌పై మంచి ఫీడ్ బ్యాక్ వస్తోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అక్కడక్కడా చిన్నపాటి సమస్యలు ఉన్నా వారం రోజుల్లో పూర్తిస్థాయిలో 161 సేవలు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. సాంకేతికత వినియోగంలో ఇదో విప్లవాత్మక మార్పు అనే చెప్పాలని అన్నారు. మరిన్ని మెరుగైన సేవలు తెచ్చేందుకు చట్ట సవరణలు సైతం చేస్తున్నామని తెలిపారు. 6 నెలల్లో 520 సేవలు అందుబాటులోకి తెచ్చి సుపరిపాలన దిశగా అడుగులు వేస్తామన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకత పెరిగి అవినీతి కూడా తగ్గుతుందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ వాడితే వ్యక్తిగత సమాచారం బయటకు లీకయ్యే సమస్యే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.3 వేల కోట్లు పెట్టి దిగిపోయారని, తాము విడతల వారీగా రూ.800 కోట్ల చెల్లింపులు చేశామని చెప్పారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తు న్నామని వెల్లడించారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు.

# వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ పొడిగింపు

>> లేఖ రాసింది. దీంతో 2024 ఆగస్టు 25 నుంచి వాసుదేవరెడ్డి డిప్యుటేషన్ ను ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈమేరకు సీఎస్ కె.విజయానంద్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మద్యం కుంభకోణం కేసులో సీఐడీ విచారణను ముమ్మరం చేసింది. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం సీసాలపై ముద్రించే సెక్యూరిటీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా టెండర్ అప్పగింత కుంభకోణంలో ఏపీ ఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి పాత్రపై సీఐడీ విచారణ కొనసాగుతోంది. మరో వైపు ఆయన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఇటీవల జరిగిన విచారణలో వాసుదేవరెడ్డి పాత్రపై మరిన్ని ఆధారాలు లభించాయని, పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు సమయం కావాలని సీఐడీ తరఫున పీపీ ఎం.లక్ష్మీనారాయణ హైకోర్టుకు తెలిపారు. అర్హతలేని సంస్థలకు టెండర్‌లో పాల్గొనే అవకాశమిచ్చారని, ఇందుకోసం వాసుదేవరెడ్డికి భారీగా సొమ్ము ముట్టినట్లు పేర్కొన్నారు. వాస్తవాలను రాబట్టేందుకు కస్టోడీలోకి తీసుకుని విచారణ చేయాలని కోర్టుకు విన్నవించారు.



శుక్రవారం పార్లమెంటు భవనం వద్ద రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ

# డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా బాధ్యతల స్వీకరణ

## శాంతి భద్రతల పరిరక్షణకు శక్తి మేర కృషి చేస్తానని వెల్లడి

### పోలీసు యూనిఫామ్ ఇకపై ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది: మాజీ డీజీపీ ద్వారకా తిరుమలరావు

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నూతన డీజీపీగా హరీష్‌కుమార్‌గుప్తా బాధ్యతలు తీసుకున్నారు.ఆయన డీజీపీ కార్యాలయంలో బాధ్యతలను పదవి విరమణ చేసిన ద్వారకా తిరుమలరావు నుంచి స్వీకరించారు. అంతకు మందు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు కు పదవీ విరమణ వీడ్కోలు పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు.ఆయన ఈ రోజు రిటైరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలంటూ వ్యాఖ్యానించారు.యూనిఫామ్ ఇకపై ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్ , గంజాయి, చిన్నారులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పనిచేశారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశాను అని వివ రించారు. ఈ సందర్భంగా నూతన డీజీపీ హరీశ్ కుమార్‌గుప్తా మాట్లాడారు. తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ప్రజల భద్రత, సేఫ్టీ కోసం అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పని చేస్తా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతాం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అస్త్రం యాప్ ట్రాఫిక్ నియంత్రణలో ఓ మైలు రాయి అని హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు.

# గత ప్రభుత్వ వైఫల్యాలు విస్తృతంగా ప్రజల్లోకి

>> ఇతరత్రా క్రియాశీలకం చేయాలని భావన చేసారు. జవాళ్ల స్థానంలో కొత్తవాళ్లకు అవకాశం ఇవ్వావలనే ప్రతిపాదన ఆయన ముందుకు తెచ్చారు.ఈ విషయంలో తాను సైతం పార్టీ పదవికి దూరంగా ఉంటానని ఆయన ఇటీవల బహిరంగంగానే వెల్లడించారు.ఇందులో ఎవ్వరికి మినహా యిపులు ఉండకూడదని ఆచ సూచించారు. తద్వారా పొలిట్ బ్యూరోలో కూడా తన వర్గాన్ని లోకేశ్ రెడీ చేసుకోబుతున్నారనే విమర్శలున్నా,పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు చర్చించిన తరువాత ఈ ప్రతిపాదన తెచ్చారంటున్నారు. లోకేష్ ప్రతిపాదనలపై నేటి పొలిట్ బ్యూరో సమావేశంలో కీలకంగా చర్చించారు.బ్యూరో తీసుకునే బాధ్యులతో పాటు,పార్టీ సంస్థాగత ఎన్నికల్లో క్రియా శీలకంగా చేసే వారిపై నేటి పోలిట్ బ్యూరో సమావేశంలో కీలకంగానే చర్చించారు.ఈ సమావేశంలో నారా లోకేష్‌తో పాటు పోలిట్‌బ్యూరో సభ్యులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, కేఈ కృష్ణమూర్తి, అశోక్ గజపతిరాజుసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అశోక్ బాబు, షరీఫ్, గుమ్మడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. తమ అభిప్రాయాలు వ్యక్తం చేసారు. చంద్రబాబు పార్టీ సంస్థాగత అంశాలు, సభ్యత్వం ఇతరంశాలు,సంక్షేమ కార్యక్రమాలు గురించి ఈ సమావేశంలో చర్చకు తీసుకుని వచ్చారు.ఆయన పోలిట్ బ్యూరుల సభ్యులు అభిప్రాయాలు తీసుకున్నారు.ఇందుకు సంబంధించిన మార్పులు చేర్పులపై మే నెలలో పార్టీ మహానాడు టీడీపీ నిర్ణయం వెల్లడవుతుంది.ఈసారి మహానాడును ఘనంగా నిర్వహించాలని సమావేశంలో టీడీపీ భావిస్తోంది.ఈలోపు పొలిట్ బ్యూరోలో మార్పులు, చేర్పులు లోకేశ్. చేయాలనుకుంటున్నారు నేటి పొలిట్ బ్యూరోలో ఈ అంశమే ప్రధాన అజెండాగా ఇదే అంశాన్ని ప్రస్తావించారు.. ఎవరిని తప్పించాలి.. ఎవరికి అవకాశం కల్పించాలి.. అనే అంశాలపైనే పొలిట్ బ్యూరో చర్చించింది. సభ్యులల్లో కొంత భిన్నాభిప్రాయాలు వెల్లడయ్యాయి.అయితే లోకేష్ ప్రతిపాదనలపై అందనిరి నుంచి దాదాపు సానుకూలత వచ్చిందంటున్నారు. ఒకవేళ పొలిట్ బ్యూరోలో ఏకాభిప్రాయం కుదిరితే వెంటనే మార్పులు, చేర్పులను కూడా ప్రకటించే అవకాశం తీసుకోవాలని సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది.ఒకవేళ కుదరకపోతే మరో దఫా పొలిట్ బ్యూరో సమావేశమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు స్పష్టం చేసారు.ఇక సీఎం చంద్రబాబు పొలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నవారి పట్ల.ఇతన పార్టీ పదవుల్లో వున్నవారి ఇటీవల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నా విషయం చంద్రబాబు ప్రస్తావించారు. కూటమిలో భాగస్వామ్య పక్షాలతో సమన్వయంగా వ్యవహరించాలని ఆయన ఈ సమావేశంలో స్పష్టంచేసారు. ముఖ్యంగా పార్టీలో కొంతమంది నేతలు, ఎమ్మెల్యేలు గీతలు దాటుతున్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఇలాంటివాటిని ఎప్పటికప్పుడు అడ్రస్ చేయాలని పార్టీ భావిస్తోందని చంద్రబాబు స్పష్టం చేసారు.కొంత మంది మీడియా మీద, మహిళలపైన పార్టీ గైడ్ లైన్స్ దాటుతున్నారు. ఎవరైనా పార్టీ లైన్ దాటితే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైకమాండ్ సిద్ధమవుతోందపి సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.. అదే సమయంలో పార్టీకి ఎంతోకాలంగా సేవ చేస్తున్నా పదవులు దక్కని వాళ్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని.. తద్వారా వాళ్లను దారికి తెచ్చుకోవాలని భావిస్తోంది. మరోవైపు పార్టీలో అందరికీ పదవులు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి వరుసగా మూడుసార్లు ఓ పదవిలో ఉన్నవాళ్లను తప్పించి ఆ పదవిని కొత్త వాళ్లకు ఇవ్వాలని లోకేశ్ ఇటీవల సూచించారు. అలా చేస్తే చాలా మందికి అవకాశాలు దొరుకుతాయనేది ఆయన ఆలోచన. త్వరలోనే ఈ దిశగా పార్టీని అంతర్గతంగా ప్రక్షాళించేందుకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సిద్ధమవుతున్నారు. ఈ అంశంలో తన.మనలేదని తాను,కేంద్రమంత్రి కింజరపు రామ్మోనాయుడు వంటి వారు ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.కోటి సభ్యత్వాల నమోదు, పార్టీ సంస్థాగత నిర్మాణంపై సమావేశంలో చర్చించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత ఎన్నికలు మహానాడు లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మినహా మిగతా ఎవరైన పార్టీ పదవులు మూడేళ్లకు మించి ఉండకూడదన్న అంశంపై పాలిట్ బ్యూరో ప్రతిపాదించే అవకాశం ఉంది. ఫిబ్రవరి నుంచి ఎమ్మెల్యేలతో పాటు పార్టీ నేతలు కూడా ప్రజల వద్దకు వెళ్లేలా కార్యచరణ చేపట్టనున్నారు.ఈసారి తెలుగుదేశం మహానాడు కడపలో నిర్వహించాలని చర్చ జరిగింది. మహానాడు తర్వాత పార్టీ రాష్ట్ర, కేంద్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయిందని చంద్రబాబు విమర్శించారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా, ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకెళ్లటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. 2014-19 మధ్య జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని తేల్చిచెప్పారు. తల్లికి వందనం, అన్నదాతసుఖీభవ పథకాలు ఈ ఏడాదే ప్రారంభించాలని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవకి కేంద్రం 6 వేల రూపాయలు ఇచ్చినా మిగిలిన 14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో 20 వేలు చెల్లిద్దామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలు అన్వేషిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు సమావేశం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. 7 నెలల్లో ఆర్థికంగా చాలా సమస్యలు వచ్చినా ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, వరదల సమయంలో ప్రతిఒక్కరికి సహాయం చేశామని గుర్తు చేశారు. సూపర్6 అమలు చేయడం లేదంటూ మాట్లాడుతున్నారని, జూన్‌లోపు సూపర్6 అమలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ప్రకటించారు. పద్మ అవార్డులు పొందిన తెలుగువారికి అభినందనలు పొలిట్ బ్యూరో తెలిపింది. బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించటం పట్ల సభ్యులు అభినందనలు తెలిపారు. టీడీపీ సభ్యత్వాలు కోటి దాటడం పట్ల లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. విశాఖ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడిన సీఎంకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. సమావేశం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. 7 నెలల్లో ఆర్థికంగా చాలా సమస్యలు వచ్చినా ప్రతినెలా 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, వరదల సమయంలో ప్రతిఒక్కరికి సహాయం చేశామని గుర్తు చేశారు. సూపర్6 అమలు చేయడం లేదంటూ మాట్లాడుతున్నారని, జూన్‌లోపు సూపర్6 అమలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ప్రకటించారు. రెండు మాసాల్లో మత్స్యకారులకు డబ్బులు చెల్లిస్తామన్న మంత్రి, యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో తప్పు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైఎస్సార్సీపీ పెట్టిన అక్రమ కేసుల్ని నిర్ణీత కాలపరిమితిలో ఎత్తివేసేలా చూడాలని నిర్ణయించామన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా వారికి చెల్లించాల్సిన మొత్తం భూమి రూపంలో ఇచ్చేలా ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తగ్గిన 10 శాతం రిజర్వేషన్ కోటా పునరుద్ధరణ కు చట్టపరమైన అంశాలు పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈసారి మహానాడు కడప జిల్లాలో 3 రోజుల పాటు నిర్వహిస్తామని తెలిపారు. మే 27, 28 తేదీల్లో మహానాడు తీర్మానాలు, 29న భారీ బహిరంగ నిర్వహిస్తామన్నారు. మహానాడులో జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుని ఎన్నుకుంటామని వెల్లడించారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల స్థాయిలో ప్రతి శనివారం ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించామని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు

# సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఈ ఏడాది మే 31 వరకు సస్పెన్షన్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సంజయ్ సస్పెన్షన్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్ధారించింది. సంజయ్ సస్పెన్షన్‌పై నియమించిన కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. సంజయ్‌పై సస్పెన్షన్ పొడిగించాలని కమిటీ నిర్ణయించింది. దీంతో సంజయ్ సస్పెన్షన్ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ మాజీ చీఫ్‌గా, అగ్నిమాపకశాఖ డీజీగా ఉన్న సమయంలో పలు అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదికను పరిశీలించిన ప్రభుత్వం ఆయన కేసును ఏసీబీకి అప్పగించింది. కేసు నమోదు చేసిన ఏసీబీ ప్రాథమిక సాక్ష్యాధారాలు న్నాయని నివేదిక ఇవ్వడంతో పాటు ఆయనపై క్రిమినల్



కేసును నమోదు చేసింది. దీంతో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఆయన సస్పెన్షన్‌ను కేంద్రహోంమంత్రిత్వ శాఖ కూడా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో సంజయ్ సస్పెన్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సమావేశమై.. ఆయన సస్పెన్షన్‌ను పొడిగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మే 31 వరకు పొడిగిస్తూ కమిటీ సిఫార్సు చేసిన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. శుక్రవారం సంజయ్ సస్పెన్షన్‌ను పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలను విడుదల చేసింది.

## ఎమ్మెల్యేలు రాజీనామా

>> రిషి, ఆదర్శనగర్ పవన్‌శర్మ, బిఎస్ జాన్, బిజ్వాసన్‌లు కూడా తమతమ ఎమ్మెల్యేల పదవులకు రాజీనామాలు చేసారు. రాజీనామాలు చేసిన ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్లు ఇవ్వలేదు. దీనితో ఎన్నికల్లో పోటీలోలేని ఈ ఏడుగురు శుక్రవారం రాజీనామాచేసారు. ఏపార్టీలో చేరాతమన్నది మాత్రం వారు స్పష్టంచేయలేదు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి ఐదోతేదీ పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

## గాడిన పడుతున్న రాష్ట్రం

>> మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందని ఈ సందర్భంగా అభ్యర్థులు సీఎంకు తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణాగుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరా బత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని సూచించారు.ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని హితవు పలికారు. ఎన్నికల్లో అత్యుత్సాహం పనికి రాదు క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్‌ఛార్జులతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముం దుకెళ్లాలని.ఈ విషయంలో మనమంతా ఏకపక్షమనే దిశలో మన అడుగులు పడాలన్నారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని చెప్పడం లేదని, గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసే దిశలో కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు.ప్రజలకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలన్నారు.

## నేటి నుంచి పెంపు

>> విలువలపై సగటున 6%శాతం వరకు పెంపు ఉంది. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ద్వారా శాస్త్రీయ విధానంలో అధ్యయనం చేయించింది. రిజిస్ట్రేషన్ విలువల పెంపును దృష్టిలో పెట్టుకొని క్రయ, విక్రయదారులతో శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రద్దీ కనిపించింది. విశాఖ, కాకినాడ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, ఇతర నగరాల్లో ఈ పరిస్థితి నెలకొంది. రోజూ సగటున 40 రిజిస్ట్రేషన్లు ఉండే కార్యాలయాల్లో 60,80 చొప్పున నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 01-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల తదియ ఉ.11.39
పూర్వాభాద్ర రా.2.32
వర్జ్యం ఉ.10.10-11.40
దు.ఉ.6.48-8.21
శుభసమయం : ఉ.8.30-9.15, సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** చికాకులు, మానసిక అశాంతి. ఆర్థిక పరిస్థితి నిరుత్సాహ పరుస్తుంది. రుణబాధలు తప్పవు.

**వృషభం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగిన నిదానంగా తీసుకుంటారు. ఇంటా బయట ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** ఆలోచనలు నిలకడగా ఉండవు. రుణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. వాహన సౌఖ్యం.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. కాంట్రాక్టు లభిస్తాయి.

**సింహం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. దైవ దర్శనాలు. వాహనాలు కొనుగోలు.

**కన్య :** వాహనయోగం. దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితుల కలయిక.

**తుల :** అనారోగ్యం. ప్రతి విషయాలలో చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఖర్చులు పెరిగినా సమర్థవంతంగా తీరుస్తారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వస్తు కొనుగోలు చేస్తారు.

**మకరం:** ఇంటిలో ప్రశాంతత వాతావరణం నెలకొంటుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కొత్తమిత్రులు పరిచయమవుతాయి. సంఘంలో ఆదరణ పొందుతారు. నూతన వస్తువులు కొనుగోలు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వస్త్రా కొనుగోలు వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 6.8% ఆర్థిక వృద్ధి

>> ఆర్థికసర్వేలో సూచించారు. ప్రైవేటు వినియోగం కూడా స్థిరంగా ఉందని ఆదాయ వ్యయాలు సమన్వయం సంతులనంచేసుకుంటూ పోతుంటే 2026లో ఆర్థికవృద్ధి 6.3 నుంచి 6.8 శాతంగా ఉంటుందని ప్రభుత్వం అంచనావేసింది. 2020-201 సంవత్సరంనుంచి కూడా జిడిపి రేటు 6.3 నుంచి 6.8శాతంగానే ఉంటోందని కొవిడ్ సంవత్సరంలో మాత్రం భారత్ ప్రతికూల వృద్ధిరేటు అంటే 5.8శాతంగా నమోదయింది. 2021-22 సంవత్సరంలో జిడిపి రేటు 9.7శాతంగా ఉందని 2022-23లో ఏడుశాతం, గత ఆర్థికసంవత్సరంలో 8.2శాతంగా ఉందని ఆర్థికసర్వేలోప్రస్తావించారు. అలాగే ఆహారద్రవ్యోల్బణం మరింత తగ్గుతుందని సీజనల్‌గా కూరగాయల ధరలు కొంతమేర తగ్గుతాయని, ఖరీఫ్ పంటల దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల ద్రవ్యోల్బణం మరింత తగ్గుతుందని అంచనా.

వాణిజ్యరంగంలో అనిశ్చితి, భౌగోళిక ఉద్రిక్తతలవల్లనే కొన్ని సవాళ్లు ఉంటాయన్నారు. ఇప్పటికే భారత్‌ప్రపంచస్థాయిలో పోటీతత్వంతో ముందుకుపోతోందని, దేశీయ ప్రాథమిక సూత్రాలను అమలుచేసుకుంటూ మరింత ముందుకు పోతుందని అన్నారు. క్రమానుగతంగా చేపట్టే సంస్కరణలు, నిబంధనల సడలింపులతో మరింత ముందుకు పోగలమని ఆర్థికసర్వేలో చూపించారు. కృత్రిమ మేధ ఫ్రేమ్‌వర్క్‌లో దుర్వినియోగం అరికట్టే టెక్నాలజీని కూడా అమలు చేయాలని సూచించారు. కార్పొరేట్ బాండ్ల మార్కెట్లలో ఎంట్రీ వ్యయాలు, సమాచార వ్యాప్తి, సెకండరీ మార్కెట్ సమస్యలు వంటి వాటిని పరిష్కరిస్తే ఈరంగంలోకి మరింత నగదులభ్యత పెరుగుతుందని అంచనావేసింది. 2024లో రూపాయి తరుగుదల బౌగోళిక ఉద్రిక్తతలకారణంగా డాలర్ ఒక్కసారిగా పెరగడం, అమెరికా ఎన్నికల పరంగా కొంత అనిశ్చితి కూడా రూపాయి క్షీణతకు దోహదంచేసింది.

2025లో మార్కెట్లు కొంత సర్దుబాటుకు గురవుతాయి. కొత్త రిటైల్ ఇన్వెస్టర్లుభారీ సంఖ్యలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువస్తారని ఆర్థికసర్వేలో అంచనా వేసారు.

# ప్రజాస్వామ్యానికి బిజెపి తూట్లు

>> పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా అవమానకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించామని, అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డిసెం బర్ 31న వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం నిర్వహించాయని అయినా ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై నోరు ఎత్తడం లేదని విమర్శించారు. ఛత్తీస్గడ్ ఎన్ కౌంటర్లపై సిపిఐ నిజ నిర్ధారణ కమిటీ నిజానిజాలను నిగ్గుతేలుస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న మేధావులను జైలుకు పంపుతున్నారని, వారికి బెయిల్ కూడా రాకుండా చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న గొంతులను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తోందని రాజా అన్నారు. 1991 ప్రార్థన స్థలాల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సుప్రీం కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు.విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు సిపిఐ పూర్తిగా వ్యతిరేకమని, కార్యవర్గ సమావేశాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 21 నుంచి 25 వరకు చండీగఢ్ లో నిర్వహించనునట్టు తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించబోమని కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం సొంత గనులు ఇస్తామని కేంద్రం చెప్పలేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వం చూపించలేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లౌకిక రాజ్యం విధానానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తోందని విమర్శించారు. పార్టీ శతవార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం డిసెంబర్ 26న ఖమ్మంలోనూ, డిసెంబర్ 24, 25 తేదీల్లో విజయవాడలో అంతర్జాతీయ సదస్సు లు జరపాలని కార్యవర్గ సమావేశం నిర్ణయం మేరకు ఈ కార్యక్రమాల విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగములు కుంభమేళా ప్రమాదాలపై ప్రస్తావన లేదని విమర్శించారు. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అజీజ్ పాషా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# 3వ ఆర్థిక వ్యవస్థగా మారుతున్న భారత్

>> వంటి వివిధ బహుపాక్షిక వేదికలపై ప్రపంచం భారత్‌శక్తిసామర్థ్యాలు, ఉద్దేశ్యాలను గుర్తించిందని ప్రపంచ అస్థిరత సమయంలో భారత్ ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థిరత్వానికి మూల స్తంభంగా మారి ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందన్నారు. ప్రభుత్వం రెండువేల కోట్ల ఖర్చుతో మిషన్ మౌసమ్‌ను ఏర్పాటుచేసి రైతులకు ప్రయోజనం కలిగించిందని, రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకు నిరంతరం శ్రమిస్తోందని అన్నారు. పిఎం జన్మాన్‌యోజన, ధర్తీఆబా గిరిజన గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ వంటివి గిరిజన సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని సూచిస్తున్నాయన్నారు.

సికిల్‌సెల్ రక్తహీనతకు సంబంధించి ఆరోగ్యసమస్యలు కూడా ప్రత్యేక జాతీయ మిషన్‌పరిధిలో ఇప్పటివరకూ ఐదు కోట్లమందిని పరీక్షించారన్నారు. పేదరిక నిర్మూలనకోసం కృషిచేస్తున్న ప్రభుత్వం 25 కోట్లమందిని పేదరికంనుంచి విముక్తి కల్పించిందని, అర్హులందరికీ లబ్ధిచేకూరేలా సంక్షేమపథకాలను వేగంగా అమలుచేస్తున్నామన్నారు.

మధ్యతరగతిప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్లనిర్మాణంకోసం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పొడిగించామనానరు. ఆయుష్మాన్‌భారత్‌పథకం కింద 70 ఏళ్లుపైబడిన ఆరుకోట్లమంది వృద్ధులకు ఆరోగ్యబీమా అందిస్తోందని, అమృత్‌భారత్; నమోభారత్‌రైళ్లు నడుస్తున్నాయని, విద్యారంగంపై ప్రత్యేక ఫోకస్‌పెట్టియువతకు కొత్త ఉపాధి అవకాశాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యావిధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేసామని అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు అని నేషనల్ రూరల్ లైవ్లీహుడ్‌మిషన్‌కింద 91 లక్షలకుపైగా స్వయం సహాయక బృందాలకు సాధికారత కల్పించి మూడుకోట్లమందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. భారత్ గ్లోబల్ ఇన్నొవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం అని నేషనల్ రీసెర్చి ఫౌండేషన్ ప్రారంభించామని, కృత్రిమ మేధరంగంలో భారత్ ఎఐమిషన్ మొదలుపెట్టామన్నారు. మానవసహిత అంతరిక్షప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించేరోజు ఎంతో దూరంలోలేదని, ఎంఎస్ఎంఇలకు క్రెడిట్ గ్యారటీ పథకాలు, ఇకామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.

డిజిటల్ టెక్నాలజీలో ప్రపంచ వేదికపై భారత్ కీలకంగా ఉందని యుపిఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధిచెందిన దేశాలుకూడా ప్రశంసించాయని, మెట్రోరైల్ నెట్‌వర్క 1000 కిలోమీటర్లు దాటిందని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద నెట్‌వర్క్‌గా నిలిచిందన్నారు. ఆరోగ్య సంరక్షణకోసం దేశంలో 1.75 లక్షల ఆరోగ్యమందిర్‌లను ఏర్పాటుచేసామని, కేన్సర్ వ్యాధిగ్రస్తులకోసం వారు ఉపయోగించే ఔషధాలపై కస్టమ్స్ సుంకం రద్దుచేసామని, గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్‌కోసమే యువిన్‌పోర్టల్ పనిచేస్తోందన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 370 అధికరణం రద్దుతర్వాత పరిస్థితులు ఎంతో మెరుగయ్యాయని, సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గతభద్రతకోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని, వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరిందని, నక్సల్స్ ప్రభావితజిల్లాలసంఖ్య 38కి తగ్గిందన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ సుస్థిరలతో ప్రపంచానికే భారత్ స్ఫూర్తిదాయకమని ఇపుడు వికసిత్‌భారత్ నిర్మాణమే మనముందున్న ఏకైకలక్ష్యమని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు.

# రంజీలోనూ స్టార్స్ ఫెయిల్


రోహిత్ శర్మ


రిషబ్ పంత్


శ్రేయస్ అయ్యర్


కెఎల్ రాహుల్


యయశ్వి జైస్వాల్

## రాణించ లేని ప్లేయర్లు
### దేశవాళీ పట్ల నో సీరియస్

**న్యూఢిల్లీ:** బిసిసిఐ అల్టిమేటం జారీ చేయడం వల్ల టీమ్‌ఇండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, రవీంద్ర జడేజా, శుభమన్ గిల్ ఇటీవల రంజీ ట్రోఫీ బరిలో నిలిచారు. ఇటీవల కాలంలో సీనియర్లు రోహిత్, విరాట్ సహా కుర్రాళ్లు సైతం ఫామ్‌కోల్పోవడం వల్ల ఆటగాళ్లంతా దేశవాళీ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలని నిబంధన పెట్టింది. ఈ క్రమంలో రోహిత్ సహా పలువురు ఇప్పటికే రంజీలో ఓ మ్యాచ్ ఆడేశారు. కోహ్లీ, రాహుల్ గురువారం ఢిల్లీ తరఫున బరిలోకి దిగారు. అయితే ఇక్కడే అందరికీ ఓ ప్రశ్న తలెత్తుతోంది. రంజీలో ఆడాలని బిసిసిఐ నిబంధన మేరకు స్టార్ ప్లేయర్లంతా బరిలోకి దిగినా, ఈ టోర్నీకి వీళ్లిచ్చిన ప్రాధాన్యం ఎంత అనే ప్రశ్న తలెత్తుతోంది. వాళ్లు దీన్ని ఏమాత్రం సీరియస్‌గా తీసుకోలేదనేది ఫలితాలను బట్టి అర్థమవుతోంది. ఈ సీజన్‌లో వీళ్లంతా ఒక మ్యాచ్‌కే పరిమితం అవ్వడం, అందులోనూ పెద్దగా రాణించకపోవడం వల్ల దేశవాళీలో బరిలోకి దిగి ఏం లాభం అనే అభిప్రాయం తలెత్తుతోంది. రోహిత్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ గత వారం జమ్ము కశ్మీర్‌తో రంజీ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. కానీ, ఈ ముగ్గురూ పేలవ ప్రదర్శనే చేశారు. వరుసగా రెండు ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ 3, 28, జైస్వాల్ 4, 26, శ్రేయస్ 11, 17 పరుగులకు పరిమితమ య్యారు. మరోవైపు ఢిల్లీ తరఫున ఆడిన రిషబ్ పంత్ సైతం రెండు ఇన్నింగ్స్‌ల్లో 1, 17 పరుగులే చేశాడు. పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహించిన శుభ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనా, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. ఇక జడేజా బౌలింగ్‌లో రాణించాడు. ఇక చానాళ్ల తర్వాత గురువారం రంజీ మ్యాచ్ బరిలోకి దిగిన రాహుల్ విఫలం అయ్యాడు. క్రీజులో సెటిల్ అయినట్లే కనిపించిన ఈ కర్నాటక బ్యాటర్ మంచి ప్రారంభాన్ని భారీ స్కోరుగా మలచలేకపోయాడు. హర్యానా, కర్నాటక జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో రాహుల్ 37 బంతులు ఎదుర్కొన్నాడు. 4 ఫోర్ల సాయంతో 26 పరుగులు చేశాడు. అయితే ఎవరెలాంటి ప్రదర్శన చేశారన్నది పక్కన పెడితే, వీళ్లంతా ఈ సీజన్లో ఒక్క మ్యాచ్‌కే పరిమితం కావడం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆ టోర్నీ ప్రాక్టీస్ శిబిరంలో పాల్గొనడం కోసం వీళ్లంతా తర్వాతి రంజీ మ్యాచ్‌కు దూరమైనట్లు చెబుతున్నారు.



## తొలి టెస్టులో పట్టుబిగిస్తున్న ఆస్ట్రేలియా
### 610 పరుగులు వెనుకబడిన శ్రీలంక

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా పట్టు బిగిస్తోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 15 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 44 పరుగులు చేసింది. దీంతో లంక ఇంకా ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 610 పరుగులు వెనుకబడి ఉంది. గాలే వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో లంక బ్యాటర్లు ఒషాడోఫెర్నాండో (7), దిముత్ కరుణరత్నె (7), ఏంజెలో మాథ్యూస్ (7) అవుట్ కాగా, దినేశ్ చండీమల్ (9 బ్యాటింగ్), కమిందు మెండిస్ (13 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. అంతకు ముందు ఆస్ట్రేలియా 154 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 654 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. రెండో రోజు ఆటలో ఆసీస్ స్టార్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ అద్భుతమైన క్యాచ్‌తో మెరిశాడు. స్టన్నింగ్ క్యాచ్‌తో శ్రీలంక వెటరన్ ఏంజెలో మాథ్యూస్‌ను హెడ్ పెవిలియన్‌కు పంపాడు. లంక ఇన్నింగ్స్ 10వ ఓవర్ వేసిన ఆసీస్ స్పిన్నర్ నాథన్ లియాన్ మూడోబంతిని మాథ్యూస్‌కు ఆఫ్ బ్రేక్ డెలివరీగా సంధించాడు. ఆ లూపీ డెలివరీని మాథ్యూస్ ఫ్రంట్ ఫుట్ డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నం చేశాడు. కానీ బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని షార్ట్-లెగ్ ఫీల్డర్ కుడివైపునకు వెళ్లింది. ఈ క్రమంలో అక్కడేఉన్న హెడ్ తన కుడివైపునకు లాంగ్‌డైవ్ చేస్తూ సింగిల్ హ్యాండ్‌తో క్యాచ్ అందుకోవడంతో మాథ్యూస్ (7) నిరాశతో మైదానాన్ని వీడాడు. కాగా ఈ మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లలో ఓపెనర్ ఉస్మాన్ ఖ్వాజా (352 బంతుల్లో 232 పరుగులు, 16 ఫోర్లు, 1సిక్స్) కెరీర్లో తొలి డబుల్ సెంచరీ నమోదు చేసుకోగా, అరంగ్రేట ఆటగాడు జోస్ ఇంగ్లిస్ (94 బంతుల్లో 102 పరుగులు, 10 ఫోర్లు, 1 సిక్స్), స్టీవ్ స్మిత్ (251 బంతుల్లో 141 పరుగులు, 12 ఫోర్లు, 2సిక్సులు) సెంచరీలతో మెరిశారు. ఇక ఆస్ట్రేలియా ఇప్పటికే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించింది.


శ్రీకాంత్


శంకర్

## థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో..
### క్వార్టర్స్‌లోకి శ్రీకాంత్, శంకర్

**న్యూఢిల్లీ:** థాయ్‌లాండ్ మాస్టర్స్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు కిడాంబి శ్రీకాంత్, శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. అలాగే ఇదే టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ రామరాజ్ క్వార్టర్ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. బ్యాంకాక్‌లో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 21-19, 21-15తో హాంకాంగ్‌కు చెందిన జేసన్ గుణవాన్‌పైన, అలాగే శంకర్ 9-21, 21-10, 21-17తో ఇండోనేసియాకు చెందిన చికో ద్వి వర్డోయోపైన, మహిళల సింగిల్స్ విభాగంలో రక్షిత శ్రీ 21-15, 21-12తో చైనీస్ తైపీకి చెందిన క్లౌ టాంగ్ టుంగ్‌పై గెలుపొందారు.

ఇక మిక్స్‌డ్ డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన ప్లేయర్లు గద్దె రుతిక్వ శివాని-రోహన్ కపూర్ ద్వయం 19-21, 15-21తో థాయ్లాండ్‌కు చెందిన రచాపోల్- నాథమోన్ జంట చేతిలో ఓడిపోయింది.

## మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో..
# టైటిల్ పోరుకు భారత్

- సెమీస్‌లో 9 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి
- ఫిబ్రవరి 2న ఫైనల్ పోరు



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల అండర్-19 టి20 ప్రపంచ కప్-2025 టోర్నమెంట్‌లో ఇంగ్లండ్‌పై జరిగిన సెమీఫైనల్ పోరులో భారత్ ఘన విజయం సాధించింది. కౌలాలంపూర్‌లోని బేయూమస్ ఓవల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ తన జోరు కొనసాగించింది. లీగ్ దశ, సూపర్ సిక్స్ దశల్లో సత్తా చాటుతూ జైత్రయాత్ర యాత్రను కొనసాగించిన భారత్ అమ్మాయిలు సెమీ ఫైనల్లోనూ అదరగొట్టారు. ఫలితంగా వరుసగా రెండోసారి భారత్ ఈ ఐసిసి టోర్నీ ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. ఓపెనర్ డెవీనా పెరిన్ 45 పరుగులతో సత్తా చాటగా, మరో ఓపెనింగ్ బ్యాటర్ జెమీమా స్పెన్స్ మాత్రం 9 పరుగులకే పరిమితమైంది. ఇక కెప్టెన్ అబీ నార్‌గ్రోవ్ 30 పరుగులతో రాణించగా, లోయర్ ఆర్డర్‌లో అమూ సురేన్‌కుమార్ 14 పరుగులతో అజేయంగా నిలిచింది. మిగతా వాళ్లలో ట్రూడీ జాన్సన్ డకౌట్ కాగా, చార్లెట్ స్టబ్స్ (4), కేటీ జోన్స్ (0), ప్రిషా తానావాలా (2), చార్లెట్ లాంబర్ట్ (0) కూడా పూర్తిగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో పరుణిక సిసోడియా, వైష్ణవిశర్మ ఒక్కొక్కరూ 3 వికెట్లతో చెలరేగగా, ఆయుశీ శుక్లా 2 వికెట్లు పడగొట్టింది. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు కేవలం ఒక్క వికెట్ నష్టపోయి పని పూర్తి చేసింది. ఓపెనర్ జి. కమలిని అర్ధ శతకం (50 బంతుల్లో 56 రన్స్, నాటౌట్)తో మెరవగా, గొంగడి త్రిష 29 బంతుల్లో 35 పరుగులు చేసింది. అదే సమయంలో త్రిషను ఇంగ్లండ్ బౌలర్ ఫోబే బ్రెట్ ఔవుట్ చేయగా, కమలినికి తోడుగా వన్‌డౌన్‌లో ఆడిన సనికా చాల్కె 11 పరుగులతో అజేయంగా నిలిచింది. 15వ ఓవర్లో కమలిని ఫోర్ బాదడంతో భారత్ విజయం ఖరారైంది.

## మహిళల అండర్ 19 టి20 ప్రపంచ కప్‌లో..
# ఫైనల్స్‌కు దక్షిణాఫ్రికా

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళ అండర్-19 టీ20 వరల్డ్ కప్-2025 టోర్నీలో సౌతాఫ్రికా ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఆస్ట్రేలియా మహిళా జట్టును ఓడించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. వరల్డ్ కప్ తాజా ఈవెంట్లో ఇప్పటికే గ్రూప్1 నుంచి భారత్, ఆస్ట్రేలియా, గ్రూప్2 నుంచి దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ సెమీ ఫైనల్స్‌కు చేరాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సౌతాఫ్రికా ఆస్ట్రేలియా మధ్య తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. కౌలలంపూర్లోని బేయూమస్ ఓవల్ మైదానంలో టాస్ గెలిచిన ఆసీస్ అండర్ 19 మహిళా జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, సౌతాఫ్రికా బౌలర్ల దెబ్బకు కంగారు జట్టు బ్యాటర్లు ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఓపెనర్లలో ఇనెస్ మెకియోన్ డకౌట్ కాగా, గ్రేస్ లియాన్స్ 2 పరుగులే చేసి అవుటైంది. ఇక వన్డౌన్‌లో వచ్చిన కెప్టెన్ లూసీ హామిల్టన్ 18 పరుగులు చేయగా, మిగతా వాళ్లలో ఎలియనోర్ లారోసా (7), హస్రత్ గిల్ (1), ఛ్లోయే ఐన్స్‌వర్త్ (1), లిలీ బాసింగ్ వైట్ (2), టెగాన్ విలియమ్సన్ (3) పూర్తిగా విఫలమయ్యారు.

అయితే, మిడిలార్డర్ బ్యాటర్ కాయిమే బ్రే 36 పరుగులతో రాణించగా, ఎల్లా బ్రిస్కో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. 17 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 27 పరుగులతో అజేయంగా నిలిచింది. వీరిద్దరి కారణంగా ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 105 పరుగులు చేయగలిగింది. ఇక సౌతాఫ్రికా బౌలర్లలో ఆష్లేవాన్ విక్ 4 వికెట్లతో చెలరేగగా, ఎంతబిసెంగ్ నిని, కెప్టెన్ కైలా రెయ్‌నెకె, షేష్నీ నాయుడు ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాకు ఓపెనర్ జెమ్మా బోతా (24 బంతుల్లో 37 రన్స్) శుభారంభం అందించగా, మరో ఓపెనర్ సిమోనే లౌరెన్స్ (5) మాత్రం నిరాశపరిచింది. వన్‌డౌన్ బ్యాటర్ ఫే కౌలింగ్ (7) కూడా విఫలం కాగా, కైలా కెప్టెన్ ఇన్నింగ్స్ బాధ్యతాయుతంగా ఆడి 26 బంతుల్లో 26 పరుగులు చేసింది.

# రికార్డుస్థాయిలో ఐఫోన్ల సేల్స్

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత్‌లో ఆపిల్ విక్రయాలు జోరందుకున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో విక్రయాలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ టిమ్ కుక్ శుక్రవారం వెల్లడించాడు. అదే సమయంలో భారత్‌లో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్ మోడల్‌గా అవతరించిందన్నారు. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో ఐఫోన్ రికార్డు స్థాయిలో అమ్మకాలను నమోదు చేసిందని టిమ్ కుక్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఐ ఫోన్ రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్ అని పేర్కొన్నారు. ఇక పిసిలు, ట్యాబ్లెట్లకు మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఆపిల్ నిలిచిందన్నారు. భారత్‌లో అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్ మోడల్‌గా ఐఫోన్ నిలవడం ఇదే తొలిసారి. భారత్‌తో పాటు అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల్లో వీటి విక్రయాలు జోరందుకున్నట్లు కుక్ తెలిపారు. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం 2024లో విలువపరంగా ఆపిల్ 23 శాతం, శాంసంగ్ 22 శాతం మార్కెట్ వాటాతో నిలిచాయి. వివో 16శాతం, ఒప్పో 14శాతం, షావోమి 9శాతం వాటాతో తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఆపిల్ ప్రత్యేకంగా భారత్‌దేశంపై ఆసక్తిగా ఉందని టిమ్‌కుక్ తెలిపారు. ఆపిల్ ఇంటెలిజెన్స్‌ను ఇంగ్లీష్‌తో సహా మరిన్ని భాషలకు సపోర్ట్ చేసేలా తీసుకొస్తామని వెల్లడించారు. భారత్‌లో ఎంటర్‌ప్రైజ్ విభాగం నుంచి



ఆపిల్‌కు బలమైన డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2023 ఏప్రిల్‌లోనే ఢిల్లీ, ముంబైలో రెండు రిటైల్ స్టోర్లను ప్రారంభించింది. ఈ స్టోర్లకు వచ్చిన ఆదరణ నేపథ్యంలో విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. త్వరలోనే బెంగళూరు, పుణె, ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబైలో మరో నాలుగు స్టోర్లు ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.

# వినియోగం పెంచితేనే ఎకానమీకి బూస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 31:** మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక పూర్తి సంవత్సరానికి ప్రవేశపెడుతున్న బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి చూపుతోంది. వృద్ధిరేటు అంచనాలు క్షీణించిన వేళ, దీన్ని తిరిగి గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోక తప్పని పరిస్థితి. ముఖ్యంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం ప్రధానమైన టాస్క్ ఇందులో భాగంగానే వేతన జీవులకు ఊరటనిచ్చే అంచనాలు ఉన్నాయి. దీనితో పాటు అన్ని వర్గాల వినిమయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీడీపీ వృద్ధి రేటు 6.4 శాతంగా నమోదు కావొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇది 8.2 శాతంగా ఉంది. దేశీయ వృద్ధి అంచనాలు నాలుగేళ్ల కనిష్ఠ స్థాయికి చేరిన వేళ నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో వేతన జీవులకు పన్ను ఊరట కల్పించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వొచ్చని ఎక్కువ మంది ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఓ వైపు ద్రవ్యోల్బణాన్ని అదుపుచేస్తూనే వృద్ధికి చర్యలు తీసుకోవడంతో కూడిన వ్యవహారమేనని అభిప్రాయపడుతున్నారు. వినియోగ వ్యయానికి, దేశాభివృద్ధికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. ఈ వ్యయాలు ఎంత ఎక్కువగా పెరిగితే అభివృద్ధి అంతగా ఊపందుకుంటుంది. దాంతో పరిశ్రమలు కార్మికశక్తిని పెంచుకోవాల్సి వస్తుంది. వారి ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. ఫలితంగా స్థూల దేశీయోత్పత్తి



పెరుగుతుంది. ఇదంతా ఒక చక్రంలా పనిచేస్తుంది. కాబట్టి దేశవినియోగంపై ఆధారపడి ఉంటుంది. ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడులు పెరగాలని ఆర్థికనిపుణులు సూచిస్తున్నారు. వృద్ధికి చర్యలు చేపడతారన్న అంచనాలతో ఈ సారి బడ్జెట్‌పై వేతనజీవులు గంపెడాశలు పెట్టుకున్నారు. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో శ్లాబుల సవరణ, రిబేట్ పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పెంపు ఉన్నాయి. ప్రస్తుతం పన్ను విధానంలో ఉన్న రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని లక్ష రూపాయలకు పెంచాలని కొత్త పన్ను నిపుణులు కోరుతున్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాల మధ్య ఉదయం లాభాల్లో ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదే బాటలోనే పయనించాయి. ఐటి, ఆటో రంగ షేర్లలో కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 740 పాయింట్లు పెరిగి 77,500.57 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 258 పాయింట్లు పెరిగి 23,508 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.61 వద్ద స్థిరపడింది. ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్,



టాటా మోటార్స్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, ఐసిఐసిఐబ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# నేటి నుంచి మారుతున్న రూల్స్

## వాణిజ్యం

**ముంబై, జనవరి 31:** సామాన్యులపై ప్రభావం చూపే అనేక ప్రకటనలు ఫిబ్రవరిలో ఉన్నాయి. కేంద్రాల్లోని ప్రకటనలతో పాటు ఆర్బీఐ బడ్జెట్ రేట్లపై నిర్ణయాలు, యూపీఐ నిబంధనల్లో కొత్త మార్పులు అమల్లోకి రానున్నాయి. వీటితో పాటు అంశాలు ఫిబ్రవరిలో చోటు చేసుకుంటున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ (యూనియన్ బడ్జెట్ 2024) ప్రవేశపెట్టనున్నారు. ఇందులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయోనని దేశ ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఊరట, నిరుద్యోగులకు భరోసా, కిసాన్ సమ్మాన్ నిధి పెంపు వంటి అంచనాలు ఉన్నాయి. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోనుందో తెలియాలంటే గంటలు ఆగాల్సిందే. 2023 ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తూనే ఉంది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో ఫిబ్రవరి 7న నిర్వహించే ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపిసి) ప్రకటన వడ్డీ రేట్ల తగ్గింపు ఉండే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అంచనాల కంటే వృద్ధి నెమ్మదించడం, కమిటీలో కొత్త సభ్యులు చేరికల కారణంగా ఈ సారి వడ్డీ రేట్ల కోతనే ఆశలు మళ్లీ చిగురించాయి. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రతపెంచే దిశగా నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ముందడుగు వేసింది. ఇందులో భాగంగా యూపీఐ లావాదేవీలకు సంబంధించి కొత్త నిబంధనను తీసుకొచ్చింది. యూపీఐ లావాదేవీ ఐడీ కచ్చితంగా ఆల్ఫానమరికా ఉండేలా చూడాలని పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లకు సూచించింది. ఐడీలో అంకెలు,అక్షరాలు మాత్రమే ఉండాలని, స్పెషల్ క్యారెక్టర్లుఉంటే లావాదేవీలను అనుమతించబోమని ప్రకటించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. దాదాపు అన్ని ప్లాట్‌ఫామ్‌లు ఇప్పటికే ఈ నిబంధనలను పాటిస్తున్నాయి. ఒకవేళ పాటించకపోతే మీ లావాదేవీ ఆగిపోయే అవకాశం ఉంది. కాబట్టి మీ యాప్‌ను అప్‌డేట్ చేయండి. మరిన్ని వివరాలకు మీ కస్టమర్‌లను సంప్రదించండి. దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ కార్లధరల పెంపును తాజాగా ప్రకటించింది. ఫిబ్రవరి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి వచ్చింది. సెలెరియా, ఇన్విక్టో, వ్యాగన్‌ఆర్, స్విఫ్ట్, ఎసయూవీ బ్రెజా, విటారా, ఆల్టో, ఎక్స్‌ప్రెసో, బాలెనో, కాంపాక్ట్ ఎస్యూవీ, డిజైర్



ఇలా అన్ని మోడళ్లపై ధరలు పెంపు ఉంటాయి. కారు మోడల్ ఆధారంగా అత్యధికంగా రూ.32,500 వరకు పెంపు ఉన్నట్లు ఇటీవలే ప్రకటించింది. ప్రతి నెలా ఒకటో తేదీన చమురు సంస్థలు ఎల్పీజీ సిలిండర్ ధరలను సవరిస్తుంటాయి. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లతో పాటు వాణిజ్య సిలిండర్ ధరలను అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరిస్తుంటాయి. ఈ సారి ఎలాంటి మార్పులు చేస్తారో చూడాలి.

# కరెంటు ఛార్జీల భారం ఇబ్బందికరం: సిఇఎ అనంత నాగేశ్వరన్

**ముంబై, జనవరి 31:** రాష్ట్రాలు వ్యాపార రంగంలోని సంస్థలపై కరెంటు ఛార్జీలను భారీ మోపుతున్నాయని చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ అనంత నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. ఆర్థిక సర్వే 2025 విడుదల అనంతరం ఆయన విలేకర్లతో సమావేశమయ్యారు. మారుతున్న భౌగోళిక రాజకీయ సమీకరణలు చాలా కీలకమని పేర్కొన్నారు. మార్పులో గ్లోబలైజేషన్ శక్తిగా ఆయన.. ప్రపంచ స్థాయిలో జీవన ప్రమాణాలను, అనుసంధానతను పెంచింది. వ్యయాలను తగ్గించిందని అభివర్ణించారు. ప్రపంచ స్థాయిలో చైనా అత్యంత వేగంగా ఎదుగుతోందని నాగేశ్వరన్. కేవలం 10 ఏళ్ల కాలంలోనే ప్రపంచంలోనే 70 శాతం సౌరశక్తి ఆధారిత విద్యుత్తు తయారీ కేంద్రంగా మారింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమలపై నియంత్రణలను తగ్గించాలని ఆయన అభి ప్రాయపడ్డారు. వేగవంతమైన ఆర్థిక వృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణలను చేసి.. చిన్న, మధ్యతరగతి సంస్థలు వ్యయ నియంత్రణలతో, పోటీగా నిర్వహించేలా తయారు చేయాలి అని పేర్కొన్నారు. ప్రధాన భారత్‌లో చాలా రాష్ట్రాల వ్యాపారాలపై అత్యధిక కరెంటు ఛార్జీల భారం మోపుతోంది. ఈ వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలతో మనం పోటీ పడే పరిస్థితి లేకుండా పోతుంది. వియత్నాంలో పరిశ్రమలకు అనుకూలమైన ఈ ఛార్జీలుఉన్నాయి. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి ఉంది. ఈ రంగంలో బలమైన వృద్ధి నమోదైతే, జీడీపీ వృద్ధిరేటులో 0.75 శాతం నుంచి 1 శాతం వరకు ఉంటుంది. 2026 నాటికి ప్రతి పిల్లవాడికి ప్రాథమిక



అక్షరాస్యత, గణితం వచ్చేలా చేయాలన్న లక్ష్యంతో నైపు ణ్యం భారత్ కార్యక్రమంపై దృష్టిపెట్టారు. దీని వల్ల బిహార్, గుజరాత్ వంటి చోట్ల సానుకూల ఫలితాలు వచ్చాయి. భారత్‌లో గత పదేళ్లకు పైగా మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టిసారించడం సానుకూలఫలితాలను ఇచ్చింది. సరికొత్త రైళ్లు, ఎయిర్ పోర్ట్స్, ఓడరేవులు అందుబాటు లోకి రావడంతో టర్న్ అరౌండ్ టైం 4 గంటల నుంచి 30 గంటలకు తగ్గింది. విద్యుత్తు రంగంలో ఉత్పత్తి పెరుగుదల, డేటా వ్యయం తగ్గింపు, టెలికాంఫ్రా ఇన్‌స్కాషన్‌లో కీలక విజయాలు. తప్పుడు వాణిజ్య ప్రకటన లు, సెలబ్రిటీల ఎండార్స్‌మెంట్‌లు, అస్పష్ట మైన లేబులింగ్‌లు ఆందోళనకరం. ముఖ్యంగా అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్‌ను ఈ విధానాలలో అమ్మడం వినియోగదారుల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే ముప్పు ఉంది. కేన్సర్లు, శ్వాస సంబంధ సమస్యలు, గుండెజబ్బులు, జీర్ణకోశ సమస్యల ముప్పు పొంచి ఉంది. ఈ యేడాది తొలి అర్ధ భాగంలో ఆర్థిక వృద్ధి 6శాతం ఉంది. ద్వితీయార్థంలో మరింత బలపడినట్లు అంచనా వేస్తున్నాం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14